

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 2-3-2025 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 | సంచిక (Issue) : 316 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: తదియ రా.9.02 తదుపరి చవితి; నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉ.8.59 తదుపరి రేవతి, వర్జ్యం: రా.7.49-9.15, అమృతఘడియలు:తె.4.29-5.55, దుర్ముహూర్తం: సా.4.44-5.31, రాహుకాలం: సా.4.30-6.00, సూర్యోదయం: 6.36, సూర్యాస్తమయం: 6.18 | హైదరాబాద్ సిటీ *

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీతక్క, సురేఖ. చిత్రంలో కోమటిరెడ్డి, శ్రీహరి

మామునూరు ఎయిర్‌పోర్టు..

కొచ్చి తరహాలో!

భూసేకరణ పూర్తి చేయండి.. డిజైన్‌ను రూపొందించండి

అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


సీఎంకు ఉమ్మడి వరంగల్ ప్రజాప్రతినిధుల ధన్యవాదాలు

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయాన్ని కేరళలోని కొచ్చి ఎయిర్‌పోర్టు మాదిరిగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు సీఎంను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మామునూరు విమానాశ్రయంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎయిర్‌పోర్టు భూసేకరణ, పెండింగ్ పనులకు సంబంధించి అధికారులను వివరాలు అడిగారు. అసంపూర్తిగా ఉన్న భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, సత్వరమే ఎయిర్‌పోర్టు డిజైన్‌ను రూపొందించాలని ఆదేశించారు. ఎయిర్‌పోర్టు వద్ద

మిగతా 13వ పేజీలో...

సీఎంవో X పీసీసీఎఫ్

ఐఎఫ్ఎస్ అధికారుల విదేశీ పర్యటనతో వివాదం



ఎకో టూరిజంపై అధ్యయనం చేసేందుకు కెన్యా, టాంజానియాలో అధికారుల పర్యటన

టూర్‌కు అనుమతులిస్తూ సీఎస్ ఉత్తర్వులు

తనకు చెప్పకుండా ఎలా వెళ్తారంటూ అధికారులకు పీసీసీఎఫ్ డోబ్రియాల్ మెమోలు

మార్చి 10లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

ఆయన చర్యలతో అధికార వర్గాల్లో కలకలం

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఓ అధికారుల బృందం విదేశీ పర్యటన.. ముఖ్యమంత్రి కార్యాలయానికి, అటవీ శాఖ చీఫ్‌కు మధ్య వివాదం రేపింది. సాక్షాత్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఐఎఫ్ఎస్ అధికారులు విదేశీ పర్యటనకు వెళ్లగా.. తనకు చెప్పకుండా ఎలా వెళ్లారంటూ వారికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) డోబ్రియాల్ నోటీసులు ఇవ్వడం కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి జి.చంద్రశేఖర్‌రెడ్డితోపాటు మరో ఆరుగురు ఐఎఫ్ఎస్ అధికారులు ఇటీవల కెన్యా, టాంజానియా దేశాల పర్యటనకు వెళ్లివచ్చారు. ఎకో టూరిజంకు, భారీ జూపార్కులకు, వన్యప్రాణుల వైవిధ్యానికి ప్రసిద్ధి అయిన కెన్యా, టాంజానియాలో ఆ అంశాలను అధ్యయనం చేయడానికి ఈ అధికారుల బృందం వెళ్లివచ్చింది. ఇందులో సీఎంవోలో అటవీశాఖను పర్యవేక్షించే చంద్రశేఖర్‌రెడ్డి కూడా ఉన్నారు. సీఎంవో కార్యదర్శిగా ఆయన నేరుగా సీఎం రేవంత్‌రెడ్డితో సంబంధాలుండే వ్యక్తి. విదేశీ పర్యటన గురించి సీఎంతో చర్చించకుండా ఆయన వెళ్లే అవకాశం లేదు. అయినా.. తనకు తెలియకుండా విదేశీ పర్యటనకు ఎలా వెళ్లారంటూ ఆ బృందంలోని అధికారులకు డోబ్రియాల్ నోటీసులు ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. 15 రోజుల్లో సమాధానం చెప్పాలని, లేదంటే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆ మెమోల్లో పేర్కొన్నట్లు సమాచారం. సీఎంవో కార్యదర్శి అయిన చంద్రశేఖర్‌రెడ్డి మినహా.. ఆ బృందంలోని ఐఎఫ్ఎస్ అధికారులకు ఈ మెమోలు వెళ్లాయి. దీంతో ఈ వ్యవహారం ప్రభుత్వంలో తీవ్ర దుమారం రేపుతోంది.

అసలు ఏం జరిగిందంటే..

రాష్ట్రంలో ఎకో టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అధికారులు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో పర్యటించి ఎకో టూరిజం అభివృద్ధికి అక్కడ

మిగతా 13వ పేజీలో...

రేవంత్ ఒంటరి పోరు!

సీఎం రేవంత్ శుక్రవారం తన మనసులోని ఆవేదనను బయటపెట్టుకున్నారు. నిజానికి గత కొంత కాలంగా రేవంత్ సంతోషంగా లేరు. కాళ్లూ చేతులూ కట్టేసి ఈదమన్నట్టుగా తన పరిస్థితి ఉందని ఆయన కొంత మంది వద్ద ఆవేదన కూడా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని నడపడమే కాదు- ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా రేవంత్ పైన ఉంటుంది. ఇందుకోసం ఆయనకు తగినంత స్వేచ్ఛ ఇచ్చి చూడాలి.



కొత్త పలుకు

ప్రస్తుతానికి రేవంత్ ఒంటరి పోరు చేస్తున్నారు. పార్టీ నాయకులు తనకు అండగా నిలవడం లేదని తన మనసులోని ఆవేదనను పరోక్షంగా బయటపెట్టారు. మంచి మాటను మైక్‌లో చెప్పాలి, చెడును చెవిలో చెప్పాలి అని గుర్తు చేయడం ద్వారా కాంగ్రెస్‌లో ఏం జరుగుతోందో చెప్పకనే చెప్పారు. సీఎంగా తాను అనుకున్నట్టుగా పని చేయలేకపోతున్నానన్న అసంతృప్తి తనకు ఉందని కూడా ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎన్నో చేసినా... వాటి గురించి మాట్లాడకుండా లోపాలను ఎత్తిచూపుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.

గాంధీభవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఏకరువు పెట్టారు. అవన్నీ వింటున్నప్పుడు నిజంగా ఇన్ని నిర్ణయాలు తీసుకున్నారా అని ఆశ్చర్యం వేసింది. అయినా, అనుభవం లేనందున ముఖ్యమంత్రిగా విఫలమవుతున్నారన్న ప్రచారమే పెరిగింది. ఈ ప్రచారమే అంతిమంగా కాంగ్రెస్ పార్టీకి కీడు చేస్తుంది.

4

ప్రలోభాలకు లొంగని మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా వచ్చినందున పరిస్థితిలో మార్పు రావచ్చు. రాహుల్ గాంధీకి ఆమె నమ్మకస్థురాలైన వ్యక్తి కనుక మీనాక్షి ఇచ్చే నివేదికలకు విలువ ఉండవచ్చు. పనిలో పనిగా ప్రభుత్వంపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడానికి నూతన ఇన్‌చార్జి ప్రయత్నించాలి. నిష్పాక్షికంగా ముఖ్యమంత్రికి మార్గదర్శనం చేస్తే పార్టీ పరిస్థితి మెరుగుపడవచ్చు. మంత్రులపై రేవంత్‌కు పట్టు లేదన్న అభిప్రాయం విస్తృతంగా ఉంది. ఈ అభిప్రాయాన్ని పోగొట్టేందుకు ఆమె కృషి చేయాలి. సీఎంకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పుడే సమర్థులో కాదో స్పష్టమవుతుంది. కొన్ని శాఖల్లో జోక్యం చేసుకోకూడదని సీఎంపై ఆంక్షలు పెట్టడం ఏమిటి? కాంగ్రెస్ అధిష్ఠానం చేసిన అతి పెద్ద తప్పు ఇది.

చోటా మోటా నాయకులు కూడా రైలు ప్రయాణాలను మరచిపోయిన ఈ రోజుల్లో ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు రైలులో ప్రయాణించి మీనాక్షి నటరాజన్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఫైవ్ స్టార్ హోటళ్లలో మాత్రమే బస చేయడం తెలిసిన గత ఇన్‌చార్జిలకు భిన్నంగా ఆమె ప్రభుత్వ అతిథి గృహంలో రోజుకు 50 రూపాయలు చెల్లించి బసచేస్తున్నారు. సన్మానాలు, బొకేలు, ఫ్లెక్సీల సంస్కృతి కూడా తన ఒంటికి పడదని ఆమె రాష్ట్ర నాయకుల ముఖం మీదే చెప్పారు.

గాడి తప్పుతున్న కాంగ్రెస్‌ను మీనాక్షి గాడిలో పెట్టగలరన్న నమ్మకం కలుగుతోంది. పార్టీకి ఉపయోగపడేవారు ఎవరు? పార్టీని ఉపయోగించుకొనే వారు ఎవరు? అన్నది ఆమె గుర్తించగలరని ఆశించవచ్చు. నిరాడంబరంగా ఉండటమే కాకుండా పార్టీ శ్రేయస్సు మాత్రమే మీనాక్షికి ముఖ్యమని స్పష్టమవుతున్నందున క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తూ ఆమె అధిష్ఠానానికి నివేదికలు పంపుతారని నమ్మవచ్చు.

ప్రభుత్వ పనులకు ఇసుక టీజీఎండీసీ నుంచే..

13

ప్రైవేటు నిర్మాణ సంస్థలకూ సరఫరా

రాజధానికి 3 వైపులా స్టాక్ పాయింట్లు

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ఖనిజ బ్లాకుల వేలానికి వెంటనే టెండర్లు

గనుల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

కులగణన సర్వేపై విమర్శల నేపథ్యంలో..

అంతకుముందే షోకాజ్

సమాధానం ఇవ్వపోవడంతో వేటు

12



సహాయక చర్యల కోసం ఎస్ఎల్‌బీసీ సొరంగం లోపలికి వెళ్తున్న కార్మికులు

సొరంగంలో చిక్కుకున్న వారి

ఆచూకీ లభ్యం

2 చోట్ల ఉన్నట్లు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్‌తో గుర్తింపు

నేడు నలుగురిని తీసుకొస్తాం.. తర్వాత మిగతా వారిని..

ప్రాణాలతో బయటపడే అవకాశాలు తక్కువే: జూపల్లి

ఢిల్లీ నుంచి మరో 14 మంది ర్యాట్ హోల్ మైనర్స్: ఉత్తమ్

మహబూబ్‌నగర్/దోమలపెంట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సహాయంతో.. సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ఆచూకీని గుర్తించారు. రెండు వేర్వేరు చోట్ల నలుగురు చొప్పున ఉన్నట్లు సహాయక బృందాలు గుర్తించాయి. అయితే వీరంతా ప్రాణాలతో బయటపడే అవకాశాలు లేవని తెలుస్తోంది. 8 మందిని గుర్తించినా పెద్దమొత్తంలో బురద పేరుకుపోవడంతో వారిని బయటకు

మిగతా 14వ పేజీలో...

సీఎం తాటాకు చప్పుళ్లకు

భయపడను



రేవంత్‌రెడ్డివి దివాలాకోరు వ్యాఖ్యలు

గ్యారెంటీలు, హామీలపై మాట్లాడరెందుకు?

కాంగ్రెస్‌లో, ప్రజల్లో సీఎంపై వ్యతిరేకత కప్పిపుచ్చడానికి నాపై, బీజేపీపై నిందలు

రాష్ట్ర ప్రాజెక్టుల కోసం ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నా: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): పాలన వైఫల్యాలు, పార్టీలో, ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే సీఎం రేవంత్‌రెడ్డి తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, కేంద్రాన్నీ బద్నాం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. అసహనం, బాధ్యతారాహిత్యంతో రేవంత్ చేసిన ఆరోపణలు ఆయన దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, రేవంత్‌పై అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టమవుతోందని పేర్కొన్నారు. తననో, బీజేపీనో బ్లాక్‌మెయిల్ చేయడం లేదా

మిగతా 12వ పేజీలో...

మహిళల కోసం మరిన్ని పథకాలు

మహిళా దినోత్సవం రోజున ప్రారంభం.. సౌర విద్యుత్తు ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన


31 జిల్లాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ఒప్పందాలు.. ఆర్టీసీకి అద్దె కింద 50 బస్సులు

14 వేలకుపైగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలు

13

8న పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో సభ.. అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క

మాకేంటి?..



పాలనను వ్యాపారంగా మార్చిన ట్రంప్

అప్పుల సంక్షోభంలో అమెరికా

ఇలాగే కొనసాగితే ఆర్థిక ఎమర్జెన్సీ

అందుకే పాత నిర్ణయాలపై సమీక్ష

ఉక్రెయిన్‌కు సాయపడినందుకు అక్కడి సహజ వనరులు ఇవ్వాలంటూ బేరం

చైనాతో సత్సంబంధాలకు తైవాన్‌తో ఇప్పటి వరకూ ఉన్న వైఖరికి నీళ్లు

డబ్బులు ఖర్చయ్యే ఒప్పందాలకు టాటా

పెద్దన్న పాత్రను వదులుకుని ఇకపై అందరిలో ఒకడిలా అమెరికా

అహ! మాకేంటి?

'నాకేంటి? అహ! నాకేంటి?'.. గుర్తుందా? జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన సూపర్‌హిట్ సినిమా 'అహ నా పెళ్లంట'లో లక్ష్మీపతి (కోట శ్రీనివాసరావు) అనే పిసినారి పాత్రధారి మాటిమాటికీ అనే పాపులర్, సూపర్ హిట్ డైలాగ్ ఇది! డబ్బు తప్ప మరేదీ పట్టదా పీనాసి పేరయ్యకి!! కొన్ని వందల సంవత్సరాలుగా.. అగ్రరాజ్యంగా, పెద్దన్నగా, ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న అమెరికా దేశ అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలి కూడా అచ్చం అలాగే, ఆ సినిమాలోని లక్ష్మీపతి పాత్రలాగానే ఉంది!! అన్నిటికీ ఆయనది ఒకటే మంత్రం.. "నాకేంటి? అహ! నాకేంటి" అని!! సరిగ్గా చెప్పాలంటే.. ఆయన ప్రభుత్వాన్ని నడుపుతున్నట్టు లేదు.. ఓ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీని నడిపినట్టుగా పాలనా వ్యవహారాలు చేపడుతున్నారు! పెద్దన్న పాత్ర పోషిస్తూ వివిధ దేశాలు, సంస్థలకు

మిగతా 2వ పేజీలో...

ఉక్రెయిన్‌కు ఈయూ అండ

అదే బాటలో కెనడా.. ట్రంప్-జెలెన్‌స్కీ వాగ్వాదం నేపథ్యంలో అండగా ఉంటామని పోస్టులు

ఉక్రెయిన్‌కు నాటో భద్రత: ఈయూ.. అమెరికాకు సామంత పాత్రను వీడాలి

ఐరోపా దేశాలకు ఫ్రాన్స్ సూచన.. రష్యాది దురాక్రమణ: కెనడా

2

ఉక్రెయిన్ ఒంటరిగా లేదు: పోలాండ్.. నేడు బ్రిటన్‌లో ఐరోపా నేతల సదస్సు



PES UNIVERSITY ADMISSIONS 2025

ENGINEERING
B.Tech (CSE, CSE-AI&ML, ECE, Mech, EEE, & BT)
M.Tech

MEDICINE
MBBS

COMMERCE
B.Com (Day/Evening) / B.Com (Hons.) with ACCA / B.Com (Hons.) with CMA

LAW
BBA, LLB (Hons.) / BA, LLB (Hons.)

PERFORMING ARTS
BA (Hons.)

PHARMACY
B.Pharm / M.Pharm / Pharm.D

DESIGN
Bachelor of Design

RESEARCH
Ph.D / M.Tech by Research

PSYCHOLOGY
B.Sc (Hons.) / M.Sc.

MANAGEMENT
MBA / BBA (Hons.) in Business Analytics / BBA - General / Sports Management / Hospitality & Event Management

COMPUTER APPLICATIONS
BCA / MCA

ARCHITECTURE
B.Arch

NURSING
B.Sc (Bachelor of Science)

ECONOMICS
B.Sc (Hons.)

ALLIED HEALTH SCIENCES
B.Sc. (Hons) in Cardiac Care / Anaesthesia & OT / Medical Radiology & Imaging / Dialysis Therapy / Emergency / Medical Lab / Medical Science

PHYSIOTHERAPY
Bachelor of Physiotherapy (BPT)

NEW PROGRAMS
B.Sc (Hons) Journalism and Mass Communication
B.A (Hons) Liberal Arts
M.A in Public Policy
LLB (Hons)

PESU will use only JEE Main and KCET scores from 2025 for B.Tech

JEE MAIN   KCET

Note: PESSAT will not be applicable for B.Tech Admission 2025

REGISTER TODAY
admissions.pes.edu

#1 UNIVERSITY IN KARNATAKA
New Universities Under 5 Years, KSURF 2019

PESU SCHOLARSHIPS
₹75+ Crore merit scholarships given till date
pes.edu/scholarships

FLEXIBLE CURRICULUM
B.Tech Major/Minor & M.Tech Switch Program
pes.edu/btech

RESEARCH DRIVEN LEARNING
pes.edu/research

INTERNATIONAL INTERNSHIPS
pes.edu/summer

Some leading companies our students are placed at include: Adobe, Amazon, Apple, Netflix, Facebook, Google, Goldman Sachs, Mercedes Benz, Microsoft, Morgan Stanley...

PES UNIVERSITY

A+ NAAC

8010 297 297   admissions@pes.edu
100 Feet Ring Road, BSK III Stage
Bengaluru 560085

15 ఏళ్లు దాటిన వాహనాలకు ఇంధనం బంద్!

» ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం..మార్చి 31 తర్వాత అమలు

న్యూఢిల్లీ, మార్చి 1: దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య నియంత్రణ కోసం కొత్తగా కొలువుదీరిన బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు బంకుల్లో ఇంధనం పోయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం మార్చి 31 తర్వాత అమలులోకి వస్తుందని రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా శనివారం అధికారులతో భేటీ అనంతరం తెలిపారు. "ఢిల్లీలో కాలుష్య కట్టడికి కంకణబద్ధులై ఉన్నాం. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలను గుర్తించడానికి పెట్రోల్ బంకుల్లో గాడ్జెట్లు ఏర్పాటు చేస్తాం. గడువు దాటిన వాహనాలను అవి గుర్తిస్తాయి. వాటికి పెట్రోల్, డీజిల్ ఉండదు. ఈ ఆంక్షలకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర పెట్రోలియం శాఖకు పంపిస్తాం" అని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా గాలి నాణత్యను గుర్తించేందుకు ఎత్తైన భవనాలు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో తప్పకుండా యాంటి స్మోగ్ గన్లను అమర్చాలని అధికారులను ఆదేశించారు.

2023 అక్టోబరు 1 తర్వాత పుడితే పాస్‌పోర్టు జారీకి బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి

న్యూఢిల్లీ, మార్చి 1: పాస్‌పోర్టు నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. 2023 అక్టోబరు 1న లేదా ఆ తర్వాత జన్మించిన వారికి ఇకపై జనన ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులిచ్చింది. జనన మరణాల ధ్రువీకరణ రిజిస్ట్రార్, మునిసిపల్ కార్పొరేషన్ లేదా 1969 జనన మరణాల చట్టం ప్రకారం సంబంధిత అధికారి ద్వారా జారీ అయిన జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించొచ్చని పేర్కొంది. అలాగే 2023 అక్టోబరు 1కి ముందు జన్మించిన వారు జనన తేదీకి రుజువుగా.. డ్రైవింగ్ లైసెన్స్, పాఠశాల ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) లేదా సంబంధిత అధికారి ద్వారా జారీ అయిన పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది.

శాటిలైట్ 'టోల్' అమలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 1: హైవేలపై శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను అమలు చేయాలన్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసింది. మరింత కచ్చితమైన వ్యవస్థ కోసం సొంత నావిగేషన్ ఉపగ్రహాలు మరిన్ని అందుబాటులోకి వచ్చే వరకు ఆగాలని నిర్ణయించినట్టు అధికారులు వెల్లడించారు. జీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ సొంతంగా ఇండియన్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (ఐఆర్ఎన్ఎస్ఎస్)ను రూపొందించింది. ఇస్రో ఈ టెక్నాలజీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన తర్వాత శాటిలైట్ టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్టు కేంద్ర రవాణా శాఖకు చెందిన ఓ అధికారి వెల్లడించారు. మొదట దేశ రాజధాని ప్రాంతం ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. ఆ తర్వాత దేశమంతా అమలు చేయనున్నారు.

ఎవరెస్టు సందర్శనకు చైనా అనుమతి

బీజింగ్, మార్చి 1: ఎవరెస్టు పర్వత అందాల సందర్శనకు పర్యాటకులను చైనా శనివారం నుంచి తిరిగి అనుమతిస్తోంది. ఎవరెస్టు పర్వతం, టిబెట్ భూభాగంలో ఉన్న చోమోలాంగ్మ పర్వత ప్రాంతం వద్దకు సాధారణ పౌరులను అనుమతిస్తున్నామని ప్రకటించింది. ఎవరెస్టును టిబెట్ భాషలో చోమోలాంగ్మ అంటారు. అయితే, ఈ ఏడాది జనవరి 7న ఆ ప్రాంతంలో భూకంపం సంభవించి 126 మంది మరణించారు. దీంతో ఆ రోజు నుంచి ప్రజలను ఆ ప్రాంతంలోకి అనుమతించడం లేదు. భూకంప అనంతర పరిస్థితులపై 35 రోజుల పాటు అధ్యయనం చేసిన నిపుణులు హిమాలయాలకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని, ఆ ప్రాంతం పర్యాటకుల సందర్శనకు సురక్షితమని తేల్చారు. దీంతో పర్యాటకుల సందర్శనను తిరిగి ప్రారంభిస్తున్నామని చైనా వెల్లడించింది.

కోర్టులో సెల్‌ఫోన్‌తో రికార్డింగ్ దుష్ప్రవర్తనే

ముంబై, మార్చి1: కోర్టు కార్యకలాపాలను సెల్‌ఫోన్‌లో రికార్డు చేయడం దుష్ప్రవర్తన కిందకే వస్తుందని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. వాదోపవాదాలను ఆడియో రికార్డింగ్ చేసిన వ్యక్తికి రూ.లక్ష జరిమానా విధించింది. గురువారం ఆస్తి వివాదంపై జస్టిస్ అజయ్ గడ్కరీ, జస్టిస్ కమల్ ఖాతా ధర్మాసనం ఎదుట వాదనలు జరుగుతున్నప్పుడు ప్రతివాది బంధువు సాజిద్ అబ్దుల్ జబ్బార్ పటేల్ వాటిని రికార్డింగ్ చేశాడు. దీన్ని గమనించిన కోర్టు సిబ్బంది సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా సెల్‌ఫోన్‌తో రికార్డు చేయడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. రూ.లక్ష జరిమానా విధించింది. మూడు రోజుల్లో హైకోర్టు ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమ నిధికి ఆ సొమ్మును చెల్లించాలని ఆదేశించింది.

పీఎన్‌బీలో 350 స్పెషలిస్టు ఆఫీసర్ ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మార్చి 1: స్పెషలిస్ట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ కోసం పంజాబ్ నేషనల్ బ్యాంక్ దరఖాస్తులు కోరుతోంది. మార్చి 24 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మొత్తం 350 ఖాళీలు ఉన్నాయి. ఇందులో క్రెడిట్ ఆఫీసర్ 250, ఇండస్ట్రీ ఆఫీసర్ 75, మేనేజర్ 5, సీనియర్ మేనేజర్ 5, మేనేజర్ డేటా సైంటిస్ట్ 3, సీనియర్ మేనేజర్ డేటా సైంటిస్ట్ 2, మేనేజర్ సైబర్ సెక్యూరిటీ 5, సీనియర్ మేనేజర్ సైబర్ సెక్యూరిటీ 5 పోస్టులు ఉన్నాయి. మార్చి 3వ తేదీ నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ శాఖల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అర్హులైన అభ్యర్థులు మార్చి 9వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మొత్తం 750 ఖాళీలు. ఇందులో తెలంగాణలో 31, ఆంధ్రప్రదేశ్‌లో 25 ఉన్నాయి.

మాదక ద్రవ్యాలపై పంజాబ్ యుద్ధం

» ఒకే రోజు 12వేల మంది పోలీసులతో తనిఖీలు

చండీగఢ్, మార్చి 1: పంజాబ్‌లో మాదక ద్రవ్యాల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధాన్నే ప్రకటించింది. మూడు నెలల వ్యవధిలో మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటూ సీఎం మాన్ ఇచ్చిన ఆదేశాలు అమలుకు రంగం సిద్ధమయింది. మాదక ద్రవ్యాల సమస్యపై చర్చించేందుకు శనివారం ఒకవైపు మంత్రివర్గ ఉప సంఘం భేటీ కాగా, మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 12వేల మంది పోలీసులు 750 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. 290 మంది స్మగ్లర్లను అరెస్టు చేశారు. 8.14 కిలోల హెరాయిన్, 1.21 కేజీల నల్లమందు, 3.5 కిలోల గంజాయి, ఇతర మత్తుపదార్థాలతో పాటు 8.02 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.



14వ సారి తండ్రయిన మస్క్!

» న్యూరాలింక్ ఎగ్జిక్యూటివ్ శివోన్ జిలిస్ ద్వారా మగబిడ్డ

న్యూఢిల్లీ, మార్చి 1: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ 14వ సారి తండ్రి అయ్యారు. ఆయనకే చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థ న్యూరా లింక్ ఎగ్జిక్యూటివ్ శివోన్ జిలిస్ ద్వారా నాలుగో బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని ఆమె 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. "దీనిపై ఎలాన్‌తో చర్చించాను... మా మూడో బిడ్డ అర్కాడియా పుట్టిన రోజు సందర్భంగా... నాలుగో బిడ్డ సెల్డాన్ లైకుర్గస్ గురించి కూడా వెల్లడించడం మంచిదని ఇద్దరం భావించాం..." అని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టుకు మస్క్ హార్ట్ ఎమోజీని పెట్టారు. కాగా జిలిస్, మస్క్‌లకు తొలుత 2021లో కవల పిల్లలు స్ట్రైడర్, ఎజూర్ జన్మించారు. మరోవైపు ఆయనకు ఇప్పటికే గాయని గ్రిమ్స్ ద్వారా ముగ్గురు పిల్లలు, మాజీ భార్య, రచయిత జస్టిన్ విల్సన్ ద్వారా ఆరుగురు పిల్లలు ఉన్నారు. విల్సన్‌కు పుట్టిన పిల్లల్లో ఒకరు బాల్యంలోనే మృతి చెందారు. ప్రస్తుతం మస్క్ శివోన్ జిలిస్‌తో సహజీవనం చేస్తున్నారు. కాగా కన్జర్వేటివ్ ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్లే సెయింట్ క్లెయిర్ తాను మస్క్ ద్వారా ఓ బిడ్డను కన్నానని కొద్ది వారాల క్రితం పేర్కొనడం గమనార్హం. దీనిపై మస్క్ స్పందించలేదు.

మాకేంటి?.. అహా! మాకేంటి?



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి వరకూ మానవతా సాయం చేసిన అమెరికా ఇప్పుడు ఆ భావనకు పూర్తిగా నీళ్లు వదిలేస్తోంది. ట్రంప్ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. వివిధ దేశాలకు ఆర్థిక సాయం ఆపేస్తున్నారు! దేశంలో ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులపై వేటు వేస్తున్నారు. ఖర్చులు తగ్గించుకోవడానికే ప్రత్యేకంగా ఓ విభాగాన్నీ ఏర్పాటు చేశారు. వీసాలను అమ్ముకోవడానికీ సిద్ధపడుతున్నారు. చివరికి, అమెరికా రక్షణ బడ్జెట్‌ను సగానికి సగం తగ్గించడానికి కూడా సిద్ధమయ్యారు. అమెరికా అప్పుల సంక్షోభంలో కూరుకుపోయి.. ఆర్థిక అత్యవసర స్థితి దిశగా పయనిస్తుందన్న ఆందోళనలే వీటన్నింటికీ కారణం. 2025 జనవరి నాటికి అమెరికా అప్పు 36 లక్షల కోట్ల డాలర్లు. అంటే.. దాదాపుగా రూ.31.47 కోట్ల కోట్లు (భారతదేశం అప్పు దాదాపుగా రూ.2 కోట్ల కోట్లు. అంటే అమెరికా అప్పు మనకన్నా ఎంత ఎక్కువో అర్థం చేసుకోవచ్చు). ఈ అప్పు ఇలా పెరిగిపోతే అమెరికా ఆర్థిక అత్యవసర స్థితిలోకి వెళ్లిపోవడం ఖాయమని మస్క్ చాలా రోజులుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే, వివిధ దేశాల్లోని సహజ వనరులను చెరబట్టి ఆదాయం పెంచుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఇప్పుడు పరస్పర పన్నుల వాదన కూడా ఇందులో భాగమే. అమెరికా తీవ్ర ద్రవ్య లోటుతో ఇబ్బంది పడుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య లోటు కాస్తా 1.9 ట్రిలియన్ డాలర్ల (దాదాపు రూ.160 లక్షల కోట్లు)కు చేరింది. దాని నుంచి బయటపడేందుకు పరస్పర పన్నుల విధానాన్ని తెరపైకి తెచ్చి బలవంతంగానైనా అమలుకు సిద్ధమవుతున్నారు.

ఉక్రెయిన్ యుద్ధంతో వ్యాపారం

ప్రపంచంలో ప్రతి విషయంలో వేలుపెట్టి పెద్దన్న పాత్ర పోషిస్తూనే, తన ఆయుధ లాబీలకు, స్వలాభానికి ఉపయోగపడే పలు నిర్ణయాలను లోపాయకారీగా తీసుకోవడం అమెరికాకు అలవాటైన విద్య. కానీ, ట్రంప్ వచ్చాక ఆ లోగుట్లు, లోపాయకారీ వ్యవహారాలూ ఏవీ లేవు. ప్రతి అడుగు.. ప్రతి నిర్ణయం వ్యాపారమే. ఇందులో భాగమే.. "నేను నీకు ఇన్నాళ్లూ సహాయపడ్డాను, డబ్బులిచ్చాను కాబట్టి.. నీ భూభాగంలో ఉండే అత్యంత అరుదైన ఖనిజ నిక్షేపాల్లో సగం నాకు రాసిచ్చెయ్".. అని ఉక్రెయిన్‌ను నిస్సిగ్గుగా అడగడం. రష్యాతో యుద్ధానికి 500 బిలియన్ డాలర్ల సాయం చేసినందుకు బదులుగా 500 బిలియన్ డాలర్ల సహజ వనరులు ఇచ్చేయాలంటూ ట్రంప్ బేరం పెట్టారు. ఇందుకు ఒప్పందం చేసుకోవాలంటూ డిమాండూ చేశారు. శుక్రవారం ఓవల్ ఆఫీసులో వాగ్వాదమూ ఇందులో భాగమే. అంతేనా.. ఉక్రెయిన్‌పై రష్యా తన దండయాత్రకు ముగింపు పలికి, తన సేనలను ఆక్రమిత ఉక్రెయిన్ నుంచి ఉపసంహరించాలంటూ ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చేస్తే.. నాటో కూటమిలో భాగస్వాములైన యూరప్ దేశాలు సహా 93 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. అదే నాటో కూటమిలో భాగమై, నిన్నమొన్నటి దాకా ఉక్రెయిన్‌కు ఆర్థిక, ఆయుధ సాయం చేసిన అమెరికా.. ఆ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేసింది. తన ఆగర్భ శత్రువుగా భావించే రష్యాతో చేతులు కలిపి ఉక్రెయిన్ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది అమెరికా!

అఫ్ఘానిస్థాన్ నుంచీ..

అమెరికా కారణంగా సర్వ నాశనం అయిపోయిన అఫ్ఘానిస్థాన్ కూడా ట్రంప్ వదలడం లేదు. మొదటిసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టినప్పుడు అప్పటికి చాలాకాలంగా అఫ్ఘానిస్థాన్‌లో ఉన్న అమెరికన్ సేనలను వెనక్కి రప్పించి ఆ దేశాన్ని తాలిబాన్ల చేతుల్లో పెట్టేయడానికి రంగం సిద్ధం చేసి, అక్కడ అమెరికన్ సైనికుల సంఖ్యను 13,500 నుంచి 2,500కు తగ్గించిన విషయం తెలిసిందే. అఫ్ఘానిస్థాన్ కొండలు గుట్టల్లో వేలాదిమంది అమెరికన్ సేనలను మోహరించి సాధించేదేమిటి? ఖర్చు తప్ప.. అన్నది ట్రంప్ వాదన. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చిన ట్రంప్.. 'అప్పట్లో మా వాళ్లు వందల కోట్ల డాలర్ల విలువైన పరికరాలు, ఆయుధాలు, యుద్ధ వాహనాలను అక్కడ వదిలేసి వచ్చారు. వాటన్నింటినీ ఇప్పుడు మాకిచ్చేయండి' అని డిమాండ్ చేస్తున్నారు.

తైవాన్ ఏమైతే నాకేంటి!?

ఇప్పటి వరకూ తైవాన్‌కు అమెరికా పరోక్షంగా మద్దతు ఇస్తే.. ఇప్పుడు ట్రంప్ ఆ బాధ్యత నుంచి వైదొలగుతున్నారు. నిజానికి.. తైవాన్‌పై అమెరికా 1979 నుంచీ 'వ్యూహాత్మక అస్పష్టత' విధానాన్ని అవలంబిస్తోంది! అంటే.. తైవాన్‌తో ఎలాంటి సంబంధాలూ లేనట్టు పైకి నటిస్తూనే, తెర వెనుక ఆ దేశానికి అన్ని విధాలా అండగా నిలబడడం. ఇప్పుడు ట్రంప్... తనకు అలాంటి శషభిషలేవీ లేవని, అలాంటి డొంక తిరుగుడు విధానం తనది కాదని.. కుండబద్దలుగొట్టి చెప్పేశారు. తైవాన్ ఏమైతే నాకేంటి అన్నట్లు ఆయన వ్యాఖ్యలు ఉంటున్నాయి. పైపెచ్చు తనకు చైనాతో సత్సంబంధాలు ముఖ్యమని ట్రంప్ తేల్చి చెప్పారు.

పెద్దన్న కాదు.. అందర్లో ఒకడే!

అగ్రరాజ్యం పేరిట అమెరికా ఇప్పటి వరకూ పెద్దన్న పాత్ర పోషించింది. ప్రజాస్వామ్య వికాసం, ఆరోగ్య సంక్షేమం తదితరాల పేరిట నిధులు ఇచ్చేది. చిన్న దేశాలను ఆర్థికంగా ఆదుకునేది. అలాంటి దేశానికి అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన ట్రంప్ వ్యవహారశైలి ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా మారింది. ఎలాగంటే.. బాగా డబ్బున్న ఒక వ్యక్తి.. ఆపదలో/అవసరంలో ఉన్నవారికి ఎంతో కొంత సాయంచేస్తూ.. 'నేను నీకు ఇది ఇస్తున్నా. మరి నువ్వు నాకు ఏమిస్తావు?' అని అడిగితే ఎలా ఉంటుంది' ఇప్పుడు అమెరికా వైఖరీ అచ్చు ఇలాగే ఉంది!!

వీసాల అమ్మకంతో ఆదాయం

ఆదాయాన్ని పెద్దఎత్తున పెంచుకోవడం, తద్వారా, ద్రవ్య లోటును తగ్గించుకోవడమే ధ్యేయంగా అమెరికా వీసాల అమ్మకానికీ సిద్ధపడింది. 50 లక్షల డాలర్ల (రూ.43.5 కోట్లు)కు గోల్డెన్ వీసా ఇస్తామని ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఒక్కొక్కరికీ రూ.43.5 కోట్ల చొప్పున.. కోటి మందికి గోల్డెన్ వీసాలు అమ్మి అమెరికా అప్పు మొత్తం తీర్చేసే ప్లాన్ ట్రంప్ వేశారనే జోకులు వైరల్ అవుతున్నాయి.

గ్రీన్‌ల్యాండ్‌లో నిక్షేపాల కోసం..

గ్రీన్‌లాండ్ ద్వీపం భౌగోళికంగా ఉత్తర అమెరికా ఖండంలోనిదే అయినా, తొలి నుంచీ అది డెన్మార్క్ అధీనంలోనే ఉంది! ఇప్పుడు ట్రంప్ గ్రీన్‌లాండ్‌లోని ఖనిజవనరుల కోసం డెన్మార్క్‌ను బెదిరిస్తున్నారు. 'బలవంతుడిదే రాజ్యం' తరహాలో.. డెన్మార్క్‌కు ఇష్టం లేకపోయినా స్వాధీనం చేసుకుంటామంటున్నారు.

ఒప్పందాల నుంచీ బయటకు..

అది ఎంత పెద్ద అంతర్జాతీయ ఒప్పందమైనా సరే.. దాన్ని గౌరవించడం ట్రంప్‌కు తెలియదు. అమెరికా ప్రయోజనాల పేరుతో తన బుద్ధికి తోచింది చేయడమే ఆయనకు తెలిసిన విద్య. ఉదాహరణకు.. పారిశ్రామిక యుగానికి ముందుతో పోలిస్తే భూతాపం 1.5 డిగ్రీలకు మించి పెరగకూడదంటూ ప్రపంచదేశాలన్నీ కలిసి 2015లో కుదుర్చుకున్న ఒప్పందం నుంచి ట్రంప్ అర సెకనుపాటైనా ఆలోచించకుండా అర్ధంతరంగా వైదొలగారు! కొవిడ్ మహమ్మారి సమయంలో సరిగ్గా పని చేయలేదంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి కూడా అమెరికా వైదొలగుతున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఎయిడ్స్ వంటి మహమ్మారుల నిర్మూలనకు అమెరికా ఇప్పటి వరకూ వివిధ దేశాలకు ఆర్థిక సాయం చేసేది. ఇప్పుడు ట్రంప్ వాటిని నిలిపివేశారు. ట్రంప్ మొదటిసారి పాలనతో పోలిస్తే.. రెండోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టాక ఆయన తీరు చాలా మారింది. గత నెలన్నరగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఎక్కువగా డబ్బుతో ముడిపడినవే అయి ఉండడం ఇందుకు నిదర్శనం. అగ్నికి వాయువు తోడైనట్టు.. ట్రంప్‌కు ఈసారి.. 'పెట్టుబడిదారుడు' అనే పదానికి నిలువెత్తు ఉదాహరణగా పేరొందిన మస్క్ తోడవడంతో పరిస్థితి మరింత ఘోరంగా మారింది.

లోకం తీరు



ఉక్రెయిన్‌కు ఈయూ అండ

కీవ్, మార్చి 1: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఓవెల్ ఆఫీస్ జరిగిన చర్చలు విఫలమవ్వడంతో.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి తాము అండగా ఉంటామంటూ ఐరోపా దేశాలు ముక్తకంఠంతో ప్రకటించాయి. కెనడా కూడా ఉక్రెయిన్‌కు తమ మద్దతుంటుందని స్పష్టం చేసింది. "ఉక్రెయిన్‌పై రష్యాది దురాక్రమణ" అని వ్యాఖ్యానించింది. ఉక్రెయిన్‌కు నాటో అత్యుత్తమ భద్రత హామీలనిస్తుందని.. ట్రంప్ రష్యా మాటలకు లొంగిపోయారని ఈయూ విదేశీ వ్యవహారాల ఉన్నత ప్రతినిధి ఖాజా కల్లాస్ అన్నారు. ఈయూ అధ్యక్షుడు ఉర్సులా లెయాన్ కూడా "ప్రియమైన జెలెన్‌స్కీ.. మీకు అండగా మేమున్నాం. మీరు ధైర్యంగా ఉండండి. మీతో మేము కలిసి పనిచేస్తాం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఏకంగా ఐరోపా దేశాలు అమెరికాకు సామంత పాత్రను వీడాలని పిలుపునిచ్చారు. ట్రంప్‌నకు సన్నిహితంగా ఉండే ఇటలీ ప్రధాని మెలోనీ కూడా ఎక్స్‌లో ఓ పోస్టు చేస్తూ.. ఉక్రెయిన్‌కు అండగా ఉంటామన్నారు. ఉక్రెయిన్ ఒంటరి కాదని పోలాండ్ మద్దతు పలికింది. కాగా.. అమెరికా మద్దతు తగ్గడంతో ఉక్రెయిన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఆర్థికసాయాన్ని నిలిపివేసినట్లు ఐరాస తెలిపింది. మరోవైపు, ఆదివారం బ్రిటన్‌లో ఈయూ నేతల సదస్సు జరగనుండడంతో.. జెలెన్‌స్కీ అమెరికా నుంచి నేరుగా లండన్‌కు చేరుకున్నారు. నిజానికి బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు ఎజెండాల్లో ఉక్రెయిన్‌కు మద్దతిస్తూ.. యుద్ధాన్ని నిలిపివేసి, శాంతిని నెలకొల్పడం ఒకటిగా ఉంది. సదస్సులో జెలెన్‌స్కీ ప్రసంగిస్తారని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జర్మనీ, డెన్మార్క్, నెదర్లాండ్స్, నార్వే, పోలాండ్ తదితర దేశాధినేతలతోనూ జెలెన్‌స్కీ వేర్వేరుగా భేటీకానున్నట్లు తెలుస్తోంది.

పన్నుల వాటా తగ్గితే కేంద్రంపై పోరాటమే!

కర్ణాటక సీఎం సిద్దరామయ్య



బెంగళూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా తగ్గిందని, ఈ అంశంలో కర్ణాటకకు అన్యాయం జరిగితే కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య స్పష్టం చేశారు. రాష్ట్రాలకు పన్నులవాటా 41శాతం నుంచి 40శాతానికి తగ్గించేందుకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బెంగళూరులో ఆయన మీడియాకు తెలిపారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి కేంద్రంలో పాలసీలు, నిర్ణయాలను గమనిస్తే.. రాష్ట్రాలకు ఉండే రాజ్యాంగబద్ధమైన అధికారాలను నిరంతరం తగ్గిస్తున్నారని, బలహీనం చేస్తున్నారని తెలుస్తోందన్నారు. రాష్ట్రాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే పన్నుల్లో న్యాయబద్ధంగా రాష్ట్రాలకు వాటా పంపిణీ అయ్యేలా చూడాల్సిన బాధ్యత సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్‌కు ఉందన్నారు. ఏటా కన్నడిగుల నుంచి రూ.4 లక్షల కోట్లు కేంద్రానికి పన్నుల రూపంలో వెళ్తోందని, ఇందులో రాష్ట్రానికి 15 పైసల వాటా మాత్రమే తిరిగి వస్తోందని అన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ పన్నులు పంచే విషయంలో 4.713 శాతం నుంచి 3.64కు తగ్గించిందని వెల్లడించారు. తద్వారా కర్ణాటక గడిచిన ఐదేళ్లలో రూ.68,775 కోట్లు కోల్పోయిందని అన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ వ్యవధి వచ్చే ఏడాది ముగుస్తుందని, ఇప్పటివరకు కమిషన్ సిఫారసు చేసిన స్పెషల్ గ్రాంటు రూ.5495 కోట్లు, రాష్ట్రానికి కేంద్రం వాటా రూ.6వేల కోట్ల మొత్తం విడుదల కాలేదని తెలిపారు. కేంద్రం రాష్ట్రాల నుంచి వసూలు చేస్తున్న సెస్, సర్‌చార్జిలలో రాష్ట్రానికి వాటా ఇవ్వడం లేదని ఆరోపించారు.

సద్గురుతో డీకే.. కాంగ్రెస్‌లో కలకలం



బెంగళూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి వేడుకల్లో ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌తో కలసి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వేదిక పంచుకోవడం కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. హాసన్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సహకారశాఖ మంత్రి రాజణ్ణ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ గురించి తెలియదని చెప్పిన సద్గురుతో డీకే ఎలా వేదిక పంచుకుంటారని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ గురించి ఆయన ఏం మాట్లాడారో తన కంటే ఆయనకే బాగా తెలుసన్నారు. అటువంటి వారితో వేదిక పంచుకోవడంపై శివకుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై డీకే సోదరుడు డీకే సురేశ్ బెంగళూరులో స్పందిస్తూ, శివకుమార్ రహస్యంగా ఎవరినీ కలవరని అన్నారు. ప్రధాని మోదీతో భేటీ అయ్యే ముందు కూడా పార్టీ అధిష్ఠానానికి సమాచారం ఇచ్చారని తెలిపారు. కోయంబత్తూరులో ఈషా కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ముందుగానే అధిష్ఠానానికి తెలిపారని వెల్లడించారు. స్వయంగా సద్గురు ఇంటికి వచ్చి ఆహ్వానించినందువల్లే తమ కుటుంబం ఆ కార్యక్రమానికి హాజరైనట్టు ఆయన చెప్పారు. కాగా, సద్గురుతో శివరాత్రి వేడుకల్లో పాల్గొనడాన్ని డీకే సమర్థించుకున్నారు. "హిందువుగా పుట్టాను, హిందువుగానే మరణిస్తా" అని వ్యాఖ్యానించారు.

100 జిల్లాల్లో పీఎం ధన ధాన్య కృషి

2025-26 బడ్జెట్ వెబినార్‌లో ప్రధాని వెల్లడి



న్యూఢిల్లీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయాభివృద్ధికీ, రైతు సంక్షేమానికీ తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. దేశంలో వ్యవసాయ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అందుకే, దేశంలోని తక్కువ పంట దిగుబడి, ఉత్పాదకత ఉండే వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించేందుకు పీఎం ధన ధాన్య కృషి యోజన పథకానికి శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా తొలుత ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. 2025-26 బడ్జెట్‌కు సంబంధించి వ్యవసాయం-గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటుచేసిన వెబినార్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన వ్యవసాయ సంబంధ కార్యక్రమాలను ముందుగా మొదలుపెట్టాలని అధికారులను కోరారు. ప్రస్తుతం దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తి పెరిగిందని, అయినప్పటికీ దేశీయ వినియోగంలో 20% ఇప్పటికీ దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ఆహార ధాన్యాలు, పాడి పరిశ్రమ, మత్స్య ఉత్పత్తులు మరింత పెరగాల్సి అవసరం ఉందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా రైతులకు దాదాపు రూ.3.75 లక్షల కోట్లు అందించామని గుర్తు చేశారు. గత పదేళ్ల క్రితం వ్యవసాయ ఉత్పత్తి దాదాపు 265 మిలియన్ టన్నులు ఉండేదని, అదిప్పుడు 330 మిలియన్ టన్నులకు పెరిగిందని తెలిపారు. ఉద్యానవన ఉత్పత్తి 350 మిలియన్ టన్నులను దాటిందని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఐసీఏఆర్ ఆధ్వర్యంలో 2,900కి పైగా కొత్త రకాల పంటలను అభివృద్ధి చేశామన్నారు. అయితే, కొత్త రకాలు రైతులకు అందుబాటులో ధరలో ఉంచేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రపంచ కార్ఖానాగా భారత్..

ప్రపంచ కార్ఖానాగా భారత్ అవతరిస్తోందని, ఉత్పాదక రంగ హబ్‌గాను మారుతోందని మోదీ ప్రకటించారు. ఇకనెంత మాత్రం భారత్ శ్రామికశక్తి కాదని..అది ప్రపంచ శక్తిగా మార్పు చెందుతోందని తెలిపారు. 'న్యూస్ ఎక్స్ వరల్డ్' చానల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలో శనివారం ఏర్పాటుచేసిన సదస్సులో (ఎన్ఎక్స్‌టీ) మోదీ ప్రసంగించారు. 'వోకల్ ఫర్ లోకల్' అనే తన విధానం ఫలితాలను ఇస్తోందని, మన దేశ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు. "21వ శతాబ్ద భారత్‌ను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. మనదేశాన్ని సందర్శించాలని కోరుకుంటోంది" అని తెలిపారు. "ప్రపంచ ఆహార సరఫరాల గొలుసులో అత్యంత నమ్మకమైన, సౌకర్యవంతమైన భాగస్వామిగా భారత్ అవతరించింది" అని మోదీ అన్నారు.

జైశంకర్‌పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 1: అమెరికా నుంచి భారతీయుల బహిష్కరణకు సంబంధించి సభను తప్పుదోవ పట్టించే విధంగా, అసంపూర్తి సమాచారాన్ని అందించారని ఆరోపిస్తూ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌పై టీఎంసీ సభ్యురాలు సాగరికా ఘోష్ శుక్రవారం సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం (ప్రివిలేజ్ మోషన్)ను ప్రవేశపెట్టారు. "వలసదారులను నిర్బంధించడం, వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి అంశాలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని విదేశాంగ మంత్రి ఫిబ్రవరి 6న సభలో స్పష్టంగా చెప్పారు. ఇలాంటివి మరోసారి జరగకుండా చూస్తామని తెలిపారు. ఆ తర్వాత తొమ్మిది రోజులకు బహిష్కరణకు గురైన మరో 116 మంది భారతీయులను సంకెళ్లతో బంధించిన విమానం ఫిబ్రవరి 15న భారత్‌కు వచ్చింది. అసలు భారత్ ఈ అంశాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లిందా, లేదా అనేదానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇది సభను తప్పుదోవ పట్టించడమే" అని ఘోష్ పేర్కొన్నారు.

సీయూఈటీ టెస్టు తేదీల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి3: దేశవ్యాప్తంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష(సీయూఈటీ) మే 8 నుంచి జూన్ ఒకటి వరకు నిర్వహిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) తెలిపింది. దరఖాస్తులు ఈ నెల 22 వరకు అందుబాటులో ఉంటాయి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ సహా మొత్తం 13 భాషల్లో ఈ ఎంట్రన్స్ నిర్వహిస్తారు. పరీక్షల తేదీల పూర్తి వివరాలను తర్వాత ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

నిర్బంధ హిందీని అడ్డుకుంటా!

» జన్మదిన వేడుకల్లో స్టాలిన్ శపథం



చెన్నైలో విద్యార్థులతో స్టాలిన్

చెన్నై, మార్చి 1(ఆంధ్రజ్యోతి): నిర్బంధ హిందీ అమలును వ్యతిరేకిస్తూ మాతృభాష తమిళాన్ని కాపాడుకునేందుకు పోరాడుతానని డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం స్టాలిన్ తన జన్మదిన వేడుకల్లో శపథం చేశారు. 73వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్టాలిన్ పార్టీ కార్యాలయం అన్నా అరివాలయంలో శనివారం మధ్యాహ్నం మంత్రులు, పార్టీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. "రాష్ట్ర హక్కుల కోసం పోరాడుదాం.. ఏ రూపంలో వచ్చినా నిర్బంధ హిందీని వ్యతిరేకిద్దాం, తమిళభాషను కాపాడుకుందాం" అంటూ తమిళంలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలా ఉండగా జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన ఓ సుదీర్ఘ లేఖ రాశారు. ఆ లేఖలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో హిందీని నిర్బంధంగా అమలు చేయాలని కుట్ర పన్నుతోందని, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో రాష్ట్రంలోని లోక్‌సభ స్థానాలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఎప్పుడో విడుదల చేయాల్సిన విద్యా సంబంధిత నిధులను కూడా నిలిపివేసిందని, ఇలా కేంద్రం రాష్ట్రాన్ని ముప్పుతిప్పలు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

టాటూలతో హెచ్ఐవీ, క్యాన్సర్ ముప్పు!

» నియంత్రణకు కొత్త నిబంధనలు తేవాలి.. కేంద్రానికి కర్ణాటక మంత్రి లేఖ

బెంగళూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): టాటూలతో హెచ్ఐవీ, చర్మ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కర్ణాటక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు అన్నారు. బెంగళూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ టాటూల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, దీనిపై కొత్త నిబంధనలు తీసుకురావాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని తెలిపారు. టాటూకు ఉపయోగించే ఇంకు దుష్ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. టాటూ పార్లర్‌లను నియంత్రించే చట్టం రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల చర్మ క్యాన్సర్, హెచ్ఐవీ, చర్మ రోగాలు, హెపటైటిస్ వంటి ప్రాణాంతకమైన జబ్బులు పెరుగుతున్నాయని, ఇందుకు పచ్చబొట్టు (టాటూ) వేయించుకోవడం ఒక కారణమని ఆరోగ్య శాఖ జరిపిన పరీక్షల్లో తేలిందని పేర్కొన్నారు.

'రుణ గ్రహీత' 'వినియోగదారుడు' కాదు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మార్చి 1: లాభార్జన లక్ష్యంతో బ్యాంకు నుంచి అప్పు తీసుకున్న రుణ గ్రహీతను 'వినియోగదారుడు'గా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రుణ గ్రహీతను కూడా వినియోగదారుడిగా పరిగణిస్తూ జాతీయ వినియోగదారుల ఫోరం ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నిర్ణయాన్ని వెలువరించింది. రజనీకాంత్ నటించిన 'కొచ్చిడియాన్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం ఓ యాడ్ సంస్థ రుణం తీసుకొని, ఏకకాల పరిష్కారం కింద చెల్లించినప్పటికీ.. 'సిబిల్' స్కోరులో మాత్రం ఆ సంస్థను రుణ ఎగవేతదారుగానే చూపించారు. దీనిపై ఆ సంస్థ.. జాతీయ వినియోగదారుల ఫోరంను ఆశ్రయించింది. విచారణ జరిపిన ఫోరం.. రూ.75 లక్షలు పరిహారంగా చెల్లించాలని సెంట్రల్ బ్యాంకును ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ సెంట్రల్ బ్యాంకు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ కేసులో రుణగ్రహీతను వినియోగదారుడిగా గుర్తించలేదని సుప్రీంకోర్టు తెలిపింది.


సత్యనారాయణ అంతిమయాత్రలో పాడె మోస్తున్న మంత్రి తుమ్మల

అనుచరుడి పాడె మోసిన తుమ్మల

సత్తుపల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ అనుచరుడి పాడె మోశారు. ఖమ్మం జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకుడు, సత్తుపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు గాదె సత్యనారాయణ శుక్రవారం మృతి చెందగా శనివారం ఆయన అంత్యక్రియలు నిర్వంచారు. హైదరాబాద్ నుంచి వచ్చిన మంత్రి తుమ్మల సత్తుపల్లిలోని సత్యనారాయణ ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. సత్యనారాయణ మరణ వార్త తెలుసుకున్న పలువురు నాయకులు శనివారం ఆయన ఇంటికి చేరుకుని నివాళులర్పించారు.

సౌదీలో తెలంగాణ ప్రవాసీ దారుణ హత్య

» తాగిన మైకంలో తోటి వ్యక్తితో వాగ్వాదంతో ఘటన

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి, మార్చి 1: సౌదీ అరేబియాలో సహచరుడి చేతిలో తెలంగాణ ప్రవాసీ దారుణ హత్యకు గురయ్యాడు. సౌదీ అరేబియాలోని దమ్మాం నగరంలో తెలంగాణ ప్రవాసీయులు అధిక సంఖ్యలో నివసించే సికో బిల్డింగ్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. సికో బిల్డింగ్‌లో నివాసముండే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోశానిపేట గ్రామానికి చెందిన గుంట హన్మంతు నిర్మాణ రంగంలో కూలీ పనులు చేసుకుంటున్నాడు. శనివారం హన్మంతుతో పాటు అదే గదిలో ఉంటున్న మరో తెలంగాణ ప్రవాసీకి మధ్య తాగిన మైకంలో వాగ్వాదం జరిగింది. దాంతో క్షణికావేశానికి లోనైన తోటి తెలంగాణ ప్రవాసీ హన్మంతుపై కత్తితో దాడి చేశాడు. కత్తిపోట్లకు గురైన హన్మంతు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. హత్య జరిగిన ప్రాంతంలో అధిక సంఖ్యలో తెలంగాణ ప్రవాసీయులు వీసా గడువు ముగిసినా అక్రమంగా ఉంటున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పోలీసులకు దొరికితే తమ పరిస్థితి ఏంటని వారందరూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

2029లోనూ మా సార్ సీఎం కావాలి!

» బడ్జెట్‌లో తక్కువ రెవెన్యూ లోటు శుభపరిణామం

» చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటాను

» ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ జీవీ రెడ్డి

అమరావతి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పలు పరిణామాల నేపథ్యంలో రాజీనామా చేసిన ఫైబర్‌నెట్ మాజీ చైర్మన్ జీవీ రెడ్డి.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రూ.33 వేల కోట్ల అతి తక్కువ రెవెన్యూ లోటుతో రూ.3.22 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రణాళికాబద్ధంగా రూపొందించడం శుభపరిణామమని అన్నారు. ఇదే సమయంలో సీఎం చంద్రబాబుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ.. చంద్రబాబు నాయకత్వం పట్ల తనకు ఎప్పటికీ గౌరవం, అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తక్కువ కాలంలోనే టీడీపీలో, ప్రభుత్వంలో గౌరవ ప్రదమైన బాధ్యతలు అప్పగించడం తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. 'ఈ అవకాశం ఇచ్చినందుకు మా సార్ చంద్రబాబుకు రుణపడి ఉంటాను. ఏపీ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం 2029లోనూ మా సార్ ముఖ్యమంత్రి కావాలి' అని ఆకాంక్షించారు. రాష్ట్ర పురోగతి కోసం చంద్రబాబుకు మద్దతుగా నిలవడం అభివృద్ధి కోరుకునే ప్రతి తెలుగు వ్యక్తి బాధ్యత' అని జీవీ రెడ్డి పేర్కొన్నారు.

ఒకే దేశం-ఒకే సంస్కృతి సరికాదు

హిందీని బలవంతంగా రుద్దితే సహించేది లేదు: ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ

» సహేతుక విమర్శలనూ ప్రభుత్వాలు భరించలేకపోతున్నాయి: ప్రశాంత్ భూషణ్

» అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్లా?: మేధా పాట్కర్

» ప్రజల దృష్టి మరల్చడానికి అస్త్రంగా మతాన్ని వాడుతున్నారు: శాంతా సిన్హా

» ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ఆధ్వర్యంలో అఖిల భారత సదస్సు


సదస్సులో అభివాదం తెలుపుతున్న మేధా పాట్కర్, బెల భాటియా, ప్రొఫెసర్ హరగోపాల్, సోనమ్ వాంగ్చుక్, ఆశిష్ కొఠారి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి1(ఆంధ్రజ్యోతి): తన మాతృభాష తవిళం అని.. ప్రజలు హిందీని స్వచ్ఛందంగా నేర్చుకునేందుకు ఆసక్తి కనబరిస్తే ఎలాంటి అభ్యంతరం ఉండదని, అయితే ఆ భాషను బలవంతంగా రుద్దితే మాత్రం తీవ్రంగా వ్యతిరేకించాల్సిందేనని ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ అన్నారు. ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక 30ఏళ్ల ప్రస్థానం సందర్భంగా అఖిల భారత సమావేశం శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. 'ప్రజాస్వామ్య పరిరక్షణ-రాజ్యాంగ న్యాయం నుంచి పర్యావరణ న్యాయం వరకు' అనే అంశమ్మీద పలువురు వక్తలు ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా టీఎం కృష్ణ మాట్లాడారు. ఒకే దేశం-ఒకే సంస్కృతి అన్నది భారతదేశ ఆలోచనా విధానానికి పూర్తి విరుద్ధం అని ఆయన అన్నారు. సమానత్వం లేకుండా ఐక్యత సాధ్యం కాదని.. కుల మతాలకు అతీతంగా మరొకరిని మనం సమానంగా అంగీకరించినప్పుడే ఐక్యత సాధ్యం అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ.. లౌకికవాదం, సమానత్వం, పౌర హక్కులు, నిరసన హక్కు వంటి రాజ్యాంగం కల్పించిన ప్రధాన హక్కులన్నింటి మీదా ప్రస్తుతం దాడి జరుగుతోందన్నారు. వాక్ స్వేచ్ఛపై నియంత్రణ పెరిగిందని, సహేతుకమైన విమర్శలను కూడా ప్రభుత్వాలు భరించలేకపోతున్నాయని విమర్శించారు. స్వతంత్ర సంస్థల స్ఫూర్తిని కేంద్రం దెబ్బతీస్తోందన్నారు. ప్రొఫెసర్ శాంతా సిన్హా మాట్లాడుతూ.. ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి మతాన్ని ఒక అస్త్రంగా పాలకులు వాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రఖ్యాత ప్రజా ఉద్యమకారిణి మేధా పాట్కర్ మాట్లాడుతూ.. అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తున్నవారిపై అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, ఆదివాసీ తదితర వర్గాలే రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తాయని విశ్లేషించారు. నాగాలాండ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, సామాజిక ఉద్యమకారిణి రోజ్మేరీ జువిచు మాట్లాడుతూ.. మయన్మార్, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ సరిహద్దుల్లోని కంచెలను తొలగించాలని డిమాండ్ చేశారు. లద్దాఖ్ సామాజిక వేత్త సోనమ్ వాంగ్‌చుక్ మాట్లాడుతూ లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని షెడ్యూల్-6లో చేరుస్తామని 2020 ఎన్నికలప్పుడు వాగ్దానం చేసిన బీజేపీ, ఆ తర్వాత మాట మార్చడం దారుణం అని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక వేత్త ఆచార్య హరగోపాల్ సభాధ్యక్షత వహించగా.. పర్యావరణ ఉద్యమకారుడు ఆశిష్ కొఠారి, సుప్రీంకోర్టు న్యాయవాది షారూఖ్ ఆలం, మీరా సంఘమిత్ర తదితరులు ప్రజా ఉద్యమాల ఆవశ్యకతపై ప్రసంగించారు. ఇదే సభలో ప్రజా ఉద్యమాల ఐక్యవేదిక 'సఫర్‌నామా' సంచికను వక్తలు ఆవిష్కరించారు.

రేపే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

» ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

» మూడు షిఫ్టుల్లో లెక్కింపు!

» ఫలితాలపై ఉత్కంఠ


కరీంనగర్‌లోని ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

నల్లగొండ/ కరీంనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్- ఖమ్మం- నల్లగొండ, కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్- నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. నల్లగొండలో ఓట్ల లెక్కింపు సిబ్బందికి శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బ్యాలెట్ బాక్సులను ఏజెంట్ల ఎదురుగా సీల్ తీయడం, సంబంధిత ఫారాలలో సంతకాలు తీసుకోవాలని చెప్పారు. అలాగే కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్- నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలోనే ఓట్లను లెక్కించనున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి రెండు, మూడురోజులు సమయం పట్టే అవకాశమున్నందున మూడు షిఫ్టుల్లో లెక్కింపు చేపట్టేందుకు సిబ్బందిని నియమించారు. ఓట్ల లెక్కింపు చేసే హాళ్లలో సీసీ కెమెరాలను, భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం బ్యాలెట్ బాక్సుల భద్రతను, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు హోరాహోరీగా తలపడడంతో ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
మింట్ కాంపౌండ్, ఖైరతాబాద్, హైదరాబాద్- 500 063. టెలిఫోన్: 040-23234839, ఫ్యాక్స్ : 040-23234839.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Rc.No.2529/T1/2024 తేది: 28.02.2025
2025-26 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో గల ప్రైవేట్ ప్రింటర్లు/పబ్లిషర్లకు అమ్మవలసిన భాగం గల N.T పుస్తకాల ముద్రణ మరియు పంపిణీ బాధ్యతను అప్పగించడం కొరకు రెండు బిడ్ల (సాంకేతిక & వాణిజ్య) విధానంలో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. వివరాలు 04.03.2025న ఉ.11.00 గం.నుండి www.tender.telangana.gov.in ద్వారా నేరుగా ఆన్‌లైన్‌లో చూడవచ్చును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ టెండర్ల దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం: 17.03.2025న మ.2.00 గం.లకు. సం/- డైరెక్టర్, తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
DIPR RO No.10779-PP/CL/ADVT/1/2024-25, Dt: 01.03.2025

GHMC
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
సూపరింటెండింగ్ ఇంజనీర్-M, ఎల్.బి నగర్ జోన్
టెండరు ప్రకటన
NIT No.26/SE-M/LBNZ/GHMC/J2&J3/2024-25 తేది:01.03.2025
(క్ర.సం.1) పని పేరు: GHMC, ఎల్.బి.నగర్ జోన్‌లో 6 నం.ల వరద నీటి డ్రైయిన్/పైప్ లైన్ పనులు & 4 నం.ల సిసి రోడ్ పనులు మొత్తం: రూ.796.37 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది & సమయం:- డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 05.03.2025న మ.03.00 గం.లకు, బిడ్ దాఖలు ముగింపు తేది: 12.03.2025న మ.03.00 గం.లకు, సాంకేతిక బిడ్ తెరుచు తేది: 12.03.2025న మ.03.30 గం.లకు ధర బిడ్ తెరుచు తేది: 12.03.2025న మ.03.45 గం.లకు, (క్ర.సం.2) పని పేరు: GHMC, ఎల్.బి.నగర్ జోన్‌లో 12 నం.ల వరద నీటి డ్రైయిన్/పైప్ లైన్ పనులు & 2 నం.ల సిసి రోడ్ పనులు మొత్తం: రూ.2045.50 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది & సమయం:- డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 05.03.2025న మ.03.00 గం.లకు, బిడ్ దాఖలు ముగింపు తేది: 19.03.2025న మ.03.00 గం.లకు, సాంకేతిక బిడ్ తెరుచు తేది: 19.03.2025న మ.03.30 గం.లకు, ధర బిడ్ తెరుచు తేది: 19.03.2025న మ.03.45 గం.లకు. మొత్తం 24 పనులకు రూ.2841.87 లక్షలు. కార్యాలయం పేరు & చిరునామా ఫోన్ నం: SE-M, LBNZ, GHMC జోనల్ కార్యాలయం, గడ్డిఅన్నారం, హైదరాబాద్, 9701362708. తదుపరి వివరాలను https://tender.telangana.gov.in లో చూడవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్-M, ఎల్.బి.నగర్ జోన్, GHMC
DIPR RO No.10784-PP/CL/ADVT/1/2024-25, Dt:01.03.2025

भारत सरकार टकसाल/INDIA GOVERNMENT MINT
(भारत प्रतिभूति मुद्रण तथा मुद्रा निर्माण निगम लिमिटेड की इकाई)
(A UNIT OF SECURITY PRINTING & MINTING CORPORATION OF INDIA LIMITED)
(भारत सरकार के पूर्ण स्वामित्वाधीन) Wholly owned by Government of India
आई.डी.ए.फेस II, चेरलापल्ली, पोस्ट बेग सं.10, एच.सी.एल (पो.आ), हैदराबाद – 500051, तेलंगाना, भारत
IIDA Phase II, Cherlapally, P.B. No.10, H.C.L (P.O), HYDERABAD – 500051.TELANGANA, INDIA
An ISO 9001:2015 COMPANY / CIN: U22213DL2006GOI144763 / GSTIN: 36AAJCS6111J2Z8
वेबसाइट/Website: https://igmhyderabad.spmcil.com / ई-मेल/E-mail : igm.hyderabad@spmcil.com / ☎ 040-27268364
No.I-302/Pers./Cons(SO)/2024-25/1948 Date:28.02.2025
NOTICE FOR ENGAGEMENT OF SECURITY OFFICER
India Government Mint, Hyderabad invites applications from Retired Defence /Para Military/State Police personnel for filling up the following post on fixed tenure contract basis as per details given below:

Sl.no	Name of the Post	No of Vacancies	Consolidated remuneration (p.m.)	Upper Age limit(as on last date of application)
1.	Security Officer	01	Rs.58,000/-	62 years

Note: For complete details such as Qualification, age, experience, selection process, general information & instructions and other details including application form, please visit our website https://igmhyderabad.spmcil.com.
Any change or Amendment to this vacancy notice will be posted on the IGMH website only.
Jt. General Manager (HR) & Unit HR Head
(For Chief General Manager)

CENTRAL INSTITUTE OF TOOL DESIGN
(A Government of India Society Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad - 500 037 (TS) INDIA
ADMISSION FOR DIPLOMA COURSES

S. No.	Course Details	Eligibility for Admission	Age Limit	Duration of Study
1	Diploma in Tool, Die & Mould Making (DTDM)	10th Pass with 50% for General & 45% for SC / ST	Minimum 15 years Maximum 19 years	4 Years
2	Diploma in Electronics & Communication Engineering (DECE)	10th Pass	Maximum 19 years	3 Years
3	Diploma in Automation & Robotics Engineering (DARE)			3 Years
4	Diploma in Production Engineering (DPE)			3 Years


How to Apply: Candidates can apply online at CITD website under the link 'Diploma Admissions - 2025' or Scan the QR Code or visit https://tinyurl.com/citddiploma2025 or can download the application form and send the filled in form along with attachments to "The Principal Director, CITD, Balanagar, Hyderabad – 500 037, Telangana" Superscribing the application as "Application for Diploma Admissions – 2025" before the last date.

Important Dates :
* Commencement of Online Application : 01-03-2025 (Saturday) from 11:00 AM
* Closing of Application : 22-05-2025 (Thursday) till 05:00 PM
* Date of Entrance Exam (Tentative) : 25-05-2025 (Sunday)
* Centre for Entrance Examination : Hyderabad

Further details can be obtained from prospectus available on Institute website 'www.citdindia.org' under the link "Diploma Admissions - 2025"
Contact Details : Room No. 102, Diploma Block Ph: 9502405170, 040-29561795 E-Mail:training@citdindia.org

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ 60/ రెండవ పెళ్ళి / విడో /Govt. ఫ్యామిలీ పెన్షనర్/ సొంత ఇల్లు, రెంట్స్ / పిల్లలు లేరు / ఎలాంటి బాదరబందీ లేని ఏకైక వధువుకి వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995376608 AJH-003110

★ కమ్మ /2nd మ్యారేజ్ / ఫెయిర్ 5'7"ht, సింగిల్ / వెల్ సెటిల్డ్ Govt. Job గల వధువుకి well settled / business / Job Holder / India or Abroads 46 నుండి 53 మధ్య వయస్సు గల కమ్మ వరుడు కావలెను. సంప్ర: 9154915888 AJH-003107

★ 61/ రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt Retd./ పిల్లలు లేరు / సొంత ఇల్లు, రెంట్స్/ భూమి, ప్రాపర్టీ/ ఎలాంటి బాదరబందీ లేని ఏకైక వధువుకి వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-003110

★ కుల పట్టింపు లేదు / Widow /40y / ఆంధ్ర / విజయవాడ / గుంటూరు / తిరుపతి / Govt. Employee / Own House / పిల్లలు లేరు /అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581155315 AJH-003108

★ కుల ఆస్తి ప్రసక్తి లేదు / Widow /40-50 years / / ఆంధ్ర / తెలంగాణ / ఫ్యామిలీ పెన్షనర్ / Govt Teacher well settled వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-003108

★ కుల పట్టింపు లేదు / 45y / Widow / ఆంధ్ర / పిల్లలు లేరు / మెడికల్ డిపార్ట్‌మెంట్ / మంచి జీతం / సొంత ఇల్లు / ల్యాండ్స్ / అందమైన వధువుకు వరుడు కావలెను. (విజయవాడ/Hyd OK) ఫోన్: 9989350417 AJH-003108

★ ఆర్యవైశ్య / 21y & 23y & 25y & 29y & 30y & 31y & 33y & 35y & 36y & 37y & 38y & 39y & 41y & 42y & 44y & 45y & 48 & 50y & 53y & 54y & 55y & 57y & 58y & 59y / శ్రీ. సుజాత గుప్త "మాసీస్" (Since 1998) : PH/WA: 9291503949 AJH-003110

★ రెడ్డి / విడో / Govt, 2nd మ్యారేజ్ / కుల ఆస్తి పట్టింపు లేదు / వయస్సు 45, కలర్ తెలుపు : సొంత వ్యాపారము కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 9676896226 AJH-003107

★ ఆర్యవైశ్య, కళింగవైశ్య మొదటి సంబంధం 26 టు 30 సంవత్సరాలు, అలాగే రెండవ సంబంధం 32 టు 40 సంవత్సరాలు ఉన్న అమ్మాయిలకి సాంప్రదాయ వరుడు కావలెను ఫోన్: 8374364076 AJH-003110

★ ఆచార్యులు (విశ్వబ్రాహ్మిన్స్). 25 సంవత్సరాలు ఇంటర్, టైలరింగ్, ఫాదర్ గోల్డ్ వర్క్, సొంత ఇల్లు ఉన్న అమ్మాయికి సాంప్రదాయ కుటుంబ వరుడు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ యాదవ్ (ఎర్రగొల్ల, అల్లగొల్ల, పూజగొల్ల). 26 సంవత్సరాలు సొంత ఇల్లు, డిగ్రీ 5.3, ఫాదర్ వ్యవసాయం ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ నాయీబ్రాహ్మిన్స్. 25 సంవత్సరాలు, ఇంటర్, సొంత ఇల్లు, టైలరింగ్, బ్రదర్, ఫాదర్ కుల వృత్తి ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ రాజులు, సూర్యవంశం, చంద్రవంశం, బట్రాజులు, మొదటి సంబంధం, 26 టు 35 సంవత్సరాలు ఉన్న అమ్మాయిలకి సాంప్రదాయ వరులు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ చౌదరి (కమ్మ) ఫస్ట్ మ్యారేజ్, 26 సంవత్సరాలు. డిగ్రీ టు బి.టెక్ ఉన్న అమ్మాయిలకి ఏదైనా జాబ్ లేదా బిజినెస్ ఉన్న వరులు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ గౌడ్స్, 25 సంవత్సరాలు, మొదటి సంబంధం, డిగ్రీ, 5'4", సొంత ఇల్లు, స్థిరాస్తి, ఫాదర్ వ్యవసాయం ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ కుల పట్టింపు లేదు / 58y / Widow / Govt. / RTD / Good Salary / Own House / రెంట్స్ / పిల్లలు లేరు / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9182070372 AJH-003108

★ కుల పట్టింపు లేదు / 50y / Widow / Govt Job / సొంత అపార్ట్‌మెంట్స్ / ల్యాండ్స్ / కర్నూలు, వరంగల్, Hyd ప్రాధాన్యత / వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7075948409 AJH-003109

★ బ్రాహ్మణ / 35y /Qua:SSC, Own Business / 1st Match / No siblings / Own House / Father & Mother Late / పౌరోహిత్యం also OK. 2nd మ్యారేజ్ also OK. వరుడు కావలెను. ఫోన్: 9550685714 AJH-003109

★ బ్రాహ్మణ / 27y/5'4"/1st మ్యారేజ్ / Qua : Inter / No Job / కట్నం ప్రసక్తి లేని వధువుకి వరుడు కావలెను. 2nd మ్యారేజ్ also OK. పౌరోహిత్యం also OK. ఫోన్: 8333086124 AJH-003109

★ యాదవ / CA / చార్టెడ్ అకౌంటెంట్ / మంచి జీతము / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8297439565 AJH-15107

★ గౌడ / M.Sc / C. Govt. టాక్స్ Asst. / ఇన్‌కమ్‌టాక్స్ Dept. / మంచి జీతము / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618008271 AJH-15107

★ రజక / ఏకైక కుమార్తె / B.Tech / C.Govt. Asst. మేనేజర్ / SBI / మంచి జీతము /5'4" ఎత్తు / 25 సం. అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9618007652 AJH-15107

★ పద్మశాలి / B.Tech / C. Govt.Asst. / పోస్టల్ Dept. / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8790689274 AJH-15108

★ SC మాదిగ / B.Sc / Govt.Sr.Asst. / రెవిన్యూ Dept. / మంచి జీతము / 5'3" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8897389698 AJH-15108

★ కమ్మ / 2వ పెళ్ళి /కుల ప్రసక్తి లేదు / B.Tech / MBA /సాఫ్ట్‌వేర్ / 5'4" ఎత్తు / ఏకైక కుమార్తె / 36 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963757612 AJH-15108

★ రెడ్డి 2nd విడో / కుల, ఆస్తి ప్రసక్తిలేదు / డిగ్రీ / Age : 32 / సొంత బిజినెస్‌లు కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను. 1st, 2nd అన్ని వయస్సుల వారికి సంబంధాలు కలవు. ఫోన్: 9032596676 AJH-15109

★ బ్రాహ్మణ / 32y / 5'3"/డిగ్రీ / ప్రైవేట్ జాబ్ / అందమైన వధువుకి తగిన జాబ్ / బిజినెస్ / పురోహితం వరుడు కావలెను. ఫోన్: 9701743336 AJH-15109

★ రెడ్డి 2nd మ్యారేజ్ (కుల/ఆస్తి) పట్టింపు లేదు /30y/ డిగ్రీ / సొంత వ్యాపారం, ల్యాండ్స్ గల వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1st/2వ సంబంధాలు కలవు. ఫోన్: 9515579827 AJH-15109

★ కుల ఆస్తి పట్టింపు లేదు / విడో / 45y/Govt. Job / మంచి జీతము / సొంత ఇల్లు / Lands / కమర్షియల్ ఆస్తులు గల ఆర్థికంగా వెల్ సెటిల్ అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7075238992 AJH-15109

★ రెండో పెళ్ళి / విడో / 50y/Fair / Hyd / ఫ్యామిలీ పెన్షనర్ / Own House (Rents) / well settled / ఏ బాధర బందీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 8519803423 AJH-15109

★ రెడ్డి విడో / కుల, ఆస్తి ప్రసక్తి లేదు / AGE:36 / డిగ్రీ / Pvt. Job / అందమయిన వధువుకి వరుడు కావలెను. అన్ని కులాల వారికి Intercaste వివాహాలు చూడబడును. ఫోన్: 8121347478 AJH-15109

★ ఆస్తి కుల పట్టింపు లేదు, కమ్మ / 25y / B.Tech/ పెద్ద స్థిరాస్తి కలిగి యాక్సిడెంట్‌లో పేరెంట్స్‌ను కోల్పోయిన వధువుకు వరుడు కావలెను. మీ ఫోటో డిటెయిల్స్ వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 8142060040 AJH-15109

★ 2వ పెళ్ళి / 44y / పిల్లలు లేని, ఎంప్లాయి వధువుకి వరుడు కావలెను. Any FC/BC only. Ph: 9848023736 AJH-15109


★ పద్మశాలి, ఫస్ట్ మ్యారేజ్, 5'4", 26 సంవత్సరాలు, డిగ్రీ, సొంత ఇల్లు, ఫాదర్ చీరల వ్యాపారం, స్థిరాస్తి ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. ఫోన్: 8374364076 AJH-003110

★ కుల ఆస్తి పట్టింపు లేదు / కమ్మ / 42 / 5'6" /డైవర్స్ / డాక్టర్ కార్డియాలజిస్ట్ మంచి ఆస్తి గల వధువుకు 1వ 2వ వరుడు కావలెను. వాట్సాప్ : 7286832067 AJH-15113

★ కమ్మ / కుల ఆస్తి పట్టింపు లేదు / 35y /5'5" /MSc కెమిస్ట్రీ / ఓన్ మెడికల్ షాప్ / ల్యాండ్, ఓన్ బిల్డింగ్ ఉన్న వధువుకి, 1వ 2వ వరుడు కావలెను. ఏదీ జాబ్ లేక బిజినెస్ ఓకే. అర్జెంట్ వ్యాల్ వాట్సాప్: 9133842906 AJH-003056

★ కుల పట్టింపు లేదు / విడో / 58 Y / Govt Engineer / రెంట్స్ / లాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకి వరుడు కావలెను. సంప్ర. 99631 36481 AJB-898

వధువు కావలెను



★ బలిజ 35yrs, డిగ్రీ జాబ్ - కంప్యూటర్ ఆపరేటర్ @ మెడికల్ ఏజెన్సీ, కరీంనగర్‌లో సొంత గృహం వున్న అబ్బాయికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్: 9440378427 AJH-003107

★ సొంత ఇల్లు / ఉద్యోగం / 49 Yrs Divorcee (క్యాస్ట్ నో బార్) / వరుడికి 30 నుంచి 42 వయసు గల వధువు కావలెను. ఫోన్: 9861141891 AJH-1583

★ కాపు / 42 / 5'3"/ USA/SWE / రెండవ పెళ్ళి / వరుడికి USAలో ఉన్న 1st/2nd వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్: 9390297429 AJH-003110

★ బ్రాహ్మణ / వైదేకి /Divorce/ Senior Citizen /Fair / 5'.7" / Educated వరుడికి వయసు, ఆస్తి పట్టింపు లేని వధువు కావలెను. డైరెక్ట్: 9398156204 AJH-003110

★ కమ్మ / 48y/ 5'.6"/ బిజినెస్ / సొంత ఇల్లు / లేట్ మ్యారేజ్ / వరునికి 2nd విడో/ తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్: 7093960377 AJH-003110

★ 37 సంవత్సరాలు / బిజినెస్ / 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు, కులప్రసక్తి లేదు. నో జోరి. ఫోన్: 9652012478, 6301943220 AJH-609

★ మాదేశుల వరంగల్ జిల్లా 31/ 5'6"/ ఓన్ హౌస్ / బిజినెస్ వరునికి తగిన వధువు కావలెను. Caste No Bar (Except SC) కట్నం ప్రసక్తి లేదు. Self: 9848745201 AJH-003107

★ గౌడ్స్ 35yrs, 5'9" ఫెయిర్ / M.Tech. Software / Well Settled Hyd. వరుడికి గౌడ్స్ / Other క్యాస్ట్స్, 1st & 2nd వధువు కావలెను. ఫోన్ : 9848065087 (డైరెక్ట్) AJH-003109

★ ముదిరాజ్ / కట్నం ప్రసక్తి లేదు / B.Tech / Govt. Asst. ఇంజనీర్ / SPDCL / మంచి జీతము /5'11" ఎత్తు / 28 సం. అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9618007652 AJH-15107

★ పద్మశాలి /M.Tech / C.Govt. /ఎలక్ట్రికల్ ఇంజనీర్ / రైల్వే / మంచి జీతము /5'10" ఎత్తు / 29 సం. అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 8297439565 AJH-15107

★ SC హిందు మాల / MBA / C.Govt. Block /డెవలప్‌మెంట్ ఆఫీసర్ / LIC ఆఫ్ ఇండియా / మంచి జీతము /6' ఎత్తు / 29 సం. అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 9908222406 AJH-15107

★ SC హిందు మాదిగ / M.Tech / C.Govt. ఇన్స్‌పెక్టర్ / పోస్టల్ Dept / మంచి జీతము /5'10" ఎత్తు / 30 సం. అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15107

★ జెస్ట, గంగపుత్ర / B.Tech(Civil) / Govt. ఇంజనీర్ / జెకో / మంచి జీతము /6' ఎత్తు / 29 సం. అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 9618008271 AJH-15107

★ యాదవ / B.Tech / C.Govt. మైనింగ్ ఇంజనీర్ / Coal India Ltd. / మంచి జీతము /5'10" ఎత్తు / 28 సం. అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15108

★ వడ్డెర / M.Tech, NIT / Govt.AE / ఎలక్ట్రికల్ Dept. / మంచి జీతము /5'11" ఎత్తు / 29 సం. అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 9618579861 AJH-15108

★ SC మాల / ఏకైక కుమారుడు / M.Tech / NIT / C.Govt. Sr. సెక్షన్ ఇంజనీర్ / రైల్వే / 5'10" ఎత్తు / 29 సం. అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 8897389698 AJH-15108

★ యాదవ / కట్నం ప్రసక్తి లేదు / M.Tech / Govt. Asst. ఇంజనీర్ / ట్రాన్స్‌కో / మంచి జీతము / 5'8" ఎత్తు / 30 సం.వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 9505667050 AJH-15108

★ 2వ పెళ్లి, కుల ప్రసక్తి లేదు / B.Tech, C.Govt. DRDO సైంటిస్ట్ / మంచి జీతం / 5'9" ఎత్తు / 40 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-15113

★ గౌడ / CA / చార్టెడ్ అకౌంటెంట్ ఆఫీసర్ / మంచి జీతము / 5'10" ఎత్తు / 29 సం. అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్: 9985551454 AJH-15108

★ కమ్మ డాక్టర్ MD (DERM) 56Y/5'11" ఎత్తు సొంత Pharma Company, మంచి ఆస్తి గల కమ్మ డాక్టర్ FC Caste వారు ఒక వివాహమునకు కావలెను. Phone Direct: 9492099220 Contact చేయగలరు. AJS-174968

★ డైరెక్ట్ కాంటాక్ట్: ఆర్యవైశ్య 43 YRS 5.5 బిజినెస్, జాబ్, 30 కోట్ల స్థిరాస్తి గల అబ్బాయికి అందమైన 1వ, 2వ అమ్మాయి కావలెను (నో బ్రోకర్స్) Cont.: 7995585722,9948517137 AJT - 5084

★ ఆర్య - వైశ్య - 54 సం॥లు గల భార్య, పిల్లలు లేని వ్యక్తికి వితంతువు లేదా విడో రెండో పెళ్లికి మహిళ కావలెను. సెల్ : 9849985870 AJY_224028

కళ్యాణ వేదిక

★ భర్తను కోల్పోయిన భార్యకు, భార్యను కోల్పోయిన భర్తకు వయసుతో నిమిత్తం లేకుండా ఎన్నో పెళ్ళిళ్లు చేసిన ఏకైక సంస్థ తోడు-నీడ. మరిన్ని వివరాలకు సెల్: 9866137472 AJH-99993

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE/ Govt. / Doctors/ MNC/ Matches/ Late & 2nd Matchesకై సంప్ర: Ph: 9704656103/ 9533608887 (Whatsapp) AJH-003110

★ బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం Free Register 13/April 2025 న/ Kamala Nagar, Welfare Office, ECIL, Hyd. Ph: 9704656103/ 9533608887 Whatsapp No. AJH-003110

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 AJH-15113

★ MSR మ్యారేజ్ బ్యూరో / USA సంబంధాలు / IT, డాక్టర్స్ మరియు సీనియర్ సిటిజన్స్ కోసం సంబంధాలు కలవు. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్: 9247976631 AJH-15113

★ Padmashali - పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Srinivas Ph: 7032712544 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003055

★ Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Ph: 7093969457 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003055

★ Madiga - Mala, OC,BC,Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles ★ Ph: 7093969457 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003055

★ Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Srinivas Ph: 7032712544 / Blue Trend Matri Monial (P) Ltd. AJH-003055

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు. ఫోన్ : 9182731506 / 9705586313 AJH-002915

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9985921386, 9703618806.

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో
(కమ్మ చౌదరీస్ వారికి)
సి. ప్రభాకర్: 9100404026/9866619191
ప్రొఫైల్స్: డాక్టర్స్ / సాఫ్ట్‌వేర్స్ / బిజినెస్ / గవర్నమెంట్ / సివిల్స్ / B.Tech / M.Tech/ MBA / MCA / MS / ఇండియా & అబ్రాడ్స్ 1వ, 2వ సంబంధాలు కలవు.

వధువు కావలెను

★ కమ్మ USA : 1994 / 5'11" / MS Engg / US Citizen / Only Son / 25 Cr property గల వరుడికి USA లో ఉన్న వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1989 / 6 feet / B.Tech / Own Business / 50 Crs Share Property గల వరుడికి Software (or) Doctor వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1993 / 5'10" / MS Orthopaedics / 25 Cr Share Property గల వరుడికి డాక్టర్స్ (or) సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1995 / 5'10" / M.TECH / Only Son / Builder / 250 Crs Property / Well Settled గల వరుడికి good looking వధువు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1998 / 5'10" / M.Tech / Industries / 400 Crs Property గల వరుడుకి తగిన వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ డైవర్సీ : 1988 / 5'11" / BE IT, MBA / Construction Business / 80 Crs Property గల వరుడుకి 1వ 2వ వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ డైవర్సీ : 1983 / 5'9" / MBA / Business / 30 Crs Property గల వరుడికి 2nd Match వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ USA డాక్టర్ : 1995 / 5'11" / Internal Medicine in USA లో ఉన్న డాక్టర్ వరుడికి డాక్టర్స్ or USA Citizen వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1995 / 5'9" / B.Tech / 70 Lacs Salary / 10 Crs ప్రాపర్టీ గల వరుడికి తగిన Software or Business వధువు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ డాక్టర్ : 1991 / 5'10" / DM Oncology / 200 Crs Share Property / Well Settled Family గల వరుడికి good looking డాక్టర్ (or) సాఫ్ట్‌వేర్ వధువు కావలెను. సంప్ర: 9866619191

వరుడు కావలెను

★ కమ్మ డైవర్సీ : 1986 / 5'5" / DM Endocrinology డాక్టర్ / 30 Crs Property గల వధువుకి డాక్టర్స్ (or) బిజినెస్ వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1995 / 5'6" / MD Dermotology /150 Crs Property గల వధువుకి Business or Super Speciality డాక్టర్స్ కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1998 / 5'7" / MBA / Own Pharma Company / 500 Crs ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'6" / B.Tech / 60 Lakhs Salary / 50 Crs ప్రాపర్టీ గల వధువుకి IIT or IAM నుండి వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ : 1997 / 5'5" / MS Engg. USA / 50 Crs Property గల వధువుకి USA లో Job or Business వరుడు కావలెను. సంప్ర: 9100404026

★ కమ్మ డాక్టర్ : 1997 / 5'7" / MD General Medicine / 20 Cr Share Property గల వధువుకి MD / MS / DM / MCH డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ డాక్టర్ : 1995 / 5'7" / DM Neurology / 5 Cr Share Property గల వధువుకి డాక్టర్ వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1996 / 5'4" / B.Tech / IIT MBA / Job in USA / 10 Cr Property గల వధువుకి USAలో ఉన్న వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ USA : 1993 / 5'3" / MS Engg / H1B Visa / 50 Crs ప్రాపర్టీ గల వధువుకి USAలో ఉన్న good looking వరుడు కావలెను. సంప్ర: 9866619191

★ కమ్మ : 1995 / 5'7" / B.Tech MS / Business Family / 70 Crs Share Property గల వధువుకి Well Settled Family ఇండియా or USAలో ఉన్న వరుడు కావలెను. సంప్ర: 9866619191

గమనిక
ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగినసంబంధాన్ని నిర్ణయించుకోండి.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

■ ఆర్కే

RK



కొత్తపలుకు

రేవంత్ ఒంటరి పోరు!

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంచి రోజులు వస్తున్నట్టున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించడమే ఇందుకు నిదర్శనం. గతంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఎలా వ్యవహరించారో చూశాం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌చార్జిలుగా వ్యవహరించినవారు పార్టీ శ్రేయస్సును పట్టించుకోకుండా స్వప్రయోజనాలనే చూసుకున్నారు. నిన్నటి వరకు ఇన్‌చార్జిగా ఉన్న దీపాదాస్ మున్షీ కూడా ఇందుకు భిన్నం కాదు. తమను సంతృప్తిపరచిన వారికి అనుకూలంగా అధిష్ఠానానికి నివేదికలు పంపేవారు. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇన్‌చార్జిగా ఉండిన గులాంనబీ ఆజాద్‌కు భారీగా ముడుపులు అందేవన్నది బహిరంగ రహస్యం. ఇలాంటి వారి వల్ల బలమైన నాయకులు తెరమరుగయ్యారు. అంతిమంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. ఇంతకాలానికి కాంగ్రెస్ అధిష్ఠానం అసలు సిసలైన గాంధేయవాదాన్ని

> తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియా వేదికగా అతిగా స్పందిస్తే దాని ప్రభావం ప్రభుత్వ నిర్ణయాలపై పడే ప్రమాదం లేకపోలేదు. అదే జరిగితే తెలుగుదేశం పార్టీకే కాదు– రాష్ట్రానికి కూడా కీడు చేసిన వాళ్లవుతారు. రాష్ట్ర హితం కోసం పదిహేనేళ్లపాటు అధికారంలో ఉంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెబుతున్న మాటలకు విలువ లేదా? జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే... అని ఇప్పటికీ అనేక మంది భయపడుతున్నారు. ఇలా భయపడుతున్న వారిలో అధికారులు కూడా ఉన్నారు. అందుకే వారు తమ జాగ్రత్తలు తాము తీసుకుంటున్నారు. జగన్‌రెడ్డి ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ అధికారంలోకి రారన్న నమ్మకాన్ని ప్రజాబాహుళ్యానికి కల్పించాల్సిన బాధ్యత చంద్రబాబు, పవన్ కల్యాణ్ మీదనే కాదు– తెలుగు తమ్ముళ్ల మీద కూడా ఉంది.

నమ్ముకొని ఆచరిస్తున్న మీనాక్షి నటరాజన్‌ను తెలంగాణ ఇన్‌చార్జిగా నియమించింది. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికి కూడా మీనాక్షి వంటి వారు ఉన్నారని నిన్నటి వరకు మనకు తెలియదు. ఆమె గురించి మీడియాలో వచ్చిన కథనాలు ఆశ్చర్యం కలిగించాయి. చోటా మోటా నాయకులు కూడా రైలు ప్రయాణాలను మరచిపోయిన ఈ రోజుల్లో రాష్ట్ర ఇన్‌చార్జిగా నియమితురాలైన తర్వాత తొలిసారిగా ఢిల్లీ నుంచి హైదరాబాద్ రైలులో ప్రయాణించిన మీనాక్షి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఫైవ్ స్టార్ హోటళ్లలో మాత్రమే బస చేయడం తెలిసిన గత ఇన్‌చార్జిలకు భిన్నంగా ఆమె ప్రభుత్వ అతిథి గృహంలో రోజుకు 50 రూపాయలు చెల్లించి బసచేస్తున్నారు. సన్మానాలు, బొకేలు, ఫ్లెక్సీల సంస్కృతి కూడా తన ఒంటికి పడదని ఆమె రాష్ట్ర నాయకుల ముఖం మీదే చెప్పారు. దీంతో శుక్రవారం నాడు గాంధీభవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినా హడావిడి, ఆర్భాటం కనిపించలేదు. ఈ నేపథ్యంలో గాడి తప్పుతున్న కాంగ్రెస్ పార్టీని మీనాక్షి గాడిలో పెట్టగలరన్న నమ్మకం కలుగుతోంది. పార్టీకి ఉపయోగపడేవారు ఎవరు? పార్టీని ఉపయోగించుకొనేవారు ఎవరు? అన్నది అనతి కాలంలోనే ఆమె గుర్తించగలరని ఆశించవచ్చు. నిరాడంబరంగా ఉండటమే కాకుండా పార్టీ శ్రేయస్సు మాత్రమే మీనాక్షికి ముఖ్యమని స్పష్టమవుతున్నందున క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తూ ఆమె అధిష్ఠానానికి నివేదికలు పంపుతారని నమ్మవచ్చు. ప్రస్తుతానికి కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒంటరి పోరు చేస్తున్నారు. పార్టీ నాయకులు తనకు అండగా నిలవడం లేదని రేవంత్‌రెడ్డి తన మనసులోని ఆవేదనను పరోక్షంగా బయటపెట్టారు. మంచి మాటను మైక్‌లో చెప్పాలి, చెడును చెవిలో చెప్పాలి అని గుర్తు చేయడం ద్వారా రాష్ట్ర కాంగ్రెస్‌లో ఏం జరుగుతోందో చెప్పకనే చెప్పారు. ముఖ్యమంత్రిగా తాను అనుకున్నట్టుగా పని చేయలేకపోతున్నానన్న అసంతృప్తి తనకు ఉందని కూడా ఆయన తెలిపారు. గత పదిహేను మాసాలలో ప్రభుత్వం ఎన్నో చేసినా... వాటి గురించి మాట్లాడకుండా లోపాలను ఎత్తిచూపుతున్నారని కూడా రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఈ లోపం ఉంది. అధికారంలో ఉన్నప్పుడు చేసిన వాటి గురించి పార్టీ నాయకులు పెద్దగా ప్రచారం చేసుకోరు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రం ఇందుకు విరుద్ధంగా పార్టీ నాయకులు అందరూ ఆయనను మోశారు. ఫలితంగానే ఆయన రెండో పర్యాయం ముఖ్యమంత్రి అయ్యారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. చట్టాలు చేసింది. ఉపాధి హామీ పథకం, భూ సేకరణ చట్టం, విద్యా హక్కు చట్టాలు యూపీఏ ప్రభుత్వం హయాంలో వచ్చినవే. ఉపాధి హామీ పథకం వల్ల దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయోజనం పొందుతున్నారు. కానీ, కాంగ్రెస్ నాయకులు ఆ పథకం తాము తెచ్చిందే అని ప్రచారం చేసుకోరు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం నాడు గాంధీభవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఏకరువు పెట్టారు. అవన్నీ వింటున్నప్పుడు నిజంగా ఇన్ని నిర్ణయాలు తీసుకున్నారా అని ఆశ్చర్యం వేసింది. అయినా, అనుభవం లేనందున ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి విఫలమవుతున్నారన్న ప్రచారమే పెరిగింది. ఈ ప్రచారమే అంతిమంగా కాంగ్రెస్ పార్టీకి కీడు చేస్తుంది. ఇప్పుడు ప్రలోభాలకు లొంగని మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా వచ్చినందున పరిస్థితిలో మార్పు రావచ్చు.

మీనాక్షి కర్తవ్యం...

తెలంగాణలో మంత్రుల నుంచి కింది స్థాయి కార్యకర్తల వరకు ఎవరు ఏమిటి? ప్రజల్లో ఎవరికి బలముంది? పార్టీకి ఉపయోగపడేది ఎవరు? పార్టీకి గుదిబండలుగా మారుతున్నది ఎవరు? ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డికి స్వేచ్ఛను ఇవ్వడం అవసరమా? లేదా? వంటి విషయాలను మీనాక్షి ముందుగా అధ్యయనం చేయాలి. రాహుల్‌గాంధీకి ఆమె నమ్మకమైన వ్యక్తి కనుక మీనాక్షి ఇచ్చే నివేదికలకు విలువ ఉండవచ్చు. పనిలో పనిగా ప్రభుత్వంపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడానికి నూతన ఇన్‌చార్జి ప్రయత్నించాలి. నిష్పాక్షికంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మార్గదర్శనం చేస్తే పార్టీ పరిస్థితి మెరుగుపడవచ్చు. మంత్రులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పట్టులేదన్న అభిప్రాయం విస్తృతంగా ఉంది. ఈ అభిప్రాయాన్ని పోగొట్టేందుకు ఆమె కృషి చేయాలి. ముఖ్యమంత్రికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పుడే వారు సమర్థులో కాదో స్పష్టమవుతుంది. కొన్ని మంత్రిత్వ శాఖల్లో జోక్యం చేసుకోకూడదని ముఖ్యమంత్రిపై ఆంక్షలు పెట్టడం ఏమిటి? కాంగ్రెస్ అధిష్ఠానం చేసిన అతి పెద్ద తప్పు ఇది. ప్రజల్లో, పార్టీ శాసనసభ్యుల్లో ఎవరికి పరపతి ఉంది? ఎవరిని ఎంత వరకు ప్రోత్సహించాలి? అనే విషయమై మీనాక్షి నటరాజన్ అవగాహన ఏర్పరుచుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం నాడు తన మనసులోని ఆవేదనను బయటపెట్టుకున్నారు. నిజానికి గత కొంత కాలంగా రేవంత్ రెడ్డి సంతోషంగా లేరు. కాళ్లూ చేతులూ కట్టేసి ఈదమన్నట్టుగా తన పరిస్థితి ఉందని ఆయన కొంత మంది వద్ద ఆవేదన కూడా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని నడపడమే కాదు– ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పైన ఉంటుంది. ఇందుకోసం ఆయనకు తగినంత స్వేచ్ఛ ఇచ్చి చూడాలి. మీనాక్షి నటరాజన్ కార్యకర్త స్థాయి నుంచి వచ్చినందున క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి ప్రజాభిప్రాయంతోపాటు కార్యకర్తల అభిప్రాయాలూ తెలుసుకునే కార్యక్రమానికి వెంటనే శ్రీకారం చుట్టాలి. మీనాక్షి మార్గదర్శకంలో రాష్ట్ర కాంగ్రెస్‌కు కాయకల్ప చికిత్స వెంటనే ప్రారంభమవ్వాలి. ఈ ఏడాది చివరి నాటికి ప్రభుత్వ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి కృషి జరగని పక్షంలో ప్రతిపక్షాలు బలపడతాయి. రేవంత్‌రెడ్డి అరమరికలు లేకుండా మీనాక్షి నటరాజన్‌తో చర్చలు జరపాలి. ప్రభుత్వాన్ని మరింత సమర్థంగా నడుపుతూ ప్రజల మన్ననలు చూరగొనడానికి తన వద్ద ఉన్న ప్రణాళికలను ఆమెకు వివరించి, ఆ క్రమంలో తనకు ఏ మేరకు స్వేచ్ఛ అవసరమో చెప్పుకోవాలి. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద ఆమెకు పరపతి, విశ్వసనీయత ఉన్నందున ముఖ్యమంత్రికి ఆమె అండగా నిలబడవచ్చు. అదే జరిగితే ఇటు రేవంత్‌రెడ్డికి, అటు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకురాలి గురించి నాలుగు మంచి మాటలు చెప్పుకొనే అవకాశం ఇంత కాలానికి లభించింది. ఇందుకు పార్టీ అధిష్ఠానాన్ని అభినందించాల్సిందే!

> కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకురాలి గురించి నాలుగు మంచి మాటలు చెప్పుకొనే అవకాశం ఇంత కాలానికి లభించింది. ఇందుకు పార్టీ అధిష్ఠానాన్ని అభినందించాల్సిందే!



'తమ్ముళ్లు'... తొందరొద్దు!

ఇప్పుడు ఆంధ్ర రాజకీయాలకు వద్దాం! రాష్ట్ర శ్రేయస్సు, ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్డీయే కూటమి ఐక్యంగానే ఉంటుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కనీసం మరో పదిహేనేళ్లు అధికారంలో కొనసాగుతామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శాసనసభ సాక్షిగా ప్రకటించారు. దగాపడ్డ ప్రజలకోసం తాము కూటమిగా ఏర్పడ్డామని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా చెప్పారు. రాష్ట్రం హితవు కోరేవారు ఈ ఇరువురి ప్రకటనలను కచ్చితంగా స్వాగతిస్తారు. అయితే, పవన్ కల్యాణ్ చెబుతున్నట్టుగా పదిహేనేళ్లపాటు ఎన్డీయే కూటమి అధికారంలో కొనసాగాలంటే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలి. 2019లో 151 సీట్ల భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి కూడా తాను 30 ఏళ్ల పాటు అధికారంలో కొనసాగుతానని ప్రకటించారు. అయితే, ఆ తర్వాత ఆయన పాలన ఎలా సాగిందో చూశాం. 2024 ఎన్నికల్లో ఆయనను 11 సీట్లకు మాత్రమే పరిమితం చేస్తూ 164 సీట్ల అతి భారీ మెజారిటీతో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి ప్రజలు అధికారం కట్టబెట్టారు. తాము సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగాలని నాయకులు సహజంగానే కోరుకుంటారు. అయితే ఎవరిని ఎంతకాలం అధికారంలో కూర్చోబెట్టాలో నిర్ణయించేది మాత్రం ప్రజలే. ఈ వాస్తవాన్ని కూటమి నాయకులు కూడా గుర్తించాలి. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లు తిరిగేసరికి 11 సీట్లకే ఎందుకు పరిమితం కావలసివచ్చిందో గుర్తించి, అవే తప్పులు చేయకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే కూటమి ప్రభుత్వం పదిహేనేళ్లపాటు అధికారంలో కొనసాగవచ్చు కూడా! అలా కాకుండా జగన్‌రెడ్డి పాలన తరహాలోనే కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు వ్యవహరిస్తే ఐదేళ్ల గడిచేసరికి మూటా ముల్లె సర్దుకోవలసి రావచ్చు కూడా! అదే జరిగితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. తాము పద్ధతిగా ఉండటమే కాకుండా తమ పార్టీల ఎమ్మెల్యేలు కూడా పద్ధతిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఈ ఇరువురు నాయకులపై ఉంది. జగన్‌రెడ్డి పుణ్యమా అని రాష్ట్రంలో పాలెగాళ్ల సంస్కృతి ప్రవేశించింది. అధికార దుర్వినియోగం, కక్ష సాధింపులు పాలకుల దినచర్యలుగా మారిపోయాయి. ఈ అవలక్షణాల వల్ల రాజకీయ నాయకులే కాదు– వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు కూడా ఇబ్బందుల పాలయ్యారు. ఈ కారణంగానే 60 శాతం ప్రజలు సంఘటితమై కూటమికి బ్రహ్మరథం పట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు దాటింది. ఈ ఎనిమిది నెలలలో ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనిస్తున్నారు.

> మీనాక్షి నటరాజన్ కార్యకర్త స్థాయి నుంచి వచ్చినందున క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి ప్రజాభిప్రాయంతోపాటు కార్యకర్తల అభిప్రాయాలూ తెలుసుకునే కార్యక్రమానికి వెంటనే శ్రీకారం చుట్టాలి. మీనాక్షి మార్గదర్శకంలో రాష్ట్ర కాంగ్రెస్‌కు కాయకల్ప చికిత్స వెంటనే ప్రారంభమవ్వాలి. ఈ ఏడాది చివరి నాటికి ప్రభుత్వ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి కృషి జరగని పక్షంలో ప్రతిపక్షాలు బలపడతాయి. రేవంత్‌రెడ్డి అరమరికలు లేకుండా మీనాక్షి నటరాజన్‌తో చర్చలు జరపాలి. ప్రభుత్వాన్ని మరింత సమర్థంగా నడుపుతూ ప్రజల మన్ననలు చూరగొనడానికి తన వద్ద ఉన్న ప్రణాళికలను ఆమెకు వివరించి, ఆ క్రమంలో తనకు ఏ మేరకు స్వేచ్ఛ అవసరమో చెప్పుకోవాలి. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద ఆమెకు పరపతి, విశ్వసనీయత ఉన్నందున ముఖ్యమంత్రికి ఆమె అండగా నిలబడవచ్చు. అదే జరిగితే ఇటు రేవంత్‌రెడ్డికి, అటు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయి.

'సోషల్' రచ్చ...

అధికారం వచ్చిందంటే ప్రజలకు మేలు చేయడానికి కాదు, పగలూ ప్రతీకారాలు తీర్చుకోవడానికి అన్నట్టుగా ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు కలుషితమయ్యాయి. అధికార కూటమి ఎమ్మెల్యేలు కొందరు గత ప్రభుత్వ దురాగతాలను ఆదర్శంగా తీసుకోగా, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తూ ప్రభుత్వం స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోలేని విధంగా ఒత్తిడి తెస్తున్నారు. ముఖ్యమంత్రి ఏం చేయాలో, ఎలా ఉండాలో సోషల్ మీడియా వేదికగా ప్రకటించడమే కాకుండా ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఈ పరిస్థితి లేదు. ప్రభుత్వం అరాచకంగా వ్యవహరించినా సోషల్ మీడియాలో వైసీపీ అభిమానులు నోరు విప్పేవారు కారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపకపోవడం కూడా తప్పిదమే! అయితే ప్రభుత్వంలో జరుగుతున్న వాటికి సంబంధించి లోతుగా అధ్యయనం చేయకుండానే విమర్శలు చేయడం సరైనది కాదు. జగన్‌రెడ్డితో పాటు అధికారంతో విర్రవీగిన వారందరినీ వెంటనే జైల్లో పెట్టాలని తెలుగు తమ్ముళ్లు కోరుకుంటున్నారు. ప్రభుత్వం అంటే రూల్ ఆఫ్ లా పాటించాలన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తున్నారు. జగన్ పాలనలో రూల్ ఆఫ్ లా పాటించడం లేదని, ముందుగా అరెస్టులు చేసి ఆ తర్వాత కేసులు కట్టేవారని గగ్గోలు పెట్టిన వాళ్లు, అప్పుడు బాధితులైన వాళ్లు... ఇప్పుడు జగన్ హయాంలో జరిగిన విధంగా కేసులు పెట్టకుండానే జైళ్లలో పెట్టాలని కోరడం ఏమిటి? జగన్ ఎందుకు ఓడిపోయారో తెలుసుకోకపోతే ఎలా? పోలీసుల ద్వారా అరెస్టు చేయించడం చిటికెలో పనే కావచ్చు. అయితే ఆ తర్వాత సదరు కేసులు న్యాయ సమీక్షలో నిలబడాలి కదా? ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సమయం, సందర్భం కోసం ఎదురుచూస్తున్నారు. ఏకంగా తన సతీమణి భువనేశ్వరినే దారుణంగా అవమానించిన వల్లభనేని వంశీ వంటి వారిపై చర్యలు తీసుకోవడానికి కూడా సందర్భం కోసం వేచిచూశారు. 'అప్పుడు నా భార్యను అవమానించాడు కాబట్టి ఇప్పుడు జైల్లో పెట్టండి' అంటే కుదరదు కదా? అందుకే కొంచెం ఆలస్యమైనా వల్లభనేని వంశీ ప్రస్తుతం జైలుకే పరిమితం అయ్యారు. పోసాని కృష్ణ మురళి విషయంలో కూడా ఇదే జరిగింది. ప్రభుత్వం అన్నాక అనేక సాదకబాధకాలు ఉంటాయి. వాటి గురించి తెలుసుకోకుండా విమర్శలు చేయడం సబబు కాదు. ఏ విషయంలోనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచితూచి నిర్ణయం తీసుకుంటారు. లేడికి లేచిందే పరుగు అన్నట్టుగా... అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు చేశారనుకున్న వారందరినీ కనీస ఆధారాలు సేకరించకుండా జైల్లో పెట్టడం కుదరదు. ఏపీ ఫైబర్ నెట్ సంస్థ చైర్మన్ జీవీ రెడ్డికి, ఆ సంస్థ ఎండీ దినేశ్‌కీ ఏర్పడిన వివాదంపైన కూడా సోషల్ మీడియా వేదికగా తెలుగు తమ్ముళ్లు ముఖ్యమంత్రిపై దుమ్మెత్తి పోశారు. జీవీ రెడ్డి విద్యావంతుడు-మంచివాడే! కానీ కించిత్ ఆవేశపరుడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నా చెల్లుబాటవుతుంది. అధికారంలోకి వచ్చాకే అందరినీ కలుపుకొనివెళ్లాలి. ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ వైశ్య సామాజికవర్గానికి చెందినవారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కులాలకు ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలిసిందే. ఈ కారణంగానే జీవీ రెడ్డికి ఆవేశపడకుండా సర్దుకుపోవలసిందిగా పార్టీ నాయకత్వం సూచించింది. అయితే ముక్కుసూటిగా వ్యవహరించే జీవీ రెడ్డికి ఇది రుచించినట్టు లేదు. దీంతో ఆయన చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీకి కూడా రాజీనామా చేశారు. ఈ పరిణామంపై సోషల్ మీడియాలో రచ్చ జరిగింది. జీవీ రెడ్డి వంటి వారిని వదులుకోకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబుపై తెలుగు తమ్ముళ్లు ఒత్తిడి తెచ్చారు. అంతటితో ఆగకుండా రెండు రోజుల క్రితం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పాలని పోస్టులు పెట్టారు. మొదటికే మోసం వచ్చేలా తెలుగు తమ్ముళ్లు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. జగన్‌రెడ్డి పాలనలో ఎదురైన చేదు అనుభవాలను ఇంత త్వరగా ఎలా మరచిపోయారా అని మరింత ఆశ్చర్యం వేస్తోంది. జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే పరిణామాలు ఎలా ఉంటాయో తెలియదా? తెలుగు తమ్ముళ్ల ఆవేశం చల్లారక ముందే, చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌ను జీవీ రెడ్డి ప్రశంసించడంతో పాటు రాష్ట్రం కోసం 2029లో కూడా చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా ప్రకటించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెబుతున్నట్టుగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం రాష్ట్రానికి, ప్రజలకు అవసరం! తెలుగు తమ్ముళ్లు ఈ వాస్తవాన్ని గుర్తించకుండా అతిగా స్పందిస్తూ అలజడి సృష్టిస్తున్నారు. ప్రభుత్వపరంగా జరుగుతున్న లోపాలతో మంత్రి లోకేశ్‌కు నేరుగా సంబంధం లేకపోయినా ఆయనను కూడా విమర్శిస్తున్నారు.

సొంత శ్రేణులే సమస్యగా మారితే...

వైసీపీ, జనసేన పార్టీలకు కూడా సోషల్ మీడియా బలంగా ఉంది. అయితే ఆ పార్టీల మద్దతుదారులు తమ నాయకులపై ఈగ వాలనివ్వరు. తెలుగుదేశం పార్టీలో మాత్రం ఇందుకు భిన్నమైన ధోరణి కనిపిస్తున్నది. ప్రభుత్వం తప్పు చేస్తే జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారేమోనన్న భయంతో తెలుగు తమ్ముళ్లు అతిగా స్పందిస్తున్నారన్న భావన కూడా ఉంది. కారణం ఏమైనప్పటికీ తెలుగు తమ్ముళ్ల అతి స్పందన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తలపోటుగా మారింది. ఒకవైపు ప్రతిపక్షమైన వైసీపీ దుష్ప్రచారాన్ని ఎదుర్కొంటూ, మరో వైపు సొంత పార్టీ కార్యకర్తల నుంచి కూడా విమర్శలు ఎదుర్కోవలసి రావడం చంద్రబాబుకు ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయి. వాటన్నింటికీ కూడా సోషల్ మీడియా వేదికలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ విషయంలోనే ఇలా ఎందుకు జరుగుతోంది? మిగతా పార్టీల కోసం పని చేస్తున్న సోషల్ మీడియా వర్కర్లు తమ పార్టీలపై ఈగను కూడా వాలనివ్వకుండా ఎందుకు కాపాడుకుంటున్నారు? పొరపాట్లను ఎత్తిచూపడం వేరు, ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టడం వేరు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణ మురళి వంటి వారిపై చర్యలు తీసుకోవడంతో జగన్ అండ్ కో చేస్తున్న దుష్ప్రచారం, పోకడలను గమనిస్తూ కూడా పార్టీకి అండగా నిలబడకుండా గుదిబండగా మారడమేమిటి? ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్న వారంతా నిజంగా తెలుగు తమ్ముళ్లేనా? లేక వారి ముసుగులో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారా? అన్న సందేహం కూడా కలుగుతోంది. స్వల్ప విషయాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అతిగా స్పందిస్తారన్న అపవాదు ఉంది. ఈ నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియా వేదికగా అతిగా స్పందిస్తే దాని ప్రభావం ప్రభుత్వ నిర్ణయాలపై పడే ప్రమాదం లేకపోలేదు. అదే జరిగితే తెలుగుదేశం పార్టీకే కాదు– రాష్ట్రానికి కూడా కీడు చేసిన వాళ్లవుతారు. రాష్ట్ర హితం కోసం పదిహేనేళ్లపాటు అధికారంలో ఉంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెబుతున్న మాటలకు విలువ లేదా? జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే... అని ఇప్పటికీ అనేక మంది భయపడుతున్నారు. ఇలా భయపడుతున్న వారిలో అధికారులు కూడా ఉన్నారు. అందుకే వారు తమ జాగ్రత్తలు తాము తీసుకుంటున్నారు. జగన్‌రెడ్డి ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ అధికారంలోకి రారన్న నమ్మకాన్ని ప్రజాబాహుళ్యానికి కల్పించాల్సిన బాధ్యత చంద్రబాబు, పవన్ కల్యాణ్ మీదనే కాదు– తెలుగు తమ్ముళ్ల మీద కూడా ఉంది. చంద్రబాబు వైఖరి వల్ల జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారన్న భయంతో ఆయనకు పావులుగా ఉపయోగపడుతున్న వాస్తవాన్ని తెలుగు తమ్ముళ్లు మరచిపోతున్నారు.

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ఇలా చేయండి...

జగన్‌రెడ్డి తన ఒంటికి సరిపడని అనేక సూక్తులను, నీతి వాక్యాలను ఇప్పుడు అలవోకగా వల్లెవేస్తున్నారు. రెడ్ బుక్

> జగన్‌రెడ్డితో పాటు అధికారంతో విర్రవీగిన వారందరినీ వెంటనే జైల్లో పెట్టాలని తెలుగు తమ్ముళ్లు కోరుకుంటున్నారు. ప్రభుత్వం అంటే రూల్ ఆఫ్ లా పాటించాలన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తున్నారు. జగన్ పాలనలో రూల్ ఆఫ్ లా పాటించడం లేదని, ముందుగా అరెస్టులు చేసి ఆ తర్వాత కేసులు కట్టేవారని గగ్గోలు పెట్టినవాళ్లు, అప్పుడు బాధితులైనవాళ్లు... ఇప్పుడు జగన్ హయాంలో జరిగిన విధంగా కేసులు పెట్టకుండానే జైళ్లలో పెట్టాలని కోరడం ఏమిటి? జగన్ ఎందుకు ఓడిపోయారో తెలుసుకోకపోతే ఎలా? పోలీసుల ద్వారా అరెస్టు చేయించడం చిటికెలో పనే కావచ్చు. అయితే ఆ తర్వాత సదరు కేసులు న్యాయ సమీక్షలో నిలబడాలి కదా? ఈ కారణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సమయం, సందర్భం కోసం ఎదురుచూస్తున్నారు. ఏకంగా తన సతీమణి భువనేశ్వరినే దారుణంగా అవమానించిన వల్లభనేని వంశీ వంటి వారిపై చర్యలు తీసుకోవడానికి కూడా సందర్భం కోసం వేచిచూశారు.

రాజ్యాంగం, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, రూల్ ఆఫ్ లా వంటి పదాలు జగన్‌రెడ్డి ఒంటికి సరిపడవు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌తో పాటు మరి కొన్ని మీడియా సంస్థలను అసెంబ్లీ సమావేశాలు కవర్ చేయకుండా ఐదేళ్ల పాటు నిషేధించిన జగన్‌రెడ్డి, ఆ సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి నివాసం దరిదాపులకు కూడా రానివ్వలేదు. ఇప్పటికీ తమ పార్టీ ఏర్పాటు చేసే విలేకరుల సమావేశాలకు రానివ్వడం లేదు. అలాంటి జగన్ ఇప్పుడు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిందని విమర్శించడం విడ్డూరంగా ఉంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, రూల్ ఆఫ్ లా వంటి పదాలకు తన పాలనలో తావుండదని రుజువు చేసిన మనిషి ఇప్పుడు అవే సూక్తులు చెబుతున్నారు. ప్రజల జ్ఞాపకశక్తి తక్కువని అంటారు. వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల క్రితం ఏం జరిగిందో ప్రజలు మరచిపోయే ప్రమాదం ఉంది. ఈ కారణంగా తెలుగు తమ్ముళ్లు తమ శక్తియుక్తులను గత దురాగతాలను ప్రజలకు పదేపదే గుర్తు చేయడానికి వినియోగిస్తే మంచిది. రాష్ట్రం మేలు కోసం తాము ఐక్యంగానే ఉంటామని చెబుతున్న పవన్ కల్యాణ్ క్షేత్ర స్థాయిలో కార్యకర్తల మధ్య కూడా సఖ్యత ఏర్పడేలా చర్యలు తీసుకుంటే మంచిది. అదే సమయంలో కూటమి భాగస్వామ్య పక్షాలు తమ పార్టీ శాసనసభ్యులు కట్టు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ దిశగా కృషి చేస్తే జగన్‌రెడ్డి అనే రాజకీయ భూతాన్ని ప్రజలే అధికారానికి దూరంగా కూర్చోబెడతారు.

సమాంతర ప్రత్యామ్నాయమే గెలుపు దారి!

> ప్రత్యామ్నాయ సాహిత్య ధార బహుళత్వానికి, భిన్నత్వానికి, కొత్తచూపుకి, కూర్పుకి, కొత్త రచనా రీతికి, వ్యక్తీకరణలకి బాటలు వేస్తుంది. ఇక్కడ సాధారణ ప్రజల లోంచి వచ్చినవారు రచయితలు, కవులు, గాయకులు అవుతారు. వీరి నాయకత్వంలో కొత్త సాహిత్యభాష ఊపందుకొంటుంది. శిష్ట సాహిత్య కళారంగాలకు ప్రాణవాయువులు అందిస్తుంది. కొత్త పాఠకవర్గాన్ని తయారు చేసుకుంటుంది. ప్రధాన స్రవంతికి సవాలుగా నిలుస్తుంది.



భూస్వామ్యం, పెట్టుబడిదారీ వ్యవస్థలు కలగలసి అధికారం పాలుపంచుకుంటున్న వర్గ సమాజంలో సంపన్న వర్గాల సాహిత్య భాషా సంస్కృతులు ప్రధాన స్రవంతిగా అమలవుతాయి. ప్రజల సాహిత్యం, కళలు ప్రత్యామ్నాయ లేదా సమాంతర పాయగా పిలువబడతాయి. దీనినే 'సమాంతర ప్రత్యామ్నాయం' అందాం.

ఆధునిక కాలంలో సినిమా, నాటకం, నవల, వచన కవిత, ఫోటోగ్రఫీ, చిత్రకళ ప్రధాన స్రవంతిగా ప్రచారం పొందుతున్నాయి. సినిమాల్లో ఉన్నత శిష్ట చరిత్రలో భాగంగా పౌరాణికాన్ని ఇతివృత్తంగా గ్రహిస్తారు. ప్రత్యామ్నాయ రంగం నుండి కొన్ని పాటలను, కొందరు ప్రజావీరుల చరిత్రలను కేవలం లాభాల కోసం మాత్రమే తీసుకుంటారు. ప్రత్యామ్నాయ రంగంలో వినపడే, కనపడే భాష సినిమాల్లో విలన్లకు, జోకర్లకు మాత్రమే వాడబడుతుంది. ప్రాచీన కాలంలో వివిధ పోరాటాలలో అమరులైన ప్రజావీరుల చరిత్ర అనామకం అయిపోతుంది. ఆ ప్రజావీరులపై ప్రజలు పాడుకునే సాహిత్యం గిరిజనమై, జానపదమై అంటరాకుండా మూలల్లోకి తోసివేయబడుతుంది. ఈ దేశంలో వేలాది కులాలు, వారి దైవాలు, దేవతలు, కొలుపుల వంటివి అవమానింపబడతాయి. ఈ ధోరణిని ఆధునిక/ ప్రగతిశీల వ్యక్తులు, వేదికలు సైతం నిరాఘటంగా కొనసాగిస్తాయి. కొన్ని వేదికలు తమకు అర్థమైన, తమ పాత్ర ఉన్న రచనలకు, తమ వారిగా ముద్ర వేసుకున్న రచయితలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తాయి. ఈ కారణం చేతనే ఈ రచనలు ప్రధాన స్రవంతిలోకి వచ్చి నిలుస్తాయి తప్ప వాటి రచనా శక్తిని బట్టి కాదు.

ఈ నేపథ్యంలో ఆయా కుల వర్గాల నుండి వచ్చిన చాలామంది రచయితలు తమ గురించి తాము, తమ వర్గాల గురించి తాము అనివార్యంగా రాసుకున్నారు. ఈ సజీవ ఇతివృత్తాలు తెలుగు సాహిత్యానికి పెట్టని సొమ్ములయ్యాయి. ఆధునిక సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి. ఈ సాహిత్యం లేకపోతే, ఈ రచయితలు రాయకపోతే తెలుగు సాహిత్యం పక్షవాతంతో చచ్చుపడిన శరీరంలా ఉండేది.

వివిధ భాషలలోకి తర్జుమా చేయవలసిన గొప్ప రచనలు ప్రత్యామ్నాయ సాహిత్యంలో అనేకం వున్నాయి. ఈ సాహిత్యానికి కౌంటర్‌గా శిష్ట రచయితలు భావోద్వేగ ఆరాటాలను, జ్ఞాపకాలను గ్లామరైజ్ చేస్తూ తాము ఇలాగే రాస్తున్నామనే భ్రమల్లో ఉన్నారు. కాని వాస్తవికంగా, చీమునెత్తురోడే ప్రత్యామ్నాయ సాహిత్యంతో అవి పోటీపడవు. ప్రత్యామ్నాయ రంగాన్ని ప్రజలు ప్రేమిస్తారు. కాని ప్రధాన స్రవంతి నిరాకరిస్తుంది.

ఇంతవరకు గుర్తింపబడని మనుషులు, సమూహాలు, బృందాలు... అనేక సామాజిక కోణాలు వాస్తవికతలు ఒక్కొక్కటి వెలుగులోకి రావాల్సిందే. సామాజిక సాంస్కృతిక పోరాటాలు, వాటి శక్తి యుక్తులు మట్టి చేతుల్లో దివిటీలై వెలగాల్సిందే. ఆ గాయాల హస్తాలు సమస్త రంగాలలో మార్పు కోసం ఎజెండా లిఖించాల్సిందే. అనాదిగా కొనసాగుతున్న ఈ ప్రక్రియ మరింత అర్థవంతంగా కొనసాగాల్సి ఉంది. వర్తమాన ప్రజల చరిత్రలను గుర్తించని, పఠించని యాంత్రిక నినాదప్రాయ వర్ణింపులు దండగ. వీరికన్నా శ్రమ బతుకుల్ని సాహిత్య సెర్చ్‌లైట్లుగా మార్చేవారే అవసరం. వీళ్ళు గతం నుండి నేర్చుకుంటారు. వర్తమానంలో చెమట చుక్కల్నీ, గాయాల సలుపుల్నీ గుర్తిస్తారు. ఏ మార్పులేని గత కీర్తనల వల్ల సాధించేది తక్కువ. ఈ పరిస్థితి మారాలి. ప్రత్యామ్నాయ ఆలోచనలు వికసించాలి. అనేక పూలు పూయాలి, భావజీవ వైవిధ్యత పెరగాలి. బ్యాండుమేళం నొక్కులు యాంత్రిక శబ్దాన్నే పాడతాయి. వెయ్యేళ్ల సాహిత్యంలో అధిక శాతం అలాంటిదే.

ప్రత్యామ్నాయ సాహిత్య ధార బహుళత్వానికి, భిన్నత్వానికి, కొత్తచూపుకి, కూర్పుకి, ఖాళీల పూరింపుకి, కొత్త రచనా రీతికి, వ్యక్తీకరణలకి బాటలు వేస్తుంది. ఇక్కడ సాధారణ ప్రజలలోంచి వచ్చినవారు రచయితలు, కవులు, గాయకులు అవుతారు. వీరి నాయకత్వంలో కొత్త సాహిత్యభాష ఊపందుకొంటుంది. శిష్ట సాహిత్య కళారంగాలకు ప్రాణవాయువులు అందిస్తుంది. కొత్త పాఠకవర్గాన్ని తయారు చేసుకుంటుంది. ప్రధాన స్రవంతికి సవాలుగా నిలుస్తుంది. కాబట్టి బలీయ సాహిత్య సాంస్కృతిక వ్యవస్థ దీనిని వీలైనంత పక్కన పెడుతుంది. ఐతే ఈ మధ్య ప్రత్యామ్నాయ రచయితలు గతంలో లాగా రచనలు చేసి ఊరుకోవడం లేదు. తమ గురించి తాము పట్టించుకుంటున్నారు.

అజ్ఞాత అనామక కులవర్గాల నుండి ఈ రచయితలు సొంత శక్తితో, సృజనాత్మక బలంతో ప్రతిభా సంపన్నతలతో తమని విస్మరించలేని పరిస్థితి కల్పిస్తున్నారు. నాయకత్వాలకు, ఆధిపత్యాలకు పరిమితమైన శిష్ట రచయితలు విఫలమైన చోట ఈ రచయితలు తమ అస్తిత్వాలకు లిఖిత మౌఖిక సాహిత్య కళా రంగంలో చలన శీల స్థానం కల్పించడంలో విజయం సాధిస్తున్నారు. ఈ సాహిత్యాన్ని కొందరు అభ్యుదయ మేధావులు కొన్ని పేర్లు పెట్టి ప్రత్యర్థి సాహిత్యంగా భావిస్తున్నారు. శిష్టులు ఒక విధంగా ప్రజల సాహిత్య కళా సంస్కృతులను పరాయీకరిస్తే, ఈ అభ్యుదయవాదులు మరోవిధంగా పరాయీకరిస్తున్నారు. ప్రత్యామ్నాయ రచయితలు ఈ ఉచ్చుల్లో పడవద్దు. ప్రధాన స్రవంతి పన్నాగాలలో చిక్కుపడిపోవద్దు. తమతమ వ్యక్తిత్వాలను, అస్తిత్వాలను కాపాడుకోవాలి.



■ జయధీర్ తిరుమలరావు

(నేడు హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉ. 10 గం.లకు ప్రత్యామ్నాయ సాహిత్య భాషా సంస్కృతులపై సదస్సు)

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.4 కనిష్ఠం 21.6

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:28
(ఆదివారం సాయంత్రం)
సహర్: 5:11 (సోమవారం ఉదయం)



రూ.9.37 లక్షలు

- టీజీ 07పి 9999 నంబర్‌కు వేలంలో వచ్చిన ఆదాయం
- ఫ్యాన్సీ నంబర్ల వేలంలో రవాణాశాఖకు రూ.37లక్షల ఆదాయం

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా రవాణాశాఖకు ఒక్క రోజులో భారీగా ఆదాయం సమకూరింది. రంగారెడ్డి జిల్లా మణికొండలోని రవాణాశాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా ఒక్కరోజులో రూ. 37 లక్షల ఆదాయం సమకూరింది. టీజీ 07 పీ 9999 నంబర్‌కు అత్యధికంగా రూ.9.37 లక్షలు, టీజీ 07 పీ 0009 నంబర్‌కు రూ.7.50 లక్షల ధర పలికింది.

గ్రేటర్‌లో 139 మంది శానిటరీ జవాన్ల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన జీహెచ్‌ఎంసీ కమిషనర్

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ పరిధిలోని 30 సర్కిళ్లకు సంబంధించిన 139 మంది శానిటరీ జవాన్లను బదిలీ చేస్తూ కమిషనర్ ఇలంబరిది శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం 269 మంది శానిటరీ జవాన్లు పనిచేస్తుండగా అందులో 5 సంవత్సరాలు పైబడి ఒకే సర్కిల్‌లో పనిచేస్తున్న 139 మంది శానిటరీ జవాన్లను వారి అభ్యర్థన మేరకు సమీప సర్కిళ్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

గ్రేటర్ శివారు సర్కిళ్లలో కొంతమంది ఇంజనీర్లు అడ్డదారిలో విద్యుత్ కనెక్షన్లు జారీ చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రస్తుతమున్న ఫీడర్లపై ఓవర్‌లోడ్ వేసి మరీ కనెక్షన్లు జారీచేస్తున్నారు. ఆ తర్వాత ఓవర్‌లోడ్ పేరుతో డిస్కం నిధులతో కొత్తలైన్లు, ఫీడర్ల విభజన పనులు చేపడుతున్నారు. ఫలితంగా డిస్కం ఆదాయానికి గండికొడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు.


సంగారెడ్డి సర్కిల్‌లో కొత్త ఫీడర్ల కోసం వేస్తున్న స్తంభాలు

అడ్డదారిలో కనెక్షన్లు

శివారు సర్కిళ్లలో నిబంధనలు జాన్తానై..

- క్షేత్రస్థాయి ఇంజనీర్ల ఇష్టారాజ్యం
- భారీగా డిస్కం ఆదాయానికి గండి
- పాత ఫీడర్ల నుంచి ముందుగా కొత్త కనెక్షన్లు
- ఆ తర్వాత డిస్కం నిధులతో ప్రత్యేక విద్యుత్‌లైన్లు
- హెచ్‌టీ కనెక్షన్ల జారీలో అక్రమాలు

హైదరాబాద్ సిటీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ జోన్ శివారు సర్కిళ్లలో గతేడాది వేసవిలో తలెత్తిన విద్యుత్ ఫీడర్లపై ఓవర్‌లోడ్ సమస్యలు ఈ ఏడాది తలెత్తకుండా దక్షిణ డిస్కం చర్యలు చేపట్టింది. కొత్తఫీడర్ల ఏర్పాటుతో పాటు ఫీడర్ల విభజనకు రూ.కోట్లలో ప్రత్యేక నిధులు కేటాయించింది. దీనిని కొంతమంది అధికారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. డిస్కం చేపట్టే అభివృద్ధి పనులను ప్రైవేట్ కాంట్రాక్టర్లతో కలిసి తమకు ఆదాయ మార్గాలుగా మలుచుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలను పక్కన పెడుతూ కొంతమంది డీఈ స్థాయి అధికారులు హెచ్‌టీ కేటగిరిలో తాత్కాలికంగా ఇవ్వాల్సిన కనెక్షన్లు ఇండస్ట్రియల్ కేటగిరీలో ఇచ్చి పరిశ్రమల నిర్వాహకుల నుంచి లక్షల్లో డబ్బులు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి.

అధికారుల చేతివాటం..

క్షేత్రస్థాయిలో విద్యుత్‌లైన్లపై లోడ్ అధికంగా ఉంటే పరిశ్రమ నిర్వాహకులకు సమీపంలోని సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యేక లైన్ వేసుకోవాలని సూచిస్తారు. ఈ పనులకు ఎస్టిమేషన్ వేసి ఆ మొత్తంలో 10 శాతం డిస్కం చెల్లించి మిగతా పనికి ఓ కాంట్రాక్టర్‌తో చేయించుకోవాలని చెబుతారు.

ఇక్కడే కొంతమంది అధికారులు చతురతను ప్రదర్శిస్తున్నారు. ప్రైవేట్ కాంట్రాక్టర్, పరిశ్రమల నిర్వాహకులతో మాట్లాడి ప్రత్యేక లైన్ వేసుకుంటే ఇన్ని లక్షల ఖర్చు అవుతుందంటూ అందులో సగం ఇస్తే ఆ పనులు చేయిస్తామంటూ అధికారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు.

వర్క్ అలాట్‌మెంట్ కాకుండానే పనులు

సంగారెడ్డి సర్కిల్‌లో ఓ డివిజన్‌లో రిజిస్టర్ డాక్యుమెంట్లు సరిగా లేని ఓ చిన్నతరహా పరిశ్రమకు ముందుగా ఉన్న ఫీడర్ నుంచి అధికారులు కనెక్షన్ జారీ చేశారు. ఆ తర్వాత డిస్కం నిధులతో ఫీడర్ల విభజన పేరుతో ప్రత్యేక ఫీడర్ వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ పనులకు కూడా టెండర్ పూర్తికాకుండా, వర్క్ అలాట్‌మెంట్ కాకుండా ఓ అధికారి అండతో కాంట్రాక్టర్ పనులు కూడా మొదలుపెట్టాడనే ఆరోపణలున్నాయి. అసలు టెండరు పూర్తికాకుండా పనులు ఎలా చేపట్టారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో హెచ్‌టీ కనెక్షన్ల జారీలో జరుగుతున్న అక్రమాలపై కొంతమంది దక్షిణ డిస్కం ప్రధానకార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. శివారు సర్కిళ్లలో క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశముంటుందని పలు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

యూనిఫాం సివిల్ కోడ్‌తో దేశం బలహీనం


- భారతీయ సాంస్కృతిక వారసత్వంలో ఉర్దూ అంతర్భాగం
- ముస్లింలపై వివక్ష చూపుతున్న బీజేపీ సర్కార్
- మజ్లిస్ 67వ వార్షికోత్సవంలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్,మార్చి 1 (ఆంధ్రజ్యోతి): యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ) పర్యవసానం దేశాన్ని బలహీనపరుస్తుందని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఉర్దూ భాష కేవలం ముస్లిం మతానికి సంబంధించిన ప్రత్యేక భాష కాదని, భారత సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని ఆయన పేర్కొన్నారు. ఆలిండియా మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్ (మజ్లిస్) పార్టీ 67వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం దారుల్‌సలాం మైదానంలో ఏర్పాటైన భారీ బహిరంగసభలో అసదుద్దీన్ ఒవైసీ ప్రసంగిస్తూ బీజేపీ మతభావజాలాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఆ భావజాలాన్ని అనుసరించిన వారెవ్వరూ భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల పట్ల వివక్ష, ద్వేష భావంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తీసుకువస్తోందని ఆరోపించారు. మసీదులు, పుణ్యక్షేత్రాలను దెబ్బతీసే ఉద్దేశంతో కేంద్రం ప్రార్థనా స్థలాల చట్టాన్ని దుర్వినియోగం చేస్తోందని అన్నారు. వివాదాస్పద ప్రదేశాలలో వక్ఫ్ ఆస్తులను సర్వే చేయడానికి జిల్లా కలెక్టర్‌కు అధికారం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బీహార్ అసెంబ్లీ, జీహెచ్‌ఎంసీ, మహారాష్ట్ర బల్దియా ఎన్నికల్లోనూ మజ్లిస్ సత్తా చాటుతుందని స్పష్టం చేశారు. అంతకుముందు ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ త్యాగాల పునాదులపై నిర్మించిన ఎంఐఎం పార్టీ ప్రజల కలలను సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. వెనుకబడిన ముస్లింలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల కోసం మజ్లిస్ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రీ, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యేలు అహ్మద్ బిన్ అబ్దుల్ బలాలా, కౌసర్ మొయినుద్దీన్, మీర్ జుల్ఫీకర్ అలీ, మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి రంజాన్ సందడి

- కనిపించిన నెలవంక..
- ఉపవాసం ప్రారంభ సూచికగా మసీదుల్లో మోగిన సైరన్లు


రంగుల దీపాలతో మక్కా మసీద్

చార్మినార్ మార్చి 1 (ఆంధ్రజ్యోతి): శనివారం నెలవంక దర్శనమివ్వడంతో నగరంలో ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీక్షలకు సిద్ధం కావాలంటూ ప్రారంభ సూచికగా మసీదుల్లో సైరన్లు మోగించారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి నుంచి తరావీ నమాజ్‌లు ప్రారంభమయ్యాయి. నగరంలోని మసీదులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబయ్యాయి.

మోగిన సైరన్

శనివారం సాయంత్రం ఇషా నమాజ్ అనంతరం ఆకాశంలో నెలవంక కనిపించడంలో ఉపవాసదీక్షల ప్రారంభ సూచనగా మసీదులలో సైరన్లు మోగాయి. దీంతో రంజాన్ ముబారక్ అంటూ చిన్నలు, పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నెల పొడుపుతో ప్రారంభమయ్యే ఈ ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ముస్లింలు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో పాతబస్తీతో పాటు నగరంలోని మటన్ షాపుల్లో రద్దీ పెరిగింది. కూరగాయల మార్కెట్‌లు, కిరాణాషాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఉపవాసాల్లో మొదటిరోజు ఆదివారం ఉదయాన్నే సహరీ చేయాల్సి ఉండటంతో ముందస్తుగా కొనుగోళ్లు చేశారు.

పెరిగిన మటన్, హలీం ధరలు

మదీన/ అఫ్జల్‌గంజ్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రమదాన్ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చే వంటకం హలీం. ఈసారి బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ కారణంగా మటన్, హలీం ధరలూ పెరిగాయి. బర్డ్‌ఫ్లూ వదంతుల నేపథ్యంలో నాన్‌వెజ్ ప్రియులు మటన్ వైపు మొగ్గడంతో క్రమంగా ధరలు పెరిగాయని, ఫలితంగా హలీం ధరలను సైతం పెంచక తప్పడం లేదని తయారీదారులు అంటున్నారు. గతేడాది పేరున్న హోటళ్లు విక్రయించే నాణ్యత గల హలీం రూ.220 నుంచి రూ.280 వరకు ఉండేది. అది ఈసారి రూ.300 వరకు పెరిగింది. గత ఏడాదికంటే స్వల్పంగా హలీం ధర పెరగవచ్చని పిస్తా హౌజ్ నిర్వాహకుడు మాజిద్ తెలిపారు. మటన్ ధరలు పెరిగినంత మాత్రాన హలీం తయారీ నాణ్యతలో రాజీపడబోమని ఆయన పేర్కొన్నారు.





రూ. 9.64లక్షలు గాయబ్

- వ్యాపారి నెత్తిన సైబర్ కేటుగాళ్ల శఠగోపం
- షేర్‌ఖాన్‌లో పెట్టుబడులు పెడితే లాభాలంటూ బురిడీ

హైదరాబాద్ సిటీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి): షేర్‌ఖాన్ యాప్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించిన సైబర్ క్రిమినల్స్ నగరానికి చెందిన వ్యాపారి నుంచి రూ.9.64 లక్షలు కొల్లగొట్టారు. మోసపోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన వ్యాపారికి గుర్తుతెలియని నంబర్ నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. షేర్‌ఖాన్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తాము చూపించిన విధంగా పెట్టుబడులు పెడితే ఊహించని లాభాలు వస్తాయని ఆ మెసేజ్‌లోని సారాంశం. దాంతో బాధితుడు అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసి వివరాలు నమోదు చేయగానే ఒక వ్యక్తి లైన్‌లోకి వచ్చాడు. మిమ్మల్ని ఒక గ్రూపులో యాడ్ చేస్తున్నామని చెప్పాడు. పెట్టుబడులు, డిపాజిట్స్ చేస్తే అధిక లాభాలు వస్తాయని సలహా ఇచ్చాడు. దాంతో బాధితుడు అలాగే చేశాడు. మొదట్లో లాభాలు వచ్చినట్లు చూపించారు. ఆ తర్వాత విడతలవారీగా రూ.9.64లక్షలు పెట్టాడు. అయితే, సైబర్ క్రిమినల్స్ అతని విత్‌డ్రా ఆప్షన్‌ను క్లోజ్ చేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో అనుమానించి సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

రేపటినుంచి ఐటీ కారిడార్‌లో

గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు


హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లో 216 డబ్ల్యూ, 216 జీ రూట్లలో గ్రీన్ మెట్రో లగ్జరీ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను సోమవారం నుంచి గ్రేటర్ ఆర్టీసీ అందుబాటులోకి తీసుకురానుంది. నాలుగు బస్సులను 216 డబ్ల్యూ రూట్‌లో లింగంపల్లి నుంచి మెహిదీపట్నం వరకు నల్లగండ్ల, గోపన్‌పల్లి, విప్రో, ఖాజాగూడ ఎక్స్‌రోడ్, దర్గా మీదుగా నడుపనున్నారు. మరో 2 బస్సులను 216జీ రూట్‌లో లింగంపల్లి నుంచి లక్ష్మీ జీఏఆర్‌కు నలగండ్ల, గోపన్‌పల్లి, వైల్‌స్టోర్, విప్రో మీదుగా నడపనున్నారు.

గ్రూపు-2 పోస్టులు 3 వేలకు పెంచండి

8

హోలీకి నాలుగు ప్రత్యేక రైళ్లు


6



అమీన్‌పూర్ పెద్దచెరువులో

జేఏసీ పేరిట దందా


- హైడ్రాకు ఫిర్యాదు చేసిన బాధితులు
- వసూళ్లకు పాల్పడితే చర్యలు : కమిషనర్ హెచ్చరిక



డబ్బులు తీసుకున్న తర్వాత ఇచ్చిన రశీదు

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎఫ్‌టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరిట అమీన్‌పూర్ పెద్ద చెరువులో జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల-జేఏసీ తరఫున కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నట్టు రసీదులు, వాట్సాప్ సందేశాలను పలువురు శనివారం హైడ్రా కమిషనర్‌ను కలిసి చూపించారు. ముంపు బాధితుల జేఏసీలో సభ్యులు కావాలంటే రూ.1000 చెల్లించాలని, తర్వాత గజానికి రూ.500 చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖల్లో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. అమీన్‌పూర్ పెద్దచెరువు ముంపు బాధితుల జేఏసీ ఛైర్మన్‌గా పరిచయం చేసుకుంటూ ఏకంగా రసీదు పుస్తకాన్ని ప్రచురించి (నండూరి) సత్యనారాయణ పేరుతో ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. దందాలకు పాల్పడుతున్న వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు సూచించారు. అలాగే హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పనిలేదన్నారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని, ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలల భాగస్వామ్యంతో కమిటీని వేసి ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తామని, అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు.





తెలుగు వైభవం చాటేలా..

కార్వాన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో దేవాలయాలు, చారిత్రక ప్రదేశాల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గోల్కొండ కోటలో డ్యాన్స్ ఫెస్టివల్ జరిగింది. భరతనాట్యం, కూచిపూడి, భారతీయ నృత్యం, సంగీతం తదితర అంశాలతో ప్రదర్శించిన నృత్యరూపకం ఆహూతులను ఆకట్టుకుంది.

ప్రదర్శనలో ఏర్పాటు చేసిన మిస్సైల్



అమ్ములపొదిలో మరిన్ని అస్త్రాలు

- డీఆర్‌డీఏ 'విజ్ఞాన్ వైభవ్ 2025' ప్రదర్శన
- అబ్బురపరుస్తున్న రక్షణ రంగ పరికరాలు
- విద్యార్థులు, సందర్శకులను మైమరపిస్తున్న ఎగ్జిబిషన్
- నేటితో ముగింపు

6



వైద్యులను ఏఐ భర్తీ చేయలేదు

డాక్టర్ నాగేశ్వరరెడ్డి

8

ఏడుపాయల జాతరలో విషాదం

ఇద్దరు హైదరాబాదీల మృతి

టెన్త్ పరీక్షల నిర్వహణకు

ఏర్పాట్లు చేయాలి


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో విద్య, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్‌శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పరీక్షల్లో 77,701మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ఒక్కో కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్‌లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ వెంకటాచారి, డీఈఓ రోహిణి, డీఎంహెచ్‌ఓ వెంకటి, అదనపు డీసీపీ రవీందర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ ప్రార్థన, డిప్యూటీ ఆర్‌ఎం భీమ్‌రెడ్డి, పర్యవేక్షకులు జహీరొద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల పఠనాశక్తిపై దృష్టి సారించాలి

విద్యార్థుల పఠన, గ్రహణశక్తిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో డిప్యూటీ ఈఓలు, డిప్యూటీ ఐఓఎస్‌లు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఎంఎన్‌ఓలు, ఈఈ, ఏఈఈలతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ఎఫ్‌ఎల్‌ఎన్, ఎస్ఎస్‌సీ ఫలితాలు, యూడీఐఎస్‌ఈ కార్యక్రమాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిప్యూటీ ఐఓఎస్‌లు, ఎంఎన్‌ఓలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, రెగ్యులర్ సందర్శనలో భాగంగా పఠన గ్రహణానికి సంబంధించిన వీడియోలను పోస్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు.

హోలీకి నాలుగు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ సిటీ, మార్చి1 (ఆంధ్రజ్యోతి): హోలీ పండుగ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం కాచిగూడ-మదర్ మధ్య 4 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 11, 16వ తేదీల్లో రాత్రి 11.30 గంటలకు కాచిగూడ నుంచి మదర్‌కు (07701), తిరుగు ప్రయాణంలో 13, 18వ తేదీల్లో సాయంత్రం 4.05 గంటలకు (07702) రైళ్లు బయల్దేరుతాయని సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు. ఈ రైళ్లు మల్కాజిగిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ముద్కేడ్, నాందేడ్, పూర్ణ, బస్మత్, హింగోలి, వాసిం, అకోలా, షెగాన్, మల్కాపూర్, అజ్మీర్ స్టేషన్లలో ఆగుతాయని సీపీఆర్‌ఓ వెల్లడించారు.

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC యాదగిరి - సంతోష్‌నగర్
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరాములు 70 - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

తారకరామ 70 - కాచిగూడ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి | వైజయంతి 70 - నాచారం
తాక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ | పుష్ప కాంప్లెక్స్ - కాటెదాన్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల | విజేత 70ఎంఎం - బోరబండ | మరియు
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ | VLS శ్రీదేవి - చిలకలగూడ | మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



మీ అభిమాన థియేటర్లలో
GEETHA FILM DISTRIBUTORS



ఇప్పుడు థియేటర్లలో

తెలుగులో

PVR	Forum Mall : 1.55 & 10.35 pm | Inorbit Mall : 8.05 & 10.25 pm | Central Mall : 5.25 pm | L& T Metro Mall : 1.40 & 7.50 pm | Icon Hitech Mall : 2.25 pm | Irrum Manzil Mall : 4.35 & 10.30 pm | RK Mall : 4.50 pm | Moosaram Bagh : 1.30 & 4.20 pm | Atrium Mall : 1.25 pm |
INOX	GVK Theatre : 1.40 pm | GSM Mall : 1.45 pm |
cinépolis	Lulu Mall : 2.10 & 10.05 pm | CCPL Mall : 2.15 & 10.40 pm DSL Mall : 2.00 & 8.10 pm | Sudha Mall : 5.20 & 8.15 pm
PRASADS	NTR Garden : 5.45 pm
MIRAJ CINEMAS	Shalini Shivani : 11.00 pm
GPR MULTIPLEX	1.45 & 10.45 pm.
	and other cinemas.

தமிழில்

PVR	Forum Mall : 4.45 pm | Preston Prime : 1.50 pm
PRASADS	NTR Garden : 10.45 pm
INOX	GSM Mall : 8.00 pm

हिन्दी में

cinépolis	Sudha Mall : 7.50 pm
INOX	MP Mall : 1.30 pm.

విజయవంతమైన 48వ రోజు



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 6.15pm
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 2.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.30pm | జి.వి.కె మాల్ - బంజారాహిల్స్ 8.00pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 5.45pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.10pm | జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.45pm | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 8.00pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
గలేరియా - పంజాగుట్ట 1.30pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.30pm | టివోలి - సికింద్రాబాద్ 4.50pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00am | టి.ఎస్.ఆర్ - కొంపల్లి 5.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 2.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 2.20pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
| | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00am

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | మరియు
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | మీ అభిమాన థియేటర్లలో
శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | V.R.KOLLI

SUPER HIT నేడే చూడండి




సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.15pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 2.00pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

ఎస్2 - వరంగల్ | ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | AD తిరుమల 70 - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | రంగ 70 ఎ/సి - కోదాడ
శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | NTR CINEMAS

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | గలేరియా - పంజాగుట్ట | ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జె.పి.సినిమాస్ - చందానగర్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జిఎస్ఎమ్ - మదీనగూడ
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్

ఎస్2 - వరంగల్ | లక్ష్మి టాకీస్ - దోర్నకల్ | వెంకటేశ్వర 70 - కొల్లాపూర్ | లక్ష్మి టాకీస్ - లింగాలఘన్‌పూర్
శ్రీనివాస - కరీంనగర్ | లక్ష్మి టాకీస్ - లింగాపురం | జగదాంబ 70 - వెంకటాపురం | రాణా ప్రతాప్ 70 - నాగిరెడ్డిపేట
లక్ష్మీనరసింహ - ఏటూరునాగారం | కృష్ణా టాకీస్ - నందిపేట్ | భువనేశ్వరి 70 - ఐజా | రాంచీచా 70 - కారేపల్లి
సాయిరాం - పోచంపల్లి | శ్రీనివాస 70 - కద్దాల్ | తిరుమల టాకీస్ - గజ్వేల్ | మరియు
లక్ష్మి టాకీస్ - మాల్ | వెంకటేశ్వర 70 - తూప్రాన్ | శ్రీదేవి 70 - కొత్తకోట | మీ అభిమాన థియేటర్లలో

SHER FILMS THRO SRI LAKSHMI GAYATRI FILMS 9115995456/9391176659

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | గలేరియా - పంజాగుట్ట | ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జె.పి.సినిమాస్ - చందానగర్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జిఎస్ఎమ్ - మదీనగూడ
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్

ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | భవాని 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | రమణ 70 - నాగర్‌కర్నూల్
శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | రంగ 70ఎంఎం - వనపర్తి | వెంకటరమణ 70 - జడ్చర్ల

SKML MOTION PICTURES THRO GANESH BHARI 9296509333/9299992713 మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.20am | టీఎస్ఆర్ మాల్ - కొంపల్లి 2.35pm
గలేరియా - పంజాగుట్ట 7.00pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00am | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35pm
పివిఆర్ - ముసారాంబాగ్ 10.40am | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00pm
జీఎస్ఎమ్ - మదీనగూడ 11.30am | టివోలి - సికింద్రాబాద్ 11.45am
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30pm
| జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

ఎస్2 - వరంగల్ 5.05pm | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల 70ఎంఎం - గజ్వేల్

CINETERIA MEDIA 8106031927/8341689555



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am
మెట్రో 70 - బహదూర్‌పుర 2.30,6.30,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.30am | ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.00pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.00pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.20pm
టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 12.00pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm

ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | మిరాజ్ సినిమాస్ - రాయచూర్

ఈనెల 5,6 రెండు రోజులు మాత్రమే



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



వెంకటసాయి 70ఎంఎం - కీసర | శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | గలేరియా - పంజాగుట్ట | ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జె.పి.సినిమాస్ - చందానగర్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జిఎస్ఎమ్ - మదీనగూడ
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్

ఎస్2 - వరంగల్ | లక్ష్మి టాకీస్ - దోర్నకల్ | వెంకటేశ్వర 70 - కొల్లాపూర్ | లక్ష్మి టాకీస్ - లింగాలఘన్‌పూర్
శ్రీనివాస - కరీంనగర్ | లక్ష్మి టాకీస్ - లింగాపురం | జగదాంబ 70 - వెంకటాపురం | రాణా ప్రతాప్ 70 - నాగిరెడ్డిపేట
లక్ష్మీనరసింహ - ఏటూరునాగారం | కృష్ణా టాకీస్ - నందిపేట్ | భువనేశ్వరి 70 - ఐజా | రాంచీచా 70 - కారేపల్లి
సాయిరాం - పోచంపల్లి | శ్రీనివాస 70 - కద్దాల్ | తిరుమల టాకీస్ - గజ్వేల్ | మరియు
లక్ష్మి టాకీస్ - మాల్ | వెంకటేశ్వర 70 - తూప్రాన్ | శ్రీదేవి 70 - కొత్తకోట | మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి 70 - సంతోష్ నగర్ 11.00,2.00 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,5.20,8.10,10.55 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.35,4.40,7.45,10.50 | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.20,4.05,7.25,10.20 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,1.15,4.20,7.25,10.30 | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50 | సినీటౌన్ - మియాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20,1.25,4.30,7.35,10.40 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.45,1.50,4.55,8.00,11.05 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.15,4.20,7.25,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20 | సుధా - శాలిబండ 10.30,1.35,4.40,7.45,10.50 | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.00,7.30,10.00
గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,4.10,7.15,10.20 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.40 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,12.30,2.00,6.30,7.30,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.15,4.20,7.25,10.30 | టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.15,1.50,4.25,7.30, 8.00,10.35,11.15 | స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,8.00,10.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.35,4.40,7.45,10.50 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.10,4.10,7.20,10.25 | టివోలి - సికింద్రాబాద్ 10.30,1.30,4.30,7.35,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.35,1.40,4.45,7.50,10.55 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.30,4.35,7.30,10.35 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20,1.25,4.30,7.35,10.40 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.30,7.35,10.40 | షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.35,1.40,4.45,7.50,10.55 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.30,4.35,7.30,10.35 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,10.40
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.20,1.25,4.30,7.35,10.40 | ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,7.30,10.35 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.05,4.40,7.35,10.50 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,4.35,7.30,10.45 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.15,1.15,4.15,7.15,10.15,11.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.15,4.20,7.25,10.50 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.35,10.40 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.35,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.15,1.15,4.20,7.25,10.30 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.35,4.40,7.45,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45,1.50,4.55,8.00,11.05

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30 | శ్రీదేవి 70ఎంఎం - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30 | పుష్ప 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00, 2.00 | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | వర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
రామకృష్ణ 70 ఎ/సి - ఆబిడ్స్ 11.00,2.00,6.00,9.00 | వైజయంతి 70ఎంఎం ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.15,2.15,6.00,9.00
తాక్నూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70ఎంఎం - మియాపూర్ 11.00,2.15,6.00,9.15 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30 | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70ఎంఎం - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | పెస్టేషన్ 70ఎంఎం - ఖైరతాబాద్ 2.45,6.15,9.45 | రాఘవేంద్ర 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | BR హైటెక్ 70ఎంఎం - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15 | శెట్టి సినిమాస్ 70ఎంఎం - చౌటుప్పల్ 11.00,2.00,6.00,9.00



బీజేపీ జాతీయ మాజీ అధ్యక్షుడు దివంగత బంగారు లక్ష్మణ్ వర్ధంతిని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ఆదర్ల మహేశ్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గ కన్వీనర్ ఎడ్ల పండరినాథ్, నాయకులు కౌడి సురేందర్, అక్కినమోని వెంకటేశ్ తదితరులు నివాళులర్పించారు

● చాంద్రాయణగుట్ట, ఆంధ్రజ్యోతి



మహారాణా ప్రతాప్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గోపీనాథ్‌రెడ్డి, శంకర్‌యాదవ్ తదితరులు

ఘనంగా మహారాణా ప్రతాప్ రాజ్యాభిషేక వేడుకలు

అఫ్జల్‌గంజ్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాజస్థాన్‌కు చెందిన మహారాణా ప్రతాప్ మొగల్ సామ్రాజ్యాన్ని ధిక్కరించి శౌర్య ప్రతాపాలతో పోరాడి చరిత్రలో నిలిచాడని రిటైర్డ్ డీజీపీ గోపీనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం బేగంబజార్ భూలక్ష్మమ్మ టెంపుల్ మహారాణా ప్రతాప్ చౌక్ వద్ద మహారాణా ప్రతాప్ జాగృతి మంచ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఠాకూర్ సురేందర్‌సింగ్ ఆధ్వర్యంలో మహారాణా ప్రతాప్ రాజ్యాభిషేక వేడుకలను నిర్వహించారు. కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, లాల్‌సింగ్, నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్, పలు సమాజ్‌ల ప్రతినిధులు మహారాణా ప్రతాప్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఠాకూర్, నందకిశోర్‌సింగ్, సచిన్‌రాజ్‌సింగ్, శివనందన్‌సింగ్, నీరజసింగ్, సీతారాం మానే, పురుషోత్తం కాడిలే, శైలేందర్‌సింగ్, హృదయనాథ్‌సింగ్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు ఉమా మహేంద్ర, శాంతిదేవి, మహేందర్, నితిన్ నంద్కర్, సునీల్ సాహూ, సంతోష్‌సింగ్, ప్రేమ్‌సింగ్, చాయా, మాధురి పాల్గొన్నారు.



తెగమురిసే మేక కవితా సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్‌తేజ

యువ కవులు రచనలు చేయాలి

బర్కత్‌పుర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సమాజాన్ని చైతన్యవంతం చేసేలా యువ కవులు రచనలు చేయాలని ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో యువ కవి విష్ణుప్రసాద్ రచించి తెగమురిసే కవితా సంకలనం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల అశోక్‌తేజతో పాటు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, కవులు కందుకూరి రమేష్, నరేష్ తదితరులు మాట్లాడారు. జర్నలిస్టుగా తన అనుభవాలతో కవిగా మారిన విష్ణుప్రసాద్ నేటి సమకాలిక సామాజిక పరిస్థితులకు అద్దంపట్టేలా కవితలు ఉన్నాయన్నారు. సామాజానికి మార్గనిర్దేశం చేసేలా మరిన్ని రచనలు చేయాలని కోరారు.



రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న ఆచార్య రామచంద్రారెడ్డి, తదితరులు

విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలి

అఫ్జల్‌గంజ్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాల పేరు నిలబెడుతూ దేశాభివృద్ధి కోసం పాటుపడాలని ఏవీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఆచార్య కొండా రామచంద్రారెడ్డి అన్నారు. నాంపల్లి కట్టెలమండిలోని ఆంధ్ర విద్యాలయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, కెనరాబ్యాంక్ ఏజీఎం రాంప్రసాద్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం (సీఎస్ఆర్) చైల్డ్‌వుడ్ ఆక్టివిటీ ద్వారా రూ.1.50 లక్షలతో సోలార్ సిస్టమ్‌ను శనివారం పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం రాంప్రసాద్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని సోలార్ పవర్ సిస్టం అందజేసినట్లు తెలిపారు. పాఠశాల కరెస్పాండెంట్ ప్రొ. వివేకన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమ, మంజుల, సునీత, జ్యోతి, ప్రియ, కవిత పాల్గొన్నారు.



యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌లో ఫిణికర్, జైస్వాల్ తదితరులు

సింధూ మహిళా కళాశాలలో స్పోర్ట్స్ మీట్

కార్వాన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మెహిదీపట్నంలోని సింధూ మహిళా కళాశాలలో శనివారం యాన్యువల్ స్పోర్ట్స్‌మీట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్‌టీపీసీ జనరల్ సెక్రటరీ ఫిణికర్, కుంగ్‌ఫూ వరల్డ్ చాంపియన్ జైస్వాల్ హాజరయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు ఐ.రామారావు, అధ్యక్షుడు వెంకటాచలపతి, సింధూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, సింధూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీళరాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీగూడలో గంజాయి స్వాధీనం

రాజేంద్రనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎండు గంజాయిని కలిగి ఉన్న ఓ యువకుడిని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జల్‌పల్లి ప్రాంతానికి చెందిన నవీన్ రెండు కిలోల ఎండు గంజాయిని లక్ష్మీగూడ నుంచి జల్‌పల్లికి తీసుకెళ్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నవీన్‌ను అరెస్ట్ చేసి రెండు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నవీన్‌ను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

ఉస్మాన్‌ఖాన్ కుటుంబానికి పరామర్శ

● ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నార్సింగ్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పుప్పాల్‌గూడ పాషాకాలనీలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న ఉస్మాన్‌ఖాన్ కుటుంబాన్ని పలువురు శనివారం పరామర్శించారు. అగ్నిప్రమాదంలో



ఉస్మాన్‌ఖాన్ ఇల్లు



ఉస్మాన్‌ఖాన్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కస్తూరి నరేందర్ తదితరులు

చనిపోయిన ముగ్గురి అంత్యక్రియలు ఇబ్రహీం బాగ్ శ్మశానవాటికలో నిర్వహించారు. గాయపడిన యూసుఫ్‌ఖాన్, అతడి భార్య ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఉస్మాన్‌ఖాన్ కుటుంబం వైఎస్ఆర్‌కాలనీలోని తన మరో సోదరి ఇంట్లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ప్రమాద ఘటనపై అటు పోలీస్ శాఖ వివరాలు సేకరించి విచారిస్తుండగా, పలు ముస్లిం సంస్థల పెద్దలు వారికి అండగా నిలిచారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ శనివారం పరామర్శించారు. అగ్నిప్రమాదంలో పెద్దవారితో పాటు చిన్నారులు కూడా మృతి చెందడం ఎంతో బాధకలిగించిందని ఆయన పేర్కొన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, నార్సింగ్ మార్కెట్ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేశ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్ యాదవ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలకు డబ్బులు ఇవ్వాలి

● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



బషీర్‌బాగ్ నుంచి ర్యాలీగా వెళ్తున్న పిడమర్తి రవి తదితరులు

బర్కత్‌పుర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అమరులైన కుటుంబాలపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా లక్ష డప్పులు వేల గొంతుకల పేరుతో మందకృష్ణ మాదిగకు వచ్చిన డబ్బులను అమరుల కుటుంబాలకు కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ఆబిడ్స్‌లోని పొన్నాల సురేందర్ మాదిగ విగ్రహం వరకు మాదిగ అమరవీరుల సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పేరుతో వసూలు చేసిన డబ్బులను మాదిగ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చి మందకృష్ణమాదిగ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల కుటుంబాల ఆశయాలను అమలు పరిచే విధంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల మల్లేశం, నర్సింహ మాదిగ, బాబు, బోయిన ఎల్లేష్, బొర్రెల్లి సురేష్, మొగులయ్య, వరలక్ష్మి పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు నివాళులు

రాజేంద్రనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు శనివారం బుద్వేల్‌లోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహం ఆవరణలో నివాళులర్పించారు. మాదిగ అమరవీరులు కోనాల సురేందర్ మాదిగ, మహేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, భారతక్క, ప్రకాశ్, రవి మాదిగ త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు క్యాసారం శంకర్‌రావు మాదిగ, రాంచందర్ మాదిగ, కోరని వరప్రసాద్, ఎ.ఈశ్వరయ్య, అరుణ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పీజీ వైద్య విద్యలో 550 జీవోను పటిష్టంగా అమలు చేయాలి

● జస్టిస్ ఈశ్వరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ ఈశ్వరయ్య

బర్కత్‌పుర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పదేళ్లుగా పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో 550 జీవోను అమలు చేయకపోవడం వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆరోపించారు. ఏపీలో ఈ జీవో అమలు అవుతుందని, తెలంగాణలో అమలుకు నోచుకోలేదని అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పీజీ మెడికల్ అడ్మిషన్లలో బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతీ విద్యా సంవత్సరం కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ద్వారా చేపడుతున్న పీజీ అడ్మిషన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై సుప్రీం కోర్టు, హైకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చాయని గుర్తు చేశారు. పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో జీవో 550ను అమలు చేయకపోవడం వల్ల ప్రతి విద్యా సంవత్సరం 300 మంది బీసీ విద్యార్థులు సీట్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను అమలు చేయకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. బీసీ మేధావుల ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ పి.చిరంజీవులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని సీఎం, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై బీసీ మేధావులతో చర్చించాలని డిమాండ్ చేశారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ప్రభుత్వం 48 గంటల్లో స్పందించకపోతే ఉద్యమకార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ ఎం.ఎస్.గౌడ్, డాక్టర్ బండి సాయన్న, డాక్టర్ సురేష్‌గౌడ్, కనకాల శ్యామ్‌కురుమ, జుగంటి రవీందర్, విఠోబా తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధిలో స్పోర్ట్స్ జర్నలిస్టుల పాత్ర కీలకం



సీవీ ఆనంద్‌కు డైరీ అందజేస్తున్న ఎస్‌జాట్ ప్రతినిధులు

● హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): క్రీడారంగం అభివృద్ధిలో స్పోర్ట్స్ జర్నలిస్టులది కీలకపాత్ర అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రీడా పాత్రికేయుల కృషి ఎనలేనిదని అభిప్రాయపడ్డారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ(ఎస్‌జాట్) 2025 డైరీని సీవీ ఆనంద్‌కు ఆయన కార్యాలయంలో సంఘం ప్రతినిధులు బహూకరించారు. కార్యక్రమంలో ఎస్‌జాట్ అధ్యక్షుడు ఆర్.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌దాస్, సంయుక్త కార్యదర్శి సీహెచ్.రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు జి.సునీల్‌గౌడ్, ఎం.మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డికి గజమాల వేస్తున్న ఆ పార్టీ నాయకులు పరికొండ వెంకటేశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, నోముల రాముయాదవ్, గుమ్మడి కుమార్ తదితరులు



కార్తీక్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు కొలన్ సుభాష్‌రెడ్డి, రావుల జంగయ్య, జాలిగం చిత్తారి, డి.రమేశ్‌ముదిరాజ్, తుంగ సుమన్‌రెడ్డి, పచ్చ శ్రీనివాసులు తదితరులు

ఘనంగా పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి లాంటి యువనేత సేవలు అవసరమని రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి.అర్చనజయప్రకాశ్, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, కొలన్ సుభాష్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, జాలిగం చిత్తారి అన్నారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం శ్రీనగర్‌కాలనీలోని ఆయన నివాసంలోనూ, శంషాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలోనూ నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. కార్తీక్‌రెడ్డికి భారీ గజమాల వేశారు. కేక్ కట్ చేయించి సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఉన్న అనేక మంది రాజకీయ నాయకులకు గురువుగా ఉన్న దివంగత నేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి వారసుడిగా పి.కార్తీక్ రెడ్డి సేవలు అవసరమన్నారు. కార్తీక్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన వారిలో నాయకులు నోముల రాము యాదవ్, రావుల జంగయ్య, డి.రమేశ్ ముదిరాజ్, తుంగ సుమన్ రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, కొత్త రాజశేఖర్, ఎడ్ల కాడి సూర్యం, గుమ్మడి కుమార్, కొత్త రాజశేఖర్ రెడ్డి, పి.రమేశ్ చారి, కమల్, షైనిరెడ్డి, రాజు, చికెన్‌రాజు, విజగదీశ్, రాజు, అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్, అశోక్ కుమార్, సందీప్, కిషోర్, అనిల్, కార్తీక్, భాస్కర్, సునీల్, పోతురాజు రమేశ్, మల్లేశ్ యాదవ్, భూదేవి, పద్మ పాల్గొన్నారు.



పి.కార్తీక్‌రెడ్డిని సన్మానించి బోకే అందజేస్తున్న రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి.అర్చనజయప్రకాశ్, కొత్త రాజశేఖర్‌రెడ్డి తదితరులు



కార్తీక్‌రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/I51ubel లో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy .comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.

జర్నలిజంలో 'ఫాతిమా'కు డాక్టరేట్



డాక్టర్ ఫాతిమా

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఆబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ మహిళా డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఫాతిమాకు ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ నాగేశ్వర్ మార్గదర్శకత్వంలో "ప్రింట్ మీడియా అడ్వర్టైజింగ్‌లో ట్రెండ్స్ - ఎ స్టడీ విత్ ఫ్రంట్ పేజ్ అడ్వర్టైజ్‌మెంట్స్" అనే అంశంపై ఫాతిమా పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధనలో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ఫాతిమా తన పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఆర్ఎస్ఐ) నుంచి గతేడాది బెస్ట్ అకాడమిక్ కౌన్సెలర్ అవార్డును అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన ఫాతిమాకు పలువురు విద్యావేత్తలు, పాత్రికేయులు, పీఆర్ నిపుణులు అభినందనలు తెలిపారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించండి

పహాడిషరీఫ్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సకాలంలో ఇల్లు, దుకాణాల పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ బి.వెంకట్‌రామ్ కోరారు. బకాయి పన్నుపై పడే వడ్డీ నుంచి బయటపడాలని ప్రజలకు సూచించారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసు ఇస్తామని, స్పందించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎల్ఆర్ఎస్ కోసం హెల్ప్ డెస్క్

రాజేంద్రనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఎల్ఆర్ఎస్ వివరాలను అందజేయడం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ తెలిపారు. మార్చి 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకున్న వారు వివరాలకు హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న భాగ్యలక్ష్మి

మగ్దూంపురాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చాంద్రాయణగుట్ట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): గౌలిపురా డివిజన్ మగ్దూంపురా శివపార్వతి ఫంక్షన్‌హాల్ వద్ద సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి శనివారం ప్రారంభించారు. రోడ్డు శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తన దృష్టికి తేవడంతో అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించానని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ తేజోవంత్, బీజేపీ నాయకులు ఈ.సుమన్‌కుమార్, జి.రఘుకాంత్, జమాల్‌పూర్ అశోక్, కె.రాజ్‌కుమార్, బస్తీవాసులు కె.మహేశ్‌రావు, ఎ.రాజ్‌కుమార్, రాఘవేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిమల్లెకాలనీలో..



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సంగీతగౌరీశంకర్

రాజేంద్రనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): హైదర్‌గూడ సిరిమల్లెకాలనీలో సీసీ రోడ్డు పనులను శనివారం అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ రాజేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): నగరంలో గుట్టుగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ముఠాలో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 18వేల నగదు సహా.. వివిధ బ్యాంక్‌ల్లో ఫ్రీజ్ చేసిన డబ్బు మొత్తం రూ. 1.70 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. మెహిదీపట్నంకు చెందిన ముజీబ్ జహంగీర్‌ఖాన్ కొంత మంది పంటర్‌లను ఏర్పాటు చేసుకొని గుడిమల్కాపూర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నాడు. సౌత్‌ఈస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు ఆధ్వర్యంలోని బృందం దాడి చేసి పట్టుకున్నారు. నిందితుడు జహంగీర్‌ఖాన్‌తో పాటు.. పంటర్ మహ్మద్ ముజుతాబ్ అలీని అరెస్టు చేశారు. గుడిమల్కాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చైన్‌స్నాచింగ్ కేసులో ముగ్గురు..



మీర్ ముస్తఫా అలీ



షేక్ ఖయ్యూం

రాజేంద్రనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): చైన్‌స్నాచింగ్ కేసులో అత్తాపూర్ పోలీసులు శనివారం ముగ్గురిని అరెస్ట్ చేశారు. వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ వెల్లడించారు. ఫిబ్రవరి 25వ తేదీన అన్నపూర్ణ(50) సర్వారెడ్డికాలనీలో నివాసం ఉండే కూతురు దగ్గరకు వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వెళ్తూ ఆమె మెడలోంచి రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. అన్నపూర్ణ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, డీఐ కె.రవి విచారణ చేశారు. ఈ నేరానికి పాల్పడింది పాత నేరస్థులు చాంద్రాయణగుట్ట బండ్లగూడలో ఉండే మహారాష్ట్ర నివాసి మీర్ ముస్తఫా అలీ అలియాస్ అలీ(43), రాజేంద్రనగర్ నౌనెంబర్ జలాల్ బాబానగర్ ప్రాంతంలో ఉండే ఉత్తర్‌ప్రదేశ్ నివాసి షేక్ ఖయ్యూం(38) అని గుర్తించారు. ఇప్పటికే వీరిపై 80 వరకు కేసులు ఉన్నాయి. వీరితో పాటు బంగారాన్ని గుల్జార్‌హౌజ్‌కు తీసుకెళ్లి రూ. 1.10 లక్షలకు విక్రయించిన మీర్ ముస్తఫా అలీ భార్య జాకియా సుల్తాన(52)ను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి యాక్టివాతో పాటు రూ. 60 వేల నగదు, 17.5 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

NOTICE

Please take note that upon instructions of my clients **Balerao Sara Radhakrishna & another,** I have filed CMA.No.468 of 2024 before the Hon'ble High Court of Telangana. Since the notices in respect of **1. Balerao Sara Hari Kishan, S/o Late B.Ramaiah,** R/o.4-9-859, Plot No.164, Lecturers Colony, Hayath nagar, Rangareddy District and **2. Smt Bharathi Bai W/o Late C.Mallesh,** Aged about 70 years, Occ: Household, R/o.H.No.12-2-879/1/a, Asifnagar, Hyderabad, were not served, I filed IA.No.01 of 2025 to take out notices to you through paper publication and the Hon'ble Court was Pleased to order notice through paper publication on 27.02.2025 and posted the case to 03.04.2025 for your appearance. Please enter your appearance either in person or through advocate, otherwise the case will be decided on merits in your absence.

Sd/- M.RAJENDER REDDY
Advocate, H.No.3-6-195/B, Gowri Apartments, Urdu Hall Lane, Himayatnagar, Hyderabad-029,
CELL: 9848052182

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389 | కె. అనిల్ కుమార్: 99854 03628

మువ్వల సవ్వళ్లు..



లివింగ్ టెంపుల్ కళా మహోత్సవ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాయదుర్గంలోని నాలెడ్జ్‌సిటీలోని టీవర్క్స్‌లో నిర్వహిస్తున్న వేడుక రెండోరోజైన శనివారం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. పలు నృత్యప్రదర్శనలతో పాటు పేయింటింగ్స్, శిల్పకళలను సందర్శకులు తిలకించి ఆనందాన్ని వెలిబుచ్చారు.

రాయదుర్గం, మార్చి1(ఆంధ్రజ్యోతి):

'అనురాగ్' టెడెక్స్ షోలో.. అమల



సదస్సులో అక్కినేని అమల తదితరులు

"నెక్స్ట్ ఈజ్ నౌ".. టెడెక్స్ 2025 సదస్సును అనురాగ్ వర్సిటీ నిర్వహించింది. వివిధ రంగాల్లో ఆవిష్కరణలు, నిపుణులను ఒకే చోటుకు చేర్చేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు సహకారం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో నాస్కామ్ మాజీ చైర్మన్ సైయింట్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, నటి అక్కినేని అమల, డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ, రామకృష్ణ మామిడి, డెలాయిట్ వైస్ ప్రెసిడెంట్ రిద్దీష్ సోని, ఆయూఎంశాట్ సీఈఓ అగ్నిప్ వినోద్, శాండిల్య పీసపాటి, కార్తీ సుబ్బరామన్, సేల్స్‌ఫోర్స్ క్రియేటివ్ డిజైనర్ నిష్ఠ యోగేష్‌లు సందేశం ఇచ్చారు.

- హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)

ప్రొడక్షన్ డిజైన్ పాత్ర కీలకం

రవీంద్రభారతి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఒక సినిమా రూపొందాలంటే కథ, కథనంతో పాటు ప్రొడక్షన్ డిజైన్ పాత్ర కీలకమైందని బాహుబలి రచయిత విజయేంద్రప్రసాద్ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో రెండు రోజుల పాటు ప్రొడక్షన్ డిజైన్ ఇన్ సినిమా పేరిట వర్క్‌షాప్ నిర్వహించారు. ఔత్సాహికులతో పాటు నిర్వాహకులను విజయేంద్రప్రసాద్ అభినందించారు. ఔత్సాహిక ప్రొడక్షన్ డిజైనర్స్ ఆర్ట్ డైరెక్టర్స్‌కు పలు అంశాలను వివరించారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రపంచ సినిమాలో గొప్పతనమంతా ప్రొడక్షన్ డిజైన్‌లోనే ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న దర్శకుడు విజయేంద్రప్రసాద్

మలక్‌పేటలో 'న్యూట్రాస్యూటిక్స్' పై దాడులు

● అక్రమ డ్రగ్‌లు స్వాధీనం చేసుకున్న ఔషధ నియంత్రణ అధికారులు

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మలక్‌పేటలో న్యూట్రాస్యూటిక్స్ సంస్థపై ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు దాడులు నిర్వహించారు. ఫెర్రస్ అస్కార్బేట్, ఫోలిక్ యాసిడ్, జింక్ టాబ్లెట్‌లకు సంబంధించిన దవాపర్-ఎక్‌టి టాబ్లెట్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తప్పుడు ప్రకటనలు చేస్తున్నట్లు, పై మందులు చలమణిలో ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ లైసెన్స్‌తో మాత్రమే మందులు ఉత్పత్తి చేయాలని ఔషధ నియంత్రణ సంస్థ డైరెక్టర్ జనరల్ కమాలాసన్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఎలక్ట్రికల్ చదివిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఆపై ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి శనివారం తెలిపారు. ఈనెల 3 నుంచి 12 వరకు ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ ఆవరణలోని డా.బి.ఆర్ అంబేడ్కర్ స్ఫూర్తిభవన్‌లో ఉచిత శిక్షణ తరగతులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. వివరాలకు 99898-92717, 81858-51000 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.



మహిళా పారిశ్రామిక వేత్తలను సన్మానిస్తున్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల

మహిళా వ్యాపారవేత్తలకు అండగా ప్రభుత్వం

రాయదుర్గం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు టీజీఐఐసీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల ఇండియాలో నిర్వహిస్తున్న ఉమెన్ ఇంటర్నేషల్ సమ్మిట్ ఎంటర్‌ప్యూనర్‌షిప్(బి-2) 2025 కార్యక్రమం శనివారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై ప్రసంగించారు. మహిళా పారిశ్రామికవేత్తలను శక్తివంతులుగా తయారు చేయ్యడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు తెలిపారు. కార్యక్రమానికి ఎంఎస్ఎంఇ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుంచ్ గోరి స్వరూప గౌరవ అతిథిగా హాజరయ్యారు. సక్సెస్ బాటలో పయనిస్తున్న మహిళలను శక్తిఅవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో సీఓడబ్ల్యుఈ జాతీయ అధ్యక్షురాలు లలిత ఆలూరి, వ్యవస్థాపక డైరెక్టర్ సుమన్‌కుమార్, పలువురు మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొని వ్యూహాత్మక అంశాలపై చర్చించారు.

FOR SALE ఆంధ్రజ్యోతి Daily JOBS CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ANUSHA BHOOMA W/o Bhooma Praveen Kumar R/o:12-2-827/19/2, Behind Amba Theater, Kanthi Nagar, Mehidipatnam, Hyderabad, Telangana Has Changed my name as ANUSHA GURRALA AJH-003106

HOUSE FOR SALE

★ BALAPUR, Mallapur Road: New G+1 Building Sale.Constructed in 150 Sq. yards. Gated com, RCI 100 feet Road: 9059891166 AJH-99920

చెదలు, బొద్దింకలు నివారణ

★ చెదలు, బొద్దింకలు నివారణ డోర్స్, విండోస్, కబోర్డ్స్ పౌడర్ రాలుట కొత్త ఇంటికి కెమికల్ ట్రీట్‌మెంట్ చేయబడును. నివారణ పూర్తి గ్యారంటీతో సంప్రదించండి ఫోన్: 9550446581 / 9666566081 AJH-002793

FLAT FOR SALE

★ SHATHABDHI HOMES 2&3 BHK Flats for Sale ready to occupy @ manneguda, Nagarjuna Sagar Highway. For details 8121837450, 9182736308 AJH-1703

★ Isnapur EAST & WEST FACES HMDA 8 Flats - 2BHK 8000SFT Parking 3000SFT 24/7 Water. RS: 4Cr. & 150sqyds. Plots Avl. 9849049842 AJH-15106

★ 2 BHK corner Flat 945 sq feet West facing Good ventilation Well maintained Lift, Car Parking, Koduru Residency, Near PVP Mall, YVRao hospital Bundar Road , Vijayawada Cell : 73306 69565, 79957 91488 AJB - 225973

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాటు అభివృద్ధి చెందుతున్న నారాయణఖేడ్‌లో మామిడి, జామ, బత్తాయి తోటల వెంచర్. సంప్ర.8500664291 AJH-15359

యాత్రలు

★ 9/3 8జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు, షిర్డీ 14రో, 23యా. *7/4 రామేశ్వరం కన్యాకుమారి, అరుణాచలం 23యా., 10రో. *21/5 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో. 11యా. భాస్కరరావు. 9848486847 AJH-15484

LAND FOR SALE

★ Tupran - Hastalpur Village. 2 Acres 27 Guntas Farm Land. Container House. Fenced. Bore, Fruit Trees : 7901541973 AJH-99987

★ ఆలేరు హైవేకు 16 KM యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల (మం) కొమ్మాయిపల్లి గ్రామంలో 8ఎ" 30 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు వెంచర్‌కు అనుకూలం. ఎకరాకు 45 లక్షలు. సంప్ర.9553472146/ 7893235431 AJH-201385

WANTED

★ Wanted Female Telecallers, Admission Counsellor / Principal, at SK's ACADEMY, Vanasthalipuram. 9912020759, 9912020963 AJH-003050

★ గుంటూరులోని ప్రముఖ కంపెనీకి కారు డ్రైవర్ కావలెను. కనీసం 10 సం.ల నుండి 15 సం.ల అనుభవం కలిగి హైఎండ్ కారు నడుపగల డ్రైవర్ కావలెను. సంప్ర॥ 9133399257 AJG-350

★Pre primary SICK SCHOOL in any prime locality in Hyderabad surroundings contact immediately. Cell: 85199 46434 AJL-229525

LEASE

WELL VENTILATED VACANT BUILDING is required with 4000 sqft area in Kokapet, Hafeezpet, Nallagandla, Tellapur areas, With 10 years lease to start pre primary school. Contact: 85199 46434 AJL-229524

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ADVT

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు. 99859 21380, 99859 21386 97036 18806

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్


ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

REAL ESTATE
SITUATION VACANT
TO LET
AUTOMOTIVE
COMPUTERS
HEALTH CARE
EDUCATION
ENTER TAINMENT

4 లైన్ల ప్రకటన కేవలం రూ. 700/- GST 5% Extra

ప్రతి అదనపు లైన్‌కు రూ. 150/-

సెల్: 9985921380 / 9985921386 9703618806 / 9985406505



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో చార్మినార్ విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. శనివారం రాత్రి సాధారణ జనంతో పాటు ముస్లిం రాకతో ఈ ప్రాంతం అంతా సందడిగా కనిపించింది. ఉపవాస దీక్షలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపారు.

గ్రూపు-2 పోస్టులు 3 వేలకు పెంచండి

● సీఎంకు ఎంపీ కృష్ణయ్య లేఖ

రాంనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): గ్రూపు 2 పోస్టులను 783 నుంచి 3 వేలకు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శనివారం లేఖ రాశారు. ఈ సందర్భంగా బీసీ భవన్‌లో ఆయన విలేకరులకు వివరాలు తెలిపారు. గ్రూపు 2 పోస్టులు పెద్దమొత్తంలో వెలువడే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు తక్కువ చూపిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలు, మండలాలు, మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు జారీ చేయాలని కోరామన్నారు. ఈ పోస్టుల మంజూరులో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా లెక్కించాలని కోరారు. గ్రూపు 2లో శాఖలను బట్టి 30నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద పూర్తిస్థాయిలో లెక్కించి భర్తీ చేయాలన్నారు. కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలు, 30 రెవెన్యూ డివిజన్‌లు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 23 డీఎస్పీ ఆఫీసులు, 31 పోలీస్ స్టేషన్లు, 7 పోలీసు కమిషనరేట్లు, 4,383గ్రామ పంచాయతీలకు గ్రూపు 2సర్వీసు పోస్టులు ఉన్నాయని లేఖలో వివరించామన్నారు.

యేటా భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

● నేటి వేడుకలకు సిద్ధమైన ఎల్బీ స్టేడియం

● హాజరుకానున్న డిప్యూటీ సీఎం, మంత్రులు


రవీంద్రభారతి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక తెలంగాణగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు సుప్రసిద్ధ భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ ఆచార్య డా.అలేఖ్య పుంజాల తెలిపారు. కళాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జయంతి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. యేటా తమిళనాడులో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాల మాదిరిగా ఇకపై తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భక్తరామదాసు జయంతి ఉత్సవాలను అధికారికంగా జరుగుతాయని ఆమె ప్రకటించారు. 600మందికి పైగా సంగీత కళాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఉత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభిస్తారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, దనసరి సీతక్క, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మిత సభర్వాల్ తదితరులు పాల్గొంటారు.

వర్క్‌షాప్ విజయవంతం

రవీంద్రభారతి, మార్చి1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఫోక్ - ట్రైబల్ కల్చరల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో 25రోజుల పాటు జరిగిన మాతురి నృత్యం వర్క్‌షాప్ శనివారం ముగిసింది. నగరంలోని వెంకటరామిరెడ్డి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఔత్సాహిక కళాకారులు మాతురి నృత్యంలో శిక్షణ పొందారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ హాజరై కళాకారులను, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో డా.అచ్చుతదేవి, సిందూరి దేవి, డా.సుమిత్ర జైశ్వాల్, డీఆర్‌కే విశ్వకర్మ తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

రవీంద్రభారతి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరముందని విశ్రాంత ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి అన్నారు. యువకళావాహిని ఆధ్వర్యంలో రాచకొండ మల్లికార్జునరావు రచించిన సనాతన ధర్మం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రమణాచారి పుస్తకాన్ని ఆవిష్కరించి రచయితను అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, శ్రీధర ప్రభావతి, రాజేంద్రకుమార్, గుదిబండి వెంకటరెడ్డి, రాచకొండ శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు సుప్రియా చక్రవర్తి శిష్యబృందంచే సంగీత కచేరీ నిర్వహించారు.



పద్మకు నియామక పత్రం అందజేస్తున్న శివనాగేశ్వరరావుగౌడ్

ఆర్‌పీఐ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పద్మ

బర్కత్‌పుర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (రాందాస్ అథవాలే) మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగాపురం పద్మ నూతనంగా నియమితులయ్యారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం శివనాగేశ్వరరావుగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నప్రసాద్, మహిళా ఇన్‌చార్జి రోజారాణిలు ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తోందన్నారు. పార్టీ బలోపేతానికి గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. ఇప్పటికే జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తి చేశామన్నారు. నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మహిళలు, యువతులు పార్టీలో చేరేలా తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు గోరక్‌నాథ్ సింగ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చట్టబద్ధతకు మందకృష్ణ మోకాలడ్డు

● మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు



మాట్లాడుతున్న మోత్కుపల్లి

బర్కత్‌పుర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వర్గీకరణకు చట్టబద్ధత చేసి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవడానికి మంద కృష్ణమాదిగ రకరకాల కుట్రలు చేస్తున్నాడని మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు విమర్శించారు. ఎస్సీ రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో మాదిగ జాతి పొందలేక నష్టపోయిందని, దానిని అడ్డం పెట్టుకుని మందకృష్ణమాదిగ రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగ అమరులకు నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ చట్టబద్ధత కోసం షమీ అక్తర్ కమిషన్ ఏర్పాటు చేసి మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. దీనిని సమర్థించాల్సిందిపోయి తప్పుపట్టడం సరైంది కాదన్నారు. మాదిగ అమరుల కుటుంబాలను పూర్తిగా ఆదుకుంటామని అమరుల పేరుతో ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. మందకృష్ణమాదిగ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మాట్లాడుతూ ఎస్సీలకు న్యాయం చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక వైస్ చైర్మన్లు జెన్ను కనకరాజు మాదిగ, ఇటుక రాజు మాదిగ, మేరీ మాదిగ, నాయకులు సంగీతం రాజలింగం, సతీష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, జి.యాదయ్య, ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల జాతరలో విషాదం

● మంజీరాలో మునిగి ఇద్దరు హైదరాబాదీల మృతి



శ్యాంకుమార్, కృష్ణ (ఫైల్)

కొల్చారం, మార్చి1(ఆంధ్రజ్యోతి): ఏడుపాయల వనదుర్గామాత జాతరకు వచ్చిన ఇద్దరు యువకులు మంజీరా నదిలో మునిగి మృతిచెందారు. మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం పరిధిలో శనివారం సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన నిస్నేకర్ కృష్ణ (20), ఆసిఫ్‌నగర్‌కు చెందిన మిల్కీకర్ శ్యాంకుమార్ (21) కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు వచ్చారు. జాతర ముగియడంతో శనివారం ఇంటికి వెళ్లే క్రమంలో పోతన్‌శెట్‌పల్లి శివారులో మంజీరా నది రెండో బ్రిడ్జి వద్ద నదిలో స్నానానికి దిగారు. లోతు ఎక్కువగా ఉండడంతో లోపలికి జారి నీటిలో గల్లంతయ్యారు. కుటుంబ సభ్యులు కాపాడేందుకు ప్రయత్నించినా అప్పటికే మునిగిపోయారు. జాతర విధుల్లో ఉన్న గజఈతగాళ్ల సాయంతో మృతదేహాలను బయటకు తీసుకువచ్చారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

హెచ్‌ఎండీఏలో హెల్ప్‌డెస్క్

హైదరాబాద్ సిటీ, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)-2020 దరఖాస్తుల పరిష్కారం కోసం హెచ్‌ఎండీఏలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారి సందేహాల నివృత్తికి అమీర్‌పేటలోని స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌లో గల హెచ్‌ఎండీఏ ఆఫీస్‌లోని మొదటి అంతస్తులో ఈ కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంటుందని అధికారులు ప్రకటించారు. టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-8838ను కూడా వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి 6గంటల వరకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు.

క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ



తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ), అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ జట్ల మధ్య ఈనెల 24 నుంచి అండర్-17 క్రికెట్ కప్ జరగనుంది. అమెరికా యూత్ జట్టుతో పాటు తెలంగాణ ఉమ్మడి జిల్లాల నుంచి ఎంపిక చేసిన మూడు జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. ఆ మేరకు పోస్టర్‌ను రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. తొలి మ్యాచ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. - హైదరాబాద్ (స్పోర్ట్స్)

వైద్యులను ఏఐ భర్తీ చేయలేదు : డాక్టర్ నాగేశ్వరరెడ్డి



హైదరాబాద్ సిటీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి): 'వైద్యులను కృత్రిమ మేధ (ఏఐ) ఎన్నటికీ భర్తీ చేయలేదు కానీ, ఏఐని ఎలా ఉపయోగించాలో తెలిసిన వైద్యులు మాత్రం తెలియని వైద్యులను సులువుగా భర్తీ చేస్తార'ని ఏషియన్ గ్యాస్ట్రోఎంట్రాలజీ ఆస్పత్రి (ఏఐజీ) వ్యవస్థాపకుడు డాక్టర్ నాగేశ్వరరెడ్డి అన్నారు. సాధారణ రక్త పరీక్షలతోనే 99 కచ్చితత్వంతో ఫ్యాటీలివర్‌ను గుర్తించే సాధనాన్ని ఏఐజీ ఆస్పత్రి బృందం అభివృద్ధి చేసిందని చెప్పారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్‌లో శనివారం జరిగిన యాస్పైర్ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. 'మీరా' అనే వైద్య సమాచార రోబో, ఏఐ గైడెడ్ ఎండోస్కోపీ, డాక్టర్-రోగి సంభాషణల్లోని క్లిష్టమైన భాగాలను సంగ్రహించే అధునాతన సాధనాల పురోగతిని వివరించారు. లైఫ్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్‌తో సహా విభిన్న విభాగాలకు చెందిన నిపుణులకు ఏఐతో విస్తృత అవకాశాలు లభిస్తాయన్నారు. కాగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో యాస్పైర్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా ఆ బ్యాంకు దేశవ్యాప్తంగా సీఎస్ఆర్ నిధులు అందిస్తున్న 16 ఇంక్యుబేటర్లలో యాస్పైర్ ఒకటి కానుంది. దీంతో వివిధ విభాగాల్లో స్టార్టప్‌లకు యాస్పైర్ మద్దతు, ఆర్థిక సహకారం అందిస్తుంది. యాస్పైర్ డైరెక్టర్ రాజగోపాల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్ ఎంవోయూపై సంతకాలు చేశారు.

అమ్ములపొదిలో.. మరిన్ని అస్త్రాలు


● డీఆర్‌డీఏ 'విజ్ఞాన్ వైభవ్ 2025' ప్రదర్శన

రక్షణా రంగం మరింత శత్రుదుర్భేద్యంగా తయారు కానుంది. తన అమ్ములపొదిలో అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. టెక్నాలజీని వినియోగించుకొని నింగి, నేల మార్గాల్లో నిఘా ఇంకా పటిష్టం చేయనుంది.



హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ)లతో కలిసి గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ విజ్ఞాన్ వైభవ్ 2025 విద్యార్థులను ఆకర్షిస్తోంది. ఈ ప్రదర్శన ఆదివారం వరకు కొనసాగుతోంది. అందులో భాగంగా నగరం నుంచి డీఆర్‌డీఏకు వెన్నుదన్నుగా నగరానికి చెందిన సంస్థలు నిలుస్తున్నాయి. వెస్ట్ మారేడ్‌పల్లిలో ఉన్న బ్లూచిప్ ఎలక్ట్రానిక్స్ సంస్థ సున్నిత పరికరాలను సోల్డరింగ్ చేసే ప్రత్యేక యంత్రాలను సరఫరా చేస్తోంది. నాచారంలోని ఐకామ్ సంస్థ హై క్వాలిటీ రేడియో యూనిట్, పినాకా, బ్రహ్మోస్ మిస్సైల్ విడిభాగాలు, రాకెట్ మానిటర్ కేసింగ్, కాంపోజిట్ షెల్టర్, గన్ బ్యారెల్, మిస్సైల్ విడిభాగాలు, రేడార్‌లు, డ్రోన్‌లను తయారు చేస్తోంది. అలాగే బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆడ్రోయ్ టెక్ మాడ్యులర్ 3డీ సేవలను అందిస్తుండడం తెలిసిందే. ఎయిర్ ఫోర్స్‌కు హిందూస్థాన్ ఏరోనాటికల్స్ అండగా నిలుస్తోండటం విదితమే.

నీటిలో విషం గుర్తించే 'కిట్'



యుద్ధ ప్రభావిత ప్రాంతాలు, అడవులు, ఎడారుల్లో లభ్యమైన నీరు తాగేందుకు పనికి వస్తుందా లేదా ఏదైనా విషంను కలిపారా అనే విషయాన్ని గుర్తించే కిట్‌ను డీఆర్‌డీఈ అభివృద్ధి చేసింది. రసాయనాలను వినియోగించి నీటిలో సైనైడ్, లెడ్, కాపర్, ఆర్సినిక్, మంగనీస్, పాదరసం స్థాయిలను గుర్తించవచ్చు, మాస్క్, గ్లవ్స్, రసాయనాలు ఉండే ఇందులో 50 సార్లు వినియోగించవచ్చు.

రేడియో ధార్మికత... రక్షణ 'సూట్'



దుమ్ము, ధూళి, వేడిమితోపాటు రేడియో ధార్మికత నుంచి రక్షించే ప్రత్యేక సూట్‌ను సిద్ధం చేసింది డీఆర్‌డీఏ. కొన్ని ప్రత్యేక అవసరాల్లో ఈ సూట్‌ను వినియోగిస్తారు. కార్బన్ మెటీరియల్ కోటింగ్‌తో రూపొందించిన ఈ సూట్‌ను విషపూరిత వాతావరణం, రేడియో ధార్మికత వాతావరణంలో కూడా వినియోగించవచ్చు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో, ప్రమాదకర వాతారణంలో చిక్కుకున్న ప్రజలను కాపాడేందుకు దీన్ని వినియోగిస్తున్నారు. ఈ సూట్ ధర కోట్లలో ఉంటుంది.

సబ్‌మెరైన్‌కు దన్నుగా... ఈసీఐఎల్ రాడార్



సముద్ర అడుగుల్లో ఉండే సబ్‌మెరైన్‌ను ఈసీఐఎల్ రూపొందించిన ఇమేజింగ్ మోనోపల్స్ దిశానిర్దేశం చేస్తుంది. రేడియో సిగ్నల్స్ ద్వారా చుట్టూ ఉన్న అడ్డంకులు, శత్రు నౌకలు, సబ్‌మెరైన్స్‌ను గుర్తిస్తుంది. అంతేకాకుండా శత్రువులకు చెందిన లక్ష్యాలను కచ్చితంగా గుర్తించడం ద్వారా సబ్‌మెరైన్‌కు కన్నులా పనిచేస్తుంది.

స్వదేశీ మ్యాపింగ్‌కు... భువన్ దోహదం

కొత్త ప్రదేశానికి వెళ్లేందుకు గూగుల్ మ్యాప్స్ సహకారం తీసుకుంటాం. అయితే నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) సహకారంతో పూర్తి స్వదేశీ మ్యాపింగ్ వ్యవస్థ "భువన్"ను ఇస్రో అందుబాటులోకి తెచ్చింది. ప్లేస్టోర్‌లో భువన్‌యాప్ అందుబాటులో ఉందని, డౌన్‌లోడ్ చేసి వినియోగించవచ్చని ఎన్ఆర్ఎస్ఈ ప్రతినిధులు తెలిపారు. శాటిలైట్ ఫొటోలను విశ్లేషించడం ద్వారా భూమిలో దాగిన ఖనిజాలు, నీటి వనరులు, క్రూడ్ ఆయిల్, సహజ వాయువులను సైతం గుర్తిస్తుంది.

ఆకట్టుకున్న విజ్ఞాన్‌వైభవ్

గచ్చిబౌలి,మార్చి1(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో డీఆర్‌డీఓ ఏరోనాటికల్ సొసైటీఆఫ్ ఇండియా, అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ యూత్ఎక్సలెన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న విజ్ఞాన్‌వైభవ్-2025 ప్రదర్శన రెండవ రోజు విద్యార్థులతో కిటకిటలాడింది. వివిధ జిల్లాల నుంచి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నుంచి వేలాదిమంది విద్యార్థులు ప్రదర్శనను తిలకించేందుకు వచ్చారు. వారంతా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన యుద్ధ ట్యాంకులు, డ్రోన్‌లు, రోబోలు, ఎలక్ట్రానిక్ వార్‌పేర్ వ్యవస్థ తయారు చేసిన గన్‌సిస్టం వంటి పరికరాలతో పాటు సైనికులు ధరించే దుస్తులు విద్యార్థులు స్వయంగా వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రదర్శనలు చూడటం ఇదే మొదటిసారన్నారు.

● మహబూబ్‌నగర్, జంటనగరాలు, బాచుపల్లి, శేరిలింగంపల్లి, వనస్థలిపురంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. ప్రదర్శన ఉదయం నుంచి సాయంత్రం వరకు కిక్కిరిసిపోయింది. శాస్త్రవేత్తలు, ప్రతినిధులు విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించారని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు సుమారు 60వేల మంది విద్యార్థులు ప్రదర్శనకు వచ్చినట్లు తెలిపారు. ఆదివారం కూడా ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

● పాత మహబూబ్‌నగర్ జిల్లా కొత్తగా ఆవిర్భవించిన నారాయణపేట్ జిల్లాలోని ఫతేర్‌షెడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు 200మంది, 12 మంది ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శన తిలకించేందుకు వచ్చారు. విద్యార్థులు 8,9,10 చదివే విద్యార్థులు ఉన్నారు. పాఠశాల హెచ్‌ఎం కృష్ణ మాట్లాడుతూ, ప్రదర్శన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని, ఇలాంటి ప్రదర్శనలు ఇప్పటి వరకు ఎక్కడా నిర్వహించలేదన్నారు. రక్షణ రంగంలో క్షిపణులు, బాంబు లు ఏవిధంగా పనిచేస్తాయనే విషయాలు కళ్లకు కట్టినట్లు చూపించారని అన్నారు.

పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించండి

పిల్లలు ఎక్కువసేపు టీవీ, ఫోన్ స్క్రీన్‌లను చూడడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల కంటి చూపు, మానసిక స్థితికి సంబంధించి పలు సమస్యలు ఎదురవుతాయని సూచిస్తున్నారు. పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించడానికి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవి...

- తల్లిదండ్రులను అనుసరించడం పిల్లల సహజ గుణం. పిల్లలు టీవీ లేదా ఫోన్ చూడకుండా ఉండాలంటే ముందుగా తల్లిదండ్రులు ఆ పని చేయాలి. పిల్లలు ఇంట్లో ఉన్న సమయంలో టీవీ పెట్టకూడదు. ఫోన్ రింగ్‌టోన్‌ని కూడా బాగా తగ్గించి ఉంచుకోవాలి. అవసరమైతేనే ఫోన్‌లో మాట్లాడాలి.
- పిల్లల స్క్రీన్ టైమ్‌ని నియంత్రించడంలో తల్లిదండ్రులు కఠినంగానే వ్యవహరించాలి. ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయించి అప్పుడు మాత్రమే టీవీని చూడనివ్వాలి. అలాగే ఫోన్‌లో గేమ్స్ ఆడుకోనివ్వాలి. మిగిలిన సమయంలో వాటి జోలికి పోకూడదనే నిబంధన విధించాలి. దీనివల్ల పిల్లల్లో సమయపాలన అలవడుతుంది. తల్లిదండ్రులు చెప్పినట్లు వినాలనే భావన మొదలవుతుంది.
- పిల్లలకు ఆరుబయట ఆటలాడడం అలవాటు చేస్తే వాళ్లు దాన్నే ఇష్టపడతారు. చుట్టుపక్కల ఉండే పిల్లలతో కలిసి ఆడుకోవడాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.



కుటుంబ సభ్యులంతా కలిసి చెస్, క్యారమ్స్ షటిల్ కాక్, రింగ్ త్రో, దాగుడుమూతలు, మ్యూజికల్ ఛైర్స్ లాంటి ఆటలు ఆడుతూ ఉంటే పిల్లలకు ఆటవిడుపుగా ఉంటుంది.
- టీవీ లేదా ఫోన్ నుంచి పిల్లల దృష్టి మరల్చడానికి వారిని చిన్నచిన్న పనుల్లో భాగస్వాములను చేయడం మంచిది. ఇంటి పనులు, తోట పని చెప్పి చేయించాలి. కొంచెం పెద్ద పిల్లలు అయితే బజారు నుంచి కూరలు, పళ్లు తేవడం లాంటివి చెప్పవచ్చు.
- తల్లిదండ్రులు ఎవరి పనుల్లో వారు పూర్తిగా మునిగిపోతే పిల్లలు టీవీకి అలవాటు పడే ప్రమాదం ఏర్పడుతుంది. కాబట్టి సాధ్యమైనంత ఎక్కువ సమయాన్ని పిల్లలతో గడపాలి. వారానికి ఒకసారి పిల్లలతో పార్క్‌కు వెళ్లడం, రాత్రిపూట కలిసి భోజనం చేయడం, పడుకునేముందు కొద్దిసేపు పిల్లలతో మాట్లాడడం, వారాంతాల్లో కుటుంబ సభ్యులంతా కలిసి ఏదైనా ట్రిప్‌కు వెళ్లడం లాంటివి పిల్లల వికాసానికి తోడ్పడతాయి. ఈ క్రమంలో పిల్లలు ఫోన్ గురించి మర్చిపోయే అవకాశం ఉంటుంది.






ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
విడాముయర్చి	తమిళ చిత్రం (తెలుగులో)	మార్చి 03
విత్ లవ్ మేఘన్	లైఫ్ స్టైల్ సిరీస్	మార్చి 04
నదానియాన్	హిందీ చిత్రం	మార్చి 07
అమెజాన్ ప్రైమ్		
దుపహియా	హిందీ చిత్రం	మార్చి 07
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
డేర్ డెవిల్	వెబ్‌సిరీస్	మార్చి 04
సోని లివ్		
రేఖాచిత్రమ్	మలయాళ చిత్రం (తెలుగులో)	మార్చి 07
ది వేకింగ్ ఆఫ్ ఏ నేషన్	హిందీ సిరీస్	మార్చి 07

'ది వేకింగ్ ఆఫ్ ఏ నేషన్'



1919లో జరిగిన జలియన్‌వాలా బాగ్ మారణకాండ అనంతర పరిణామాల ఆధారంగా తెరకెక్కిన హిందీ సిరీస్ 'ది వేకింగ్ ఆఫ్ ఏ నేషన్'. చారిత్రక కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ సిరీస్‌కు రామ్ మధ్వానీ దర్శకత్వం వహిస్తున్నారు. తారుక్ రైనా, నికితా దత్తా ప్రధాన పాత్రలు పోషించారు. జలియన్‌వాలా బాగ్ హత్యాకాండలో బ్రిటిష్ సైన్యం పాత్రను నిరూపించేందుకు దేశభక్తులైన ఇద్దరు న్యాయవాదులు కోర్టులో చేసిన ప్రయత్నాల ఆధారంగా ఈ సిరీస్ రూపుదిద్దుకుంది.



తారలు... ప్రకటనలతో చిక్కులు

మన దేశంలో సినీ నటీ నటులకు ఉన్న క్రేజ్ మరెవ్వరికీ ఉండదు. అందుకే వారి ద్వారా వినియోగదారులను ఆకర్షించటానికి అనేక కంపెనీలు పోటీ పడుతూ ఉంటాయి. సబ్బుల దగ్గర నుంచి రియల్ ఎస్టేట్ దాకా క్రిప్టో కరెన్సీ దగ్గర నుంచి ఆన్‌లైన్ గేమింగ్ దాకా అనేక కంపెనీల ప్రకటనలలో మనకు సినీ నటీ నటులు కనిపిస్తూ ఉంటారు. ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్ ప్రకటనలు బాగా విస్తరించిన తర్వాత గేమింగ్ యాప్‌లకు.. క్రిప్టో కరెన్సీ స్కీమ్‌ల ప్రకటనలలో కూడా హీరో హీరోయిన్లు కనిపించటం మొదలుపెట్టారు. ఎప్పుడైనా ఈ స్కీమ్‌లు స్కామ్‌లుగా మారితే వారు ఇబ్బందుల్లో పడుతున్నారు.

తాజాగా తమిళనాడు, పుదుచ్చేరిలలో బయట పడిన క్రిప్టో కరెన్సీ స్కామ్‌లో హీరోయిన్లు కాజల్, తమన్నాలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ నోటీసులు ఇవ్వటంతో ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది.

కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి భారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి. రేడియోలు, టీవీలు, ఆన్‌లైన్‌లో రకరకాల ప్రకటనలు ప్రసారం చేస్తూ వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుంటాయి. స్టార్ హీరోలు, హీరోయిన్లు, పేరున్న క్యారెక్టర్ ఆర్టిస్టులు, క్రీడాకరులు, ఇతర సెలెబ్రిటీలతో వాణిజ్య ప్రకటనలు రూపొందించి ప్రచారం చేస్తుంటాయి. వీటి ద్వారా వచ్చే ఆదాయం కూడా ఎక్కువే! ఉదాహరణకు తెలుగులో టాప్ హీరోలకు ఒక ప్రకటనలో నటిస్తే- రెండు నుంచి మూడు కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. ఏడాది మొత్తం ఆ కంపెనీ వీరి ఫోటోలను, వీడియోలను తమ ప్రకటనలలో వాడుకుంటుంది. దీని వల్ల కంపెనీకి పట్ల వినియోగదారులు ఆకర్షితులవుతారు. అదే సమయంలో హీరో, హీరోయిన్లు టెలివిజన్‌లోను, ఆన్‌లైన్‌లోను ప్రేక్షకులకు కనిపిస్తూ ఉంటారు. దీని వల్ల వారి సినిమాలు విడుదల కావటానికి సమయం పట్టినా ప్రేక్షకులు వారిని మర్చిపోరు. అయితే ఎలాంటి ప్రకటనలలో నటీ నటులు నటించాలి? వారికి సామాజిక బాధ్యత ఉండదా? సమాజానికి కీడు చేసే ప్రకటనలలో ఎందుకు నటించాలి? అనే ప్రశ్నలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా ఉత్పన్నమవుతున్నాయి. తాజాగా కోటా (రాజస్థాన్) జిల్లా వినియోగదారుల కోర్టు బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, అజయ్ దేవ్‌గన్, టైగర్ ష్రాఫ్‌లు 'విమల్ పాన్ మసాల' ప్రకటనలలో నటించినందుకు వారికి సమన్లు జారీ చేసింది.

అభిమానులను దృష్టిలో...

మన దేశంలో హీరో, హీరోయిన్లను కోట్ల మంది ఆరాధిస్తూ ఉంటారు. వారిని అభిమానిస్తూ ఉంటారు. నిరంతరం వారిని ఫాలో అవుతూ ఉంటారు. వారు చెప్పిన ప్రతి మాట నిజమని నమ్ముతూ ఉంటారు. అందువల్ల హీరోహీరోయిన్లు తాము చేసే ప్రతి పనిని అభిమానులు గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారి అభిమతానికి.. వారికి హాని చేసే కార్యకలాపాలలో పాల్గొకూడదని నిర్ణయించుకోవాలి. అప్పుడే వారికి ఉన్న విశ్వసనీయత పెరుగుతుంది.

చిక్కులు తప్పవు...

మన దేశంలో మద్యం, సిగరెట్టు ప్రకటనలపై నిషేధం ఉంది. కానీ రియల్ ఎస్టేట్, బెట్టింగ్ యాప్‌లు, క్రిప్టో కరెన్సీ ప్రకటనలపై నిషేధం లేదు. ఇంటర్నెట్ ప్రతి ఇంటికి వ్యాపించిన తర్వాత.. ప్రతి వ్యక్తి చేతిలో స్మార్ట్ ఫోన్ సామాన్యమయిపోయిన తర్వాత ఈ తరహా ప్రకటనలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. స్మార్ట్‌ఫోన్లలో వీటిని చూసే వారి సంఖ్య పెరిగింది. దీనితో ఈ కంపెనీలు సెలబ్రెటీలకు ఎక్కువ సొమ్ము చెల్లించి ప్రకటనలలో నటించమని కోరుతున్నారు. కొందరు నటీనటులు తెలిసో.. తెలియకో.. ఈ ప్రకటనల వలలో చిక్కుకుంటున్నారు.

గత ఏడాది దేశాన్ని కుదిపేసిన మహదేవ్ బెట్టింగ్ యాప్‌లో అనేక మంది సెలబ్రెటీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ప్రశ్నించింది. రణబీర్‌కపూర్, శ్రద్ధకపూర్, తమన్నా మొదలైన వారు కూడా ఈ సెలబ్రిటీలలో ఉన్నారు. అయితే ఈ విషయంలో చట్టాలు కూడా సమగ్రంగా లేవు. "ఒక ఉత్పత్తికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఒక హీరో ఉన్నాడనుకుందాం. ఆ ఉత్పత్తి వల్ల వినియోగదారులకు ఏదైనా నష్టం జరిగితే చట్టపరంగా ఆ హీరోకి ఎటువంటి సంబధం ఉండదు. ఈ విషయం అన్ని అగ్రిమెంట్‌లలో స్పష్టంగా పేర్కొంటారు. కానీ కంపెనీ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిపినప్పుడు.. హీరోకి ఇచ్చిన సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అప్పుడు ఈడీ అధికారులు ఆయనను ప్రశ్నిస్తారు. ఇక ఒక ప్రకటనలో నటించాలా వద్దా అనే అంశం ఆ హీరోకి ఉన్న నైతికతపై ఆధారపడి ఉంటుంది" అంటారు ఈ తరహా వ్యవహారాలను చూసే న్యాయవాది కావ్య. ఈ మధ్య కాలంలో కుర్ర హీరోలు తమ ఇమేజ్‌ను దెబ్బతీసే ఈ తరహా చర్యలకు పాల్పడటం లేదు. "ఎందుకంటే- ఒక ప్రకటన వచ్చిన వెంటనే లక్షల మందికి చేరిపోతుంది. వెంటనే ఇంటర్నెట్‌లో దానిపై చర్చ మొదలవుతుంది. ఎవరైనా నైతికంగా తప్పు పనిచేస్తే ఈ మధ్యకాలంలో నెటిజెన్స్ ఊరుకోవటం లేదు. వీరి ఒత్తిడి విపరీతంగా ఉంటోంది. దీనితో ఎక్కువ మంది ఒకటికి రెండు సార్లు జాగ్రత్తగా చూసుకొని కాని ప్రకటనలలో నటించటం లేదు" అంటారు ఒక ప్రొడక్షన్ హౌస్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న సంతోష్. బాలీవుడ్ హీరోలు అనిల్ కపూర్, కార్తీక్ ఆర్యన్, జాన్ అబ్రహం.. శాండిల్‌వుడ్‌కు చెందిన యష్. టాలీవుడ్‌లో అల్లు అర్జున్ వంటి వారు... పొగాకు ఉత్పత్తుల ప్రకటనలలో నటించబోమని ఖరాఖండిగా చెప్పేశారు.

సాధారణంగా సినిమాలకు కొన్ని కమర్షియల్ ఫార్ములాలు ఉంటాయి. దర్శకులందరూ ఈ ఫార్ములాలనే నమ్ముకొని సినిమాలు తీస్తూ ఉంటారు. ఈ ఫార్ములాలకు భిన్నంగా... ఎవరూ ఊహించని రీతిలో సినిమాలు తీసిన దర్శకులు అతి కొద్దిమంది మాత్రమే ఉంటారు. అలాంటి వారిలో హాలీవుడ్ దర్శకుడు హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ సినిమాలకు ఆద్యుడుగా భావించే హిచ్‌కాక్‌ను ఇప్పటికీ ఎంతోమంది దర్శకులు అనుకరిస్తూ ఉంటారు. సైకో... రెయిర్ విండో... ఇలా మొత్తం 53 సినిమాలు తీసిన హిచ్‌కాక్ 125 జయంతి సందర్భంగా తెలుగులో పులగం చిన్నారాయణ, రవి పాడి రాసిన 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' అనే పుస్తకం విడుదలయింది. 45 మంది దర్శకులు, ఏడుగురు రచయితలు, పదిమంది జర్నలిస్టులు హిచ్‌కాక్ గురించి రాసిన వ్యాసాల సమాహారమిది. దీనిలోని ఆసక్తికరమైన ఒక భాగం 'నవ్య' పాఠకుల కోసం.

మార్మికతే హిచ్‌కాక్ శైలి



హిచ్‌కాక్‌ని అందరూ పొగుడుతారు కానీ... ఆయన సినిమాల్లో మహిళలను చూపించే తీరు, చిత్రీకరణలపై చాలా విమర్శలు ఉన్నాయి. దీన్ని సరిగ్గా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కథ చెప్పే తీరులో ప్రతి దర్శకుడికి లేదా దర్శకురాలికి ఒక బాణీ ఉంటుంది. పాత్రలు, వాళ్ల భావాలు, అంతర్మథనం మీద కొంత మంది దృష్టి పెడితే... మరికొందరు శిల్పం మీద పెడతారు. ఏం చెప్పాలి అనేది ఒక ముఖ్య విషయం అయితే... అదే విషయాన్ని ఎలా చెప్పాలి అనే దగ్గర కచ్చితమైన శిల్పం లేకపోతే వ్యవహారం నడవదు. ఆత్మకీ, ఆకారానికీ ఉన్న సంబంధం లాంటిదన్న మాట! సినిమా కళలో శిల్పం గురించి మాట్లాడాలంటే చాలా ఉంది. ఇక్కడ హిచ్‌కాక్ వరకే పరిమితమవుతూ... శిల్పాన్ని ఉపయోగిస్తూ ఆయన స్త్రీ పాత్రల చిత్రీకరణలో, కొన్ని ఆలోచనల పరిధుల్లో, మూస భావజాలంలో ఎలా సినిమా కథలు అల్లారో... దానివల్ల కథా వస్తువులో స్త్రీ పాత్రలు ఎంత పరిమితంగా ఉంటాయో అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం! ఇందులో భాగంగా సినిమా క్రాఫ్ట్, మనో విశ్లేషణ, హిచ్‌కాక్ శైలి-ఆలోచనా పటిమ-సృజనాత్మకతతో పాటు స్త్రీపాత్రలు-వాటి ఉద్రేక ఉద్విగ్న క్షణాలను కథాపరంగా ఎలా అర్థం చేసుకోవాలో విశదీకరించే ప్రయత్నం చేస్తాను. ఇందుకోసం రెబెక్కా, బర్డ్స్, వర్టిగో చిత్రాల విశ్లేషణ పనికివస్తుంది.

మనోవిశ్లేషణ... సినిమాలు

పురుషులకు స్త్రీలంటే కొన్ని విషయాల్లో ఎంత మోజు ఉంటుందో వాళ్లంటే అంతే అసహ్యం, ద్వేషం, కోపం ఉంటాయనేది శాస్త్రీయంగా, చారిత్రకంగా నిరూపితమైంది. ఇలాంటి స్త్రీ ద్వేషాన్ని, ఏహ్యభావాన్ని 'మిసోజిని'గా పేర్కొంటారు. ఇది గిరి గీసినట్టుగా ఒకే విధంగా ఒకే రూపంలో ప్రకటితం కాదు. పురుషులకు... వాళ్లు అలా ఉంటారనేది తెలిసినా తెలియకపోయినా దాన్నుంచి తప్పించుకోలేరన్నది వాస్తవం. మిసోజినికి మూల కారణం... అధికారం చెలాయించే హక్కు, మంచి-చెడు నిర్ణయించే విషయంలో తేడా వస్తే పురుషులకు వచ్చే అక్కసు, ద్వేషం, చెప్పలేని అసహనంలోంచి పుట్టుకొచ్చే ఒక జబ్బు.



ఇది స్త్రీలలో ఉండదా? అంటే తప్పకుండా ఉండవచ్చు. కానీ ఈ అసహనం అనేది వ్యవస్థాగత రూపంలో ఆడవాళ్ల ప్రవర్తనని, వ్యక్తిత్వాన్ని నియంత్రించే విధంగా ఉంటాయి. స్త్రీలు కూడా ఇందులో తమకు తామే పార్టిసిపేట్ చేసేలా సంస్కృతి, సంప్రదాయాలు దోహదం చేస్తాయి. పురుషులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దీనికి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. దానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యమైంది మాత్రం స్త్రీ లైంగికత్వం. స్త్రీ అంటే ఆమె ఒళ్లు, పెళ్లి, కడుపు... వీటిని నియంత్రించే అనేక సాధనాలు సమాజంలో కుటుంబ వ్యవస్థ, నీతి నియమాల రూపంలో ఉన్నాయి. స్త్రీలు పద్ధతిగా ఉండకపోతే సమాజం నాశనం అయిపోవచ్చు అనే ప్రాతిపదిక నుంచి భయం, స్త్రీ ద్వేషం, ఎగతాళి, అసహనం కనిపిస్తూ ఉంటాయి. ఈ భావాలను పురుషులే ఎప్పుడూ ప్రదర్శిస్తారని కాదు ఇక్కడి ఉద్దేశం! సమాజంలో అనేక ఆలోచనలు, వ్యవహారాలు, ఉద్దేశాల వెనక ఈ లెక్కలు ఉన్నాయని చెప్పడమే. శక్తియుక్తుల గురించి నిత్యజీవితంలో వేసే అంచనాలు... స్త్రీలను ఉత్తేజపరిచేవి తక్కువగా, కించపరిచేవి ఎక్కువగా ఉంటాయి. వాళ్ల పోరాటాలు, వాదనలు ఒక్కోసారి వాళ్లను న్యూరాటిక్ మనుషుల్లా, వెర్రివాళ్లలా, మూర్ఖుల్లా, తెలివిలేని వాళ్లలా చూపుతాయి.

హిచ్‌కాక్ కథల్లో ఇలాంటి విషయాలు ఉంటాయి. లేత చిగురుటాకులా వణికిపోయే కొత్త పెళ్లికూతురు, భర్త అనునయ వాక్యాల కోసం ఎదురు చూడడం, దాని బదులు ఎదురు విమర్శలు ఎదుర్కోవడం... మనకి రెబెక్కా సినిమాలో కనిపిస్తుంది. భర్తకు చెందిన ఎస్టేట్ అంతటినీ చూసుకునే మిస్సెస్ డాన్వర్స్, మొదటి భార్య రెబెక్కాకు దగ్గర వ్యక్తి. చనిపోయిన రెబెక్కా గురించి పదేపదే గుర్తుచేసి పిచ్చెక్కించే స్థాయికి తీసుకువెళుతుంది. మిస్సెస్ డాన్వర్స్ ఎంతో తెలివిగా ఈ కొత్త పెళ్లికూతురు ఆత్మహత్యకు ప్రయత్నించేదాకా ప్రేరేపిస్తుంది. అదృష్టంకొద్దీ అది త్రుటిలో తప్పిపోతుంది. భర్త ఒప్పుకోలుగా తనే రెబెక్కా చావుకి కారణమని చెప్పడం, అది పూర్తిగా నిజం కాదని హిచ్‌కాక్ మనకి తెలియజేయడం, భార్యభర్తలు తగలబడుతున్న ఎస్టేట్‌లో మిసెస్ డాన్వర్స్ కూడా తగలబడుతూ చూస్తుండడంతో తిరిగి కలవడం... కథ సుఖాంతం అవుతుంది.

ఇందులో ఈ పెళ్లికూతురు స్వతంత్రంగా ఉండాలనుకునే ఏ ప్రయత్నమూ ఫలించదు. ఆమె ఎలా ఉండాలో, ఆమెలోని అమాయకత్వం, మంచితనం ఎంతవరకూ ఉండాలో అతను నియంత్రిస్తూ ఉంటాడు. అతని ప్రేమ పొందడం ఆమెకి అవసరం. ఆమెని పొందడం అతనిక్కూడా అవసరం. అయితే ఇద్దరి హేతువులు భిన్నమైనవి. హిచ్‌కాక్ భావజాలంలో స్త్రీలు అందంగా కనిపించేందుకు భీతావహలు అవుతూ వెర్రి ధైర్యం ప్రదర్శిస్తారు. ఎదురు దెబ్బలు తింటారు. రక్షింపబడతారు... కథ ముగుస్తుంది. రెబెక్కా కథ ఒక విధమైన గాతిక్ రొమాన్స్‌కి నిదర్శనం.

సినిమాని కళ అని ఎందుకు అనాలి?

సినిమా బహుధా విచిత్రమైన కళ. భలే తమాషాగా చూపిస్తుంది ప్రపంచాన్ని. కనిపించని విషయాల్ని తేల్చి చెపుతూ కంటికి గారడీ చేస్తుంది. మనసుకి మంచి పని పెడుతుంది. ఇదంతా ఎలా సాధ్యం?

ప్రతి ఫిల్మ్ ఫ్రేమ్ ఒక చిన్న ప్రపంచం. దీన్ని నింపడంలో డైరెక్టర్... ఇతర టెక్నీషియన్ల సహాయంతో అనేక పద్ధతులు అవలంబిస్తారు. ఒక ఫ్రేమ్‌లో అన్నీ అరేంజ్ చేయడమంటే... ఏ వస్తువు కనిపించాలి, ఎవరు ప్రధానంగా కనపడాలి, ఎవరిమీద ఎక్కువ వెలుగు పడాలి అనేవాటిని ముఖ్యంగా చూసుకోవాలి. ప్రతి షాట్ రెండోదానితో ముడిపడి ఉంటుంది. కాబట్టి దేనికి దాన్ని విడిగా ఆలోచిస్తే సరిపోదు. విడివిడిగా షాట్ తీసే క్రమంలో ప్రతి అంశాన్ని ఒడుపుగా నిక్షిప్తం చేయాలి. అందుకే ఇక్కడ కొలాబరేషన్ అనే మాటను ముఖ్యంగా వాడాలి. ఎందుకంటే దర్శకుడు/దర్శకురాలు ఒక్కరే ఏమీ చేయలేరు. కానీ తన ఆలోచనకి రూపం ఇచ్చే క్రమంలో స్పష్టంగా పాయింట్ ఆఫ్ వ్యూ గురించి ఇమేజ్ గురించి ఆలోచించుకుని దాన్ని టెక్నీషియన్ల సహాయంతో తెరకెక్కించే ప్రయత్నం చేయాలి. ఇక్కడ పాయింట్ ఆఫ్ వ్యూ అనేది చాలా ముఖ్యం. ఎవరి దృక్కోణంలో కథ ముందుకు నడవాలి అనే నిర్ణయం దర్శకుడిది. ఇక్కడ హిచ్‌కాక్ తలపండినవాడు

దృక్కోణం మార్మికతతోనే చిత్రకథ రక్తికట్టిస్తుంది. దీనికి లైటింగ్ రక్తికట్టిస్తుంది. ఏది కనిపించేలా లైట్ చేశాము అనే కాదు, ఏది కనిపించకుండా లైట్ చేశాము అనే దానిలో ఉంటుంది కళ. అలాగే క్లోజప్ కూడా సహకరిస్తుంది. ఫ్రేమ్‌లో ఎడమ వైపు భాగం చాలా ముఖ్యం. దాని యాంగిల్ ద్వారా... ఒక నీడ, ఒక వెలుగు రేఖ, ఒక బ్రైట్ లైట్ లాంటి వాటి సహాయంతో ప్రేక్షకులకి ఎటు చూడాలో, ఏమి అనుమానించాలో సిగ్నల్ ఇవ్వవచ్చు. ఇవికాక, కలర్ ఫిల్టర్స్ స్పెషల్ ఎఫెక్ట్స్ మొదలైనవాటి ఆధారంగా కథాంశాలను థ్రిల్లింగ్‌గా విశదీకరించవచ్చు. ముఖ్యంగా భయం, భీతి, ప్రమాదం లాంటి వాటిని.

- ఇంద్రగంటి కిరణ్మయి

ఇలా చేస్తే నల్లని వలయాలు మాయం

అలసట, ఒత్తిడి, నిద్రలేమి లాంటి కారణాలవల్ల కళ్ల కింద నల్లని వలయాలు ఏర్పడుతూ ఉంటాయి. మంచి పోషకాహారం తీసుకోవడంతోపాటు కొన్ని చిట్కాలు పాటించి వీటిని పోగొట్టుకోవచ్చు.

- ఒక ఐస్ ముక్కను తీసుకుని పలుచని రుమాలులో చుట్టి దాంతో కళ్లకింద మెల్లగా రుద్దాలి. ప్రతిరోజూ రాత్రి పడుకునేముందు ఇలా చేస్తూ ఉంటే కళ్ల అలసట తగ్గి క్రమంగా నల్లని వలయాలు మాయమవుతాయి.
- కీరా దోసకాయ లేదా బంగాళదుంపను చక్రాల్లా కోసి వాటిని కళ్ల మీద పెట్టుకుని అర గంట విశ్రాంతి తీసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే కళ్ల కింద రక్త ప్రసరణ మెరుగుపడి నలుపుదనం తగ్గుతుంది.
- ఎర్రని టమాటాను శుభ్రంగా కడిగి మధ్యకు కోసి గట్టిగా పిండితే రసం వస్తుంది. ఇందులో దూదిని ముంచి దాంతో కళ్ల చుట్టూ సున్నితంగా అద్దాలి. పది నిమిషాల తరవాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. టమాటాను చక్రాలుగా తరిగి వాటిని కళ్లమీద పెట్టుకున్నా మంచి ఫలితం కనిపిస్తుంది.



- ఒక గిన్నెలో ఒక చెంచా బాదం నూనె, ఒక చెంచా ఇ విటమిన్ నూనె వేసి బాగా కలపాలి. రాత్రి పడుకునేముందు ఈ మిశ్రమంతో కళ్ల చుట్టూ మర్దన చేయాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు రోజులకు ఒకసారి చేస్తూ ఉంటే వారం రోజుల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.
- వాడేసిన టీ బ్యాగ్‌లను ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇవి చల్లగా అయ్యాక వాటిని కళ్ల మీద పెట్టుకుని పది నిమిషాలు ఉంచుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే కళ్ల కింద నలుపు తగ్గిపోతుంది.
- రెండు చెంచాల కొబ్బరి నూనెలో ఒక చెంచా కలబంద గుజ్జు కలిపి ఈ మిశ్రమాన్ని కళ్ల చుట్టూ పరచాలి. అరగంట తరవాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మూడు రోజులపాటు ఇలా చేస్తే కళ్ల కింద నల్లని వలయాలు తగ్గిపోతాయి.

ఔషధాల నిధి... జామ




రోజుకి ఒక జామ కాయ తింటే అనారోగ్యం దరిచేరదని నిపుణులు చెబుతున్నారు. అందరికీ అందుబాటులో ఉండే జామకాయలు తినడంవల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

- జామకాయలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ సజావుగా జరిగేందుకు తోడ్పడుతుంది. మలబద్ధకం రాకుండా చేస్తుంది.
- మధుమేహం ఉన్నవారు... రోజుకి ఒక జామ కాయ తింటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది.
- జామకాయలో బి6, నియాసిన్ విటమిన్లు ఉంటాయి. ఇవి మెదడుకి రక్తప్రసరణను పెంచుతాయి. ప్రతిరోజూ జామకాయలు తినడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- తరచూ జామకాయలు తినడం వల్ల శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. దీంతో శరీరంలో వాతం, వాపులు, కీళ్ల నొప్పులు తగ్గుతాయి. జామలోని ఎ విటమిన్... కంటి చూపుని మెరుగుపరుస్తుంది.
- అల్పాహారంలో జామకాయను చేర్చుకుంటే గుండె జబ్బులు రావు. దీనిలోని పొటాషియం రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.
- జామకాయను తరచూ తింటూ ఉంటే చర్మం తేమతో నిండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. దీనిలోని సి విటమిన్ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో ముఖం మీద మొటిమలు, గుల్లలు, ముడతలు రాకుండా ఉంటాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- సాయంత్రం వేళ జామకాయ ముక్కలు తింటే అలసట తీరుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. జామలోని మెగ్నీషియం ప్రభావవంతంగా పనిచేసి రాత్రిపూట నిద్ర బాగా పట్టేలా చేస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.



ఆంధ్రజ్యోతి
చిత్రజ్యోతి
SINCE 1965
హైదరాబాద్ ● ఆదివారం 2 మార్చి 2025




హిమాలయాల్లో అన్వేషణ

నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న చిత్రం 'అఖండ 2: తాండవం'. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'అఖండ' చిత్రానికి ఇది కొనసాగింపు. ఎమ్.తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం 'అఖండ 2' చిత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాల్లో కొన్ని ఎక్స్‌ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి దర్శకుడు సిద్ధమవుతున్నారు. దీనికోసం హిమాలయాల్లో లోకేషన్ల అన్వేషణలో ఉన్నారు బోయపాటి. అక్కడ తెరకెక్కించబోయే సన్నివేశాలు ఈ సినిమాకు ప్రత్యేకాకర్షణగా ఉంటాయని యూనిట్ తెలిపింది. సంయుక్త కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఆది పినిశెట్టి ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: సి.రామ్‌ప్రసాద్, సంతోష్ డి.

ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

- ఎస్.ఎస్.రాజమౌళి



సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్.కీరవాణి ఈ నెల 22న హైదరాబాద్ హైటెక్స్‌లో 'నా టూర్ ఎమ్.ఎమ్.కే' అనే సంగీత ప్రదర్శనను నిర్వహించనున్న సంగతి విదితమే. ఈ సంగీతం ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎక్స్ వేదికగా విడుదల చేసిన ఓ వీడియోలో తెలిపారు. "అన్నయ్య కీరవాణి నిర్వహించనున్న సంగీత ప్రదర్శన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ కచేరిలో చాలా మంది గాయకులు అన్నయ్య సంగీతం అందించిన సినిమాల్లోని పాటలతో అలరించనున్నారు. ఇందులో నా సినిమాల్లోని సూపర్ హిట్ పాటలు కూడా ఉన్నాయి. నా కోరిక ఏంటంటే అన్నయ్య కీరవాణి సినిమాల్లోని ఓఎస్టీలను కూడా ప్రదర్శించాలని. అలాగే ఆయన లైవ్‌లో పాడాలని డిమాండ్ చేస్తున్నా" అని పేర్కొన్నారు.



'కన్నా.. నీ ప్రేమ సంద్రమే'

కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా విశ్వకరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దిల్‌రూబా'. రుక్సర్ ధిల్లాన్ కథానాయిక. రవి, జోజో జోస్, రాకేశ్ రెడ్డి, సారెగమ నిర్మిస్తున్నారు. ఈ నెల 14న హోలీ సందర్భంగా సినిమాను విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు రెస్పాన్స్ వచ్చింది. తాజాగా, ఈ చిత్రం నుంచి మూడో పాటను విడుదల చేశారు మేకర్స్. 'కన్నా.. నీ ప్రేమ సంద్రమే. నేను నీ తీరమే. కన్నా.. నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే' అంటూ సాగే ఈ గీతాన్ని భాస్కరభట్ల రవికుమార్, విశ్వకరుణ్ రచించారు.

ఉత్కంఠభరితంగా..



కుంచాకో బోబన్ నటించిన మలయాళ చిత్రం 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'. ఇటీవలె విడుదలై బాక్సాఫీసు వద్ద విజయవంతమైంది. ప్రియమణి కథానాయికగా నటించగా, జగదీశ్, విశాక్ నాయర్ కీలక పాత్రలు పోషించారు. జీతు అష్రఫ్ దర్శకత్వం వహించారు. ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం తెలుగులో ఈ నెల 7న విడుదల కానుంది. ఈ4 ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హక్కులను సొంతం చేసుకోగా, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేస్తున్నారు.

రెడ్ డ్రాగన్ అజిత్



ఇటీవలె విడుదలైన 'పట్టుదల' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు తమిళ నటుడు అజిత్‌కుమార్. ఆయన కథానాయకుడిగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. త్రిష కథానాయిక. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రెడ్ డ్రాగన్‌గా శక్తిమంతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు. 'నువ్వు ఎంతమంచివాడివైనా.. ఈ ప్రపంచం నిన్ను చెడుగా మార్చేస్తుంది' అని అజిత్ చెప్పిన డైలాగ్.. పోరాట ఘట్టాలు, విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఏప్రిల్ 10న సినిమా విడుదల కానుంది.

సవాల్ చేయకు చంపేస్తా




ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన చిత్రం 'శివంగి'. దేవరాజ్ భరణి ధరన్ దర్శకత్వంలో నరేశ్‌బాబు పి. నిర్మించారు. ఈ నెల 7న విడుదలవుతోంది. శనివారం చిత్రబృందం 'శివంగి' ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్‌గా సాగింది. 'సత్యభామరా... సవాల్ చేయకు చంపేస్తా' అంటూ ఆనంది చెప్పిన డైలాగ్ ఆమె పాత్ర ఎంత శక్తిమంతంగా ఉండబోతోందో తెలిపింది. వరలక్ష్మీ శరత్‌కుమార్ పోలీస్ పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఏహెచ్ కాషిఫ్, ఎబినేజర్ పాల్.

పోక్సో చట్టం నేపథ్యంలో



హీరో నాని సమర్పణలో రామ్ జగదీశ్ దర్శకత్వం వహించిన చిత్రం 'కోర్ట్ - స్టేట్ వర్సెస్ ఏ నోబడీ'. ప్రశాంతి త్రిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాత. ఈ నెల 14న ఈ చిత్రం విడుదలవుతోంది. శనివారం చిత్ర బృందం ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. పోక్సో చట్టం నేపథ్యంలో కోర్ట్ రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రియదర్శి, శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్ ప్రధాన తారాగణం. సంగీతం: విజయ్ బుల్గానిన్, సినిమాటోగ్రఫీ: దినేశ్ పురుషోత్తమన్.











జీఎస్‌టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లు

- ఫిబ్రవరిలో 9 శాతం వృద్ధి నమోదు
- ఏపీ ఆదాయం రూ.3,817 కోట్లు
- తెలంగాణలో రూ.5,280 కోట్లు

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఫిబ్రవరిలో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) స్థూల వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లకు పెరిగాయి. గత ఏడాది ఇదే నెలకు నమోదైన రూ.1.68 లక్షల కోట్ల వసూళ్లతో పోలిస్తే 9.1 శాతం అధికం. గత నెలలో రూ.20,889 కోట్ల పన్ను రిఫండ్స్ జారీ చేయడం జరిగింది. దాంతో నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.63 లక్షల కోట్లుగా నమోదైంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, గత నెలలో ఆంధ్రప్రదేశ్ జీఎస్‌టీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 4 శాతం వృద్ధి చెంది రూ.3,817 కోట్లకు చేరగా.. తెలంగాణలో ఒక శాతం వృద్ధితో రూ.5,280 కోట్లుగా నమోదైంది. కేంద్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత నెలలో సెంట్రల్ జీఎస్‌టీ రూ.35,204 కోట్లు, స్టేట్ జీఎస్‌టీ రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్‌టీ రూ.90,870 కోట్లుగా నమోదైంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



2వ తేదీ			
హైదరాబాద్	445	విజయవాడ	485
వరంగల్	447	గోదావరి	480
చిత్తూరు	493	విశాఖపట్నం	482
		దజను గుడ్లు రూ. 66	

'సిప్' కొనసాగించాలా.. వద్దా?



స్టాక్ మార్కెట్ ప్రస్తుతం 'బేర్' పట్టులో ఉంది. దాదాపు ఈ ఏడాది ప్రారంభం నుంచే నష్టాల్లో కొనసాగుతూ వస్తోంది. ఈ డౌన్‌ట్రెండ్ ఇంకా ఎంత కాలమో ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. ఫిబ్రవరి నెలలో సెన్సెక్స్ 5.5 శాతానికి పైగా నష్టపోయింది. బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా రూ.40 లక్షల కోట్లకు పైగా ఆవిరైపోయింది. స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీల షేర్లలో ఈ పతనం మరింత ఎక్కువగా ఉంది. మరి ఇలాంటప్పుడు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ విభాగంలో మదుపు చేసే మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) నిర్వహించే క్రమానుగత పెట్టుబడి పథకాల్లో (సిప్) కొనసాగాలా? వద్దా? అనే ప్రశ్న మదుపరుల్లో తలెత్తుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మదుపరులు అనుసరించాల్సిన వ్యూహం ఏమిటో ఓసారి పరిశీలిద్దాం.

పెట్టుబడులు ఆపొద్దు

ప్రస్తుత మార్కెట్ పతనాన్ని చూసి సిప్ ఆపటం ఏ మాత్రం మంచిది కాదు. నెలనెలా అందే సిప్ మొత్తాలను ఫండ్ మేనేజర్లు ఎప్పటికప్పుడు తమదైన పెట్టుబడి వ్యూహంతో మంచి కంపెనీల షేర్లలో మదుపు చేస్తుంటారు. మార్కెట్ ఆటుపోట్లకు లోనైంత మాత్రాన ఈ ఫండ్స్ దీర్ఘకాలిక రాబడులు దెబ్బతింటాయని భావించలేం. కాకపోతే ఇది ఒక కుదుపు మాత్రమే. దీర్ఘకాలిక పొదుపు, సంపద సృష్టికి స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీల షేర్లలో మదుపు చేసే ఎంఎఫ్‌ల 'సిప్' చక్కటి పెట్టుబడి సాధనమనే విషయం మర్చిపోవద్దు. కాకపోతే ఫండ్ పనితీరుతో పాటు ఫండ్ మేనేజర్ ట్రాక్ రికార్డునీ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

దీర్ఘకాలిక పెట్టుబడి

లార్జ్ క్యాప్ షేర్లతో పోలిస్తే చిన్న, మధ్య తరహా కంపెనీల షేర్లలో రాబడులు ఎక్కువ. కాకపోతే ఇందుకు ఓర్పు కూడా అవసరం. మిడ్ అండ్ స్మాల్ క్యాప్ ఫండ్స్‌కూ ఇది వర్తిస్తుంది. కనీసం పదేళ్లపాటైనా ఈ ఫండ్స్‌లో 'సిప్' పెట్టుబడులు కొనసాగిస్తే, పెద్దగా నష్ట భయం లేకుండా బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ రాబడులు పొందవచ్చు.

లిక్విడిటీ

ఏ పెట్టుబడి అయినా అవసరమైనప్పుడు వెంటనే అమ్ముకుని నగదు చేసుకునే సౌలభ్యం ఉండాలి. స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీల షేర్లలో మదుపు చేసే ఈక్విటీ పథకాలకూ ఇది వర్తిస్తుంది. సాధారణంగా ఫండ్ మేనేజర్లు తమ మొత్తం పెట్టుబడుల్లో కనీసం 15 నుంచి 20 శాతం నిధులను నగదు రూపంలో ఉంచుకుంటారు. ఎప్పుడు ఏ రిడెంప్షన్ ఒత్తిడి వచ్చినా తట్టుకునేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయి. మార్కెట్ దిద్దుబాటులో ఉన్నప్పుడు ఇది మరింత అవసరం.

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మదుపరులు ప్రస్తుతం మార్కెట్ పతనంలోనూ చిన్న, మధ్య తరహా కంపెనీల షేర్లలో మదుపు చేసే ఈక్విటీ పథకాల్లో సిప్ పెట్టుబడులు కొనసాగించడమే మంచిది.

గృహ రుణాల వడ్డీ రేట్లు తగ్గాయ్..

రుణగ్రహీతల ముందున్న ఆప్షన్స్ ఏమిటంటే..



గత నెల 7న జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కీలక రెపో వడ్డీ రేటు తగ్గించింది. అప్పటి వరకు 6.5 శాతంగా ఉన్న ఈ వడ్డీ రేటును 6.25 శాతానికి కుదించారు. దీంతో అనేక బ్యాంకులు తమ రెపో ఆధారిత గృహ రుణాల వడ్డీ రేట్లనూ పావు శాతం వరకు కుదించాయి. ఈ తగ్గింపుతో చాలా మంది రుణ గ్రహీతలు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. అయితే చాలా మంది ప్రస్తుతం ఒక సందిగ్ధంలో ఉన్నారు. తగ్గిన వడ్డీ రేట్లకు అనుగుణంగా ఈఎంఐల మొత్తం తగ్గించుకోవాలా? లేక అదే ఈఎంఐలు చెల్లిస్తే రుణ చెల్లింపు కాలపరిమితి తగ్గించుకోవాలా? అనే సందేహంలో ఉన్నారు. పెద్దగా ఆర్థిక ఇబ్బందులు లేని గృహ రుణ గ్రహీతలు అదే ఈఎంఐలతో రుణ చెల్లింపు గడువు తగ్గించుకోవడమే మంచిదని నిపుణుల సూచన. గత నెల 26వ తేదీ నాటికి వివిధ బ్యాంకులు రూ.75 లక్షలకు మించిన రెపో ఆధారిత గృహ రుణాలపై వసూలు చేస్తున్న వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి. ఆ వివరాలు మీ కోసం..

ప్రభుత్వ రంగ బ్యాంకులు	వడ్డీ రేటు (%)
ఎస్‌బీఐ	8.25-9.40
బీఓబీ	8.40-10.65
యూబీఐ	8.10-10.65
పీఎన్‌బీ	8.15-9.90
బ్యాంక్ ఆఫ్ ఇండియా	8.30-10.85
కెనరా బ్యాంక్	8.15-10.90
యూకో బ్యాంక్	8.30 నుంచి
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	8.10-10.90
పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్	8.35-9.85
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్	8.15-10.75
ఇండియన్ బ్యాంక్	8.15-9.55
ప్రైవేట్ బ్యాంకులు	
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	8.7 నుంచి
ఐసీఐసీఐ బ్యాంక్	8.75 నుంచి
యాక్సిస్ బ్యాంక్	8.75-9.65
కోటక్ మహీంద్రా బ్యాంక్	8.75 నుంచి
హెచ్ఎస్‌బీసీ బ్యాంక్	8.5 నుంచి
సౌత్ ఇండియన్ బ్యాంక్	8.5 నుంచి
కరూర్ వైశ్యా బ్యాంక్	8.79-9.44
ఫెడరల్ బ్యాంక్	8.55 నుంచి
ధనలక్ష్మి బ్యాంక్	8.75 నుంచి
టీఎంబీ	8.60-9.95
బంధన్ బ్యాంక్	9.16-13.33
ఆర్‌బీఎల్ బ్యాంక్	9 నుంచి
సీఎస్‌బీ బ్యాంక్	10.24-12.09
సిటీ యూనియన్ బ్యాంక్	10.15-14.05

వాయిదాల పద్ధతిలో వస్తువులు కొనుగోలు చేస్తుంటే?

ఇదీ GST



రాంబాబు గొండాల

ఇటీవలి కాలంలో రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, ఏసీ వంటి గృహోపకరణాలతో పాటు కారు, మోటార్ సైకిల్ వంటి వాహనాల కొనుగోళ్లు ఎక్కువయ్యాయి. ఒకప్పుడు లగ్జరీగా భావించే అనేక వస్తువులు నేడు నిత్యావసరాలుగా మారాయి. మారుతున్న కాలంతో పాటు ప్రజల జీవనశైలి, అభిరుచులు కూడా మారాయి. కొనుగోలు శక్తి పెరిగింది. అన్నిటికి మించి ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే సులభ వాయిదా పద్ధతులు ఇప్పుడు వ్యాపారస్తులతో పాటు ప్రైవేట్ ఉద్యోగులకు అందుబాటులోకి వచ్చాయి.

మరోవైపు రోజురోజుకు టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. దీంతో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్ వంటి వాటిని రెండు మూడేళ్లలోనే మార్చివేసి సాంకేతికతకు అనుగుణంగా ఉన్న కొత్త వాటిని కొనేందుకు యువత ఆసక్తి చూపుతోంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రానిక్ షోరూమ్స్, షాపింగ్ మాల్స్ సులభ వాయిదా పద్ధతిలో ఆయా వస్తువులను అందించటానికి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నాయి. కొన్ని దుకాణాలు తామే స్వయంగా ఫైనాన్స్ సదుపాయాలు అందిస్తుండగా మరికొన్ని దుకాణాలు బయటి సంస్థల నుంచి ఫైనాన్స్ అందించే ఏర్పాట్లు చేస్తున్నాయి. కొనుగోలుదారుడు కొన్న వస్తువును బట్టి, అతని ఆదాయాన్ని బట్టి ఆయా వస్తువులు రుణం ద్వారా తీసుకునే అవకాశాలు కల్పిస్తున్నాయి. అలాగే నెలవారీ వాయిదా (ఈఎంఐ) ఎంత చెల్లించాలి అనేది నిర్ణయిస్తారు. ప్రతి నెల గడువు లోపు ఆయా వాయిదాలను చెల్లించాల్సి ఉంటుంది. ఏదైనా కారణంతో చెల్లింపుల్లో జాప్యం జరిగితే పెనాల్టీ కింద కొంత మొత్తం వసూలు చేయటం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో అదనపు వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. మరి ఇలాంటి సందర్భాల్లో అదనంగా వసూలు చేసే మొత్తం మీద జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుందా? దీనికి సంబంధించిన విధివిధానాలు కింద ఉదాహరణ ద్వారా తెలుసుకుందాం.

సృజన్ అనే ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.. ఐఫోన్ మొబైల్‌ను రూ.లక్ష వెచ్చించి ఒక ఎలక్ట్రానిక్ షోరూమ్‌లో కొనుగోలు చేశాడనుకుందాం. దీని కోసం అతడు ఈఎంఐ సదుపాయాన్ని వాడుకున్నాడు. దీని ప్రకారం ప్రతి నెల 5వ తేదీ నెలవారీ వాయిదా చెల్లించాలి. ఈ విధంగా నెలకు రూ.9,000 చొప్పున 12 నెలలు అంటే ఏడాది పాటు చెల్లించాలి. అంటే రూ.లక్షకు గాను రూ.1,08,000 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ నిర్ణీత గడువు లోపులో నెలవారీ వాయిదా కట్టలేకపోతే పెనాల్టీ కింద నెలకు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ఇలా పెనాల్టీ కింద వసూలు చేసిన మొత్తంపైన జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుందా అని.

పెనాల్టీ కింద వసూలు చేసిన మొత్తం పైన జీఎస్‌టీ వర్తిస్తుందా లేదా అనేది రుణ సదుపాయం ఎవరు కల్పించారనే విషయంపై ఆధారపడి ఉంటుంది. అంటే దుకాణాదారుడే ఆయా వస్తువులను కొనుగోలు చేయటానికి స్వయంగా రుణం ఇచ్చి నెలనెలా తనే వాయిదాలను స్వీకరిస్తుంటే.. అలాంటి సందర్భాల్లో వసూలు చేసే పెనాల్టీ లేదా అదనపు వడ్డీల మీద కచ్చితంగా జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. అలాకాకుండా పైన చెప్పిన విధంగా మాల్స్ లేదా పెద్ద షోరూమ్‌ల యజమానులు తమ కొనుగోలుదారులకు రుణ సదుపాయం కల్పించటానికి బయటి ఫైనాన్స్ సంస్థలతో ఒప్పందం కలిగి ఉంటాయి. దీని ప్రకారం కొనుగోలుదారుడికి ఆయా ఫైనాన్స్ సంస్థలు వస్తువులను కొనటానికి ఫైనాన్స్ చేస్తుంటాయి.

ఉదాహరణకు పైన చెప్పినట్టు కాకుండా సృజన్ బయటి సంస్థ నుంచి రూ.లక్ష రుణం తీసుకున్నాడనుకుందాం. మిగతా నియమ నిబంధనలు మాత్రం అదే విధంగా ఉన్నాయి. అంటే ప్రతి నెలా చెల్లించాల్సిన మొత్తం రూ.9,000. కాలవ్యవధి 12 నెలలు. ఇక్కడ కూడా ఆలస్యం జరిగినప్పుడు రూ.500 ఆ సంస్థకు చెల్లించాలి. ఇలాంటి సందర్భాల్లో జాప్యానికి చెల్లించే పెనాల్టీ మొత్తం మీద జీఎస్‌టీ వర్తించదు. అంటే అమ్మకం జరిగినప్పుడు అమ్మకందారుడు.. కొనుగోలుదారుడి నుంచి వసూలు చేసే మొత్తంలో అసలుతో పాటుగా ఏదేనీ వడ్డీ, అపరాధ రుసుము, జరిమానా ఉంటే ఆ మొత్తం మీద కూడా జీఎస్‌టీ వర్తిస్తుంది.

అలాకాకుండా అమ్మకం లేకుండా కేవలం రుణం అంటే ఫైనాన్స్ ఇచ్చే సందర్భాల్లో వసూలు చేసే జరిమానాలకు ఎలాంటి జీఎస్‌టీ వర్తించదు. ఈ తేడాను సదరు కొనుగోలుదారులు, ఫైనాన్స్ అందించే వ్యక్తులు లేదా సంస్థలు గ్రహించాలి.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	95	విజయవాడ	96
వరంగల్	95	గుంటూరు	96
కరీంనగర్	95	ఒంగోలు	96
మహబూబ్‌నగర్	95	చిత్తూరు	87
కర్నూలు	95	నెల్లూరు	92
విశాఖపట్నం	95	అనంతపురం	92
గోదావరి	96		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	86,620 ▼	79,400 ▼	1,05,000 ▼
విజయవాడ	87,400 ▼	82,500 ▼	96,500 ▼
విశాఖపట్నం	84,430 ▼	77,390 ▼	94,230 ▼
రాజమండ్రి	86,560 ▼	79,350 ▼	96,500 ▼
ప్రొద్దుటూరు	87,400 ▼	80,930 ▼	96,500 ▼
ముంబై	85,056 ▼	77,911 ▼	93,480 ▼

జట్లన్నీ దుబాయ్‌లోనే..

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రయాణ కష్టాలు

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీలో భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరుగుతుండడం ఇతరజట్లకు సమస్యగా మారింది. అసలు ఆడతామో లేదో తెలియని మ్యాచ్‌కోసం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు దుబాయ్ వెళ్లాల్సివస్తోంది. సెమీస్‌కు చేరిన జట్ల విషయంలో స్పష్టత వచ్చినా.. ఎవరితో ఎవరు? అనేది ఇంకా తేలాల్సి ఉంది. మార్చి 4న టీమిండియాతో జరిగే సెమీస్‌లో తలపడే జట్టుకు తగిన ప్రాక్టీస్ లభించేందుకు ముందుగానే మిగతా జట్లను కూడా రప్పిస్తున్నట్టు ఐసీసీ అధికారి తెలిపాడు. ఇప్పటికే ఆసీస్ జట్టు ఇక్కడికి చేరుకుంది. ఇక దక్షిణాఫ్రికా లాహోర్ నుంచి ఆదివారం రానుంది. ఆదివారం భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య ఆఖరి గ్రూప్ మ్యాచ్ జరగనుంది. ఈ ఫలితంతో భారత్ సెమీస్ ప్రత్యర్థి ఎవరో తేలుతుంది. భారత్ గెలిస్తే గ్రూప్ 'ఎ' టాపర్ అవుతుంది కాబట్టి గ్రూప్ 'బి'లో రెండో స్థానంలో ఉన్న ఆసీస్ జట్టు దుబాయ్‌లో ఉంటుంది. ఒకవేళ ఓడితే గ్రూప్ 'బి'లో టాప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికాతో రోహిత్ సేన ఇక్కడ ఆడుతుంది. కివీస్‌తో రెండో సెమీస్‌ను లాహోర్‌లో ఆడే జట్టేదో ఆదివారం తేలనుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు వస్తే మరో సెమీస్ విజేత దుబాయ్‌కి పాకిస్థాన్ నుంచి రావాల్సి ఉంటుంది.

చాంపియన్స్ ట్రోఫీ

టాపర్ ఎవరో?



భారత్ x న్యూజిలాండ్ పోరు నేడు

మ్యాచ్ మ.2.30 నుంచి

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్ స్థానాలు ఖరారుచేసుకున్న భారత్, న్యూజిలాండ్ జట్లు ఆదివారం తలపడనున్నాయి. ఇరుజట్లూ తిరుగులేని ఫామ్‌లో ఉండడంతో మ్యాచ్ రంజుగా సాగడం ఖాయం. ఇక ఈ మ్యాచ్ విజేత గ్రూప్ టాపర్‌గా నిలుస్తుంది. నాకౌట్‌కు ముందు జరుగుతున్న ఈ పోరు ద్వారా స్పిన్నర్లపై తమ ఆటతీరును మరింత మెరుగుపరుచుకోవాలని భారత బ్యాటర్లు భావిస్తున్నారు. అలాగే రిజర్వ్ ఆటగాళ్లకు ఈ మ్యాచ్‌లో అవకాశం కల్పించాలని జట్టు యాజమాన్యం యోచిస్తోంది. టీమిండియా బ్యాటర్లు స్పిన్నర్లను అంత సమర్థంగా ఎదుర్కోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో కివీస్ స్టార్ స్పిన్నర్లు శాంట్నర్, బ్రేస్‌వెల్, ఫిలిప్స్‌లను ఎలా ఆడతారన్నది ఆసక్తికరం. కీపర్ పంత్.. నెట్స్‌లో శనివారం తీవ్రంగా శ్రమించడం చూస్తే అతడు తుదిజట్టులో ఉంటాడని భావిస్తున్నారు. అలాగే సుందర్ కూడా ఆడే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్, జడేజా ప్రత్యర్థులకు సింహస్వప్నంగా నిలుస్తున్నారు. భారీ స్కోర్లతో ఊపుమీదున్న కేన్ విలియమ్సన్, యంగ్, లేథమ్, కాన్వే, రచిన్ మన స్పిన్నర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

షమికి విశ్రాంతి ?

ఈ మ్యాచ్‌కు పేసర్ షమికి విశ్రాంతి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాకిస్థాన్‌తో పోరులో షమి కండర నొప్పితో ఇబ్బందిపడ్డాడు. పైగా..న్యూజిలాండ్ జట్టులో ఐదుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లున్నారు. దాంతో ఎడమ చేతి పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు చోటు కల్పించాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది.



కివీస్ కెప్టెన్ శాంట్నర్

జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లీ, శ్రేయాస్, పంత్ (కీపర్), హార్దిక్, జడేజా, సుందర్, హర్షిత్, కుల్దీప్/వరుణ్, షమి/అర్ష్‌దీప్

న్యూజిలాండ్: శాంట్నర్ (కెప్టెన్), కాన్వే, రచిన్, విలియమ్సన్, మిచెల్, లేథమ్ (కీపర్), ఫిలిప్స్, బ్రేస్‌వెల్, కైల్ జేమిసన్, మ్యాట్ హెన్రీ, ఓ రౌర్క్.

పిచ్/వాతావరణం

దుబాయ్ పిచ్‌లన్నీ స్పిన్నర్లకు అనుకూలిస్తున్నాయి. మంచు ప్రభావం లేకపోవడంతో..భారత్‌తో మ్యాచ్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాయి. ఆదివారం 24 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అవుతుందని అంచనా.

సఫారీలు నాకౌట్‌కు

గ్రూప్-బి టాపర్‌గా ముందంజ
ఇంగ్లండ్‌పై ఘనవిజయం



క్లాసెన్ (64)



డుస్సెన్ (72 నాటౌట్)

లాహోర్: చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌కు చేరిన నాలుగో జట్టుగా దక్షిణాఫ్రికా నిలిచింది. వాన్‌డర్ డుస్సెన్ (72 నాటౌట్), క్లాసెన్ (64) హాఫ్ సెంచరీలు చేయడంతో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే ఐదు పాయింట్లతో గ్రూప్ 'బి' టాపర్‌గా సెమీస్‌లో ప్రవేశించింది. ఈ జట్టు సెమీస్ ప్రత్యర్థి భారత్-న్యూజిలాండ్ మ్యాచ్ తేల్చనుంది. వాస్తవానికి ఈ మ్యాచ్‌లో బవుమా సేన ఓడినా ఇబ్బంది లేకపోయేది. ముందుగా ఇంగ్లండ్‌ను 200లోపు కట్టడి చేయడంతోనే సఫారీల నాకౌట్ ఫలితం తేలిపోయింది. అటు అఫ్ఘాన్ కూడా అధికారికంగా నిష్క్రమించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ పేలవ ఆటతీరుతో 38.2 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. రూట్ (37), ఆర్చర్ (25), డకెట్ (24) మాత్రమే ఆకట్టుకున్నారు. రూట్-బ్రూక్ (19) జోడీ మూడో వికెట్‌కు 62 పరుగులు జత చేసింది. మిడిలార్డర్‌లో బట్లర్ (21), చివర్లో ఆర్చర్ సహకారం అందించడంతో స్కోరు 150 దాటగలిగింది. పేసర్లు ముల్డర్, జాన్సెన్‌లకు మూడేసి.. కేశవ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

అవలీలగా..: స్వల్ప ఛేదన కోసం బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 29.1 ఓవర్లలో 3 వికెట్లకు 181 పరుగులు చేసి నెగ్గింది. ఓపెనర్లు స్టబ్స్ (0), రికెల్టన్ (27) 47 పరుగులకే అవుటైనా.. ఆ తర్వాత డుస్సెన్-క్లాసెన్ జోడీ చుక్కలు చూపించింది. విజయానికి ఆరు పరుగుల దూరంలో క్లాసెన్ అవుట్ కాగా.. మిల్లర్ (7 నాటౌట్) సిక్సర్‌తో మరో 125 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

సంక్షిప్త స్కోర్లు

ఇంగ్లండ్: 38.2 ఓవర్లలో 179 ఆలౌట్ (రూట్ 37, ఆర్చర్ 25; ముల్డర్ 3/25, జాన్సెన్ 3/39, కేశవ్ 2/35).

దక్షిణాఫ్రికా: 29.1 ఓవర్లలో 181/3 (వాన్‌డర్ డుస్సెన్ 72 నాటౌట్, క్లాసెన్ 64, రికెల్టన్ 27; ఆర్చర్ 2/55).

ఢిల్లీ జోరు.. ప్లేఆఫ్స్‌లో చోటు

బెంగళూరు చిత్తు



జొనాసెన్ (61 నాటౌట్) షఫాలీ (80 నాటౌట్)

బెంగళూరు: మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు ప్రదర్శిస్తూ వరుసగా రెండో విజయం అందుకుంది. గత మ్యాచ్‌లో పటిష్ఠ ముంబై ఇండియన్స్‌ను 9 వికెట్లతో చిత్తు చేసిన ఢిల్లీ.. శనివారం అంతే తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై ఘన విజయం సాధించింది. 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు అందుకున్న ఢిల్లీ.. 10 పాయింట్లతో అగ్రస్థానాన్ని పటిష్ఠం చేసుకోవడంతోపాటు ప్లేఆఫ్స్‌కు చేరింది. లీగ్‌లో క్యాపిటల్స్ మరో మ్యాచ్ మాత్రమే ఆడాల్సి ఉంది. కాగా, మ్యాచ్‌లో తొలుత బెంగళూరు 20 ఓవర్లలో 147/5 స్కోరు చేసింది. ఎలిస్ పెర్రీ (60 నాటౌట్) అర్ధ సెంచరీ చేసింది. ఛేదనలో ఢిల్లీ 15.3 ఓవర్లలో 151/1 స్కోరు చేసి నెగ్గింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షఫాలీ (80 నాటౌట్), జొనాసెన్ (61 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టును గెలిపించారు. బెంగళూరుకిది వరుసగా నాలుగో ఓటమి. లీగ్‌కు ఆదివారం విరామం.

సంక్షిప్తస్కోర్లు

బెంగళూరు: 20 ఓవర్లలో 147/5 (ఎలిస్ పెర్రీ 60 నాటౌట్, రాఘవీ బిస్త్ 33, డానీ వ్యాట్ 21, శిఖా పాండే 2/24, శ్రీచరణీ 2/28)

ఢిల్లీ: 15.3 ఓవర్లలో 151/1 (షఫాలీ నాటౌట్ 80, జెస్ జొనాసెన్ నాటౌట్ 61, రేణుకా సింగ్ 1/28).

గుకేష్ @ 3

కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్ కైవసం

అర్జున్‌కు 5, హంపికి 6, ప్రజ్ఞానందకు 8

న్యూఢిల్లీ: ప్రపంచ చాంపియన్ గుకేష్ అంతర్జాతీయ చెస్ ర్యాంకింగ్స్‌లో ముందంజ వేశాడు. శనివారం ప్రకటించిన ఫిడే క్లాసికల్ చెస్ రేటింగ్స్ ఓపెన్ విభాగంలో 18 ఏళ్ల గుకేష్ ప్రపంచ మూడో ర్యాంక్‌లో నిలిచాడు. 2787 రేటింగ్ పాయింట్లతో టాప్ 3లో నిలిచిన గుకేష్ తొలిసారిగా కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్‌ను అందుకున్నాడు. కార్ల్‌సన్ (2833) టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా, నకమురు (2802) రెండో స్థానంలో ఉన్నాడు. సుదీర్ఘకాలంగా భారత్ తరఫున అత్యుత్తమ ర్యాంక్‌లో కొనసాగిన అర్జున్ (2777) ఐదో ర్యాంక్‌కు పడిపోయాడు. ప్రజ్ఞానంద (2758) 8వ ర్యాంక్‌కు ఎగబాకి, తొలిసారి టాప్-10లో నిలిచాడు. మహిళల్లో హంపి (2528) 6వ ర్యాంకులో ఉండగా.. వైశాలి (2484), హారిక (2483) వరుసగా 14వ, 16వ స్థానాల్లో కొనసాగుతున్నారు.

పదకొండోసారి ప్రపంచ రికార్డు



ఫ్రాన్స్: స్వీడన్‌కు చెందిన పోల్‌వాల్ట్ స్టార్ అర్మాండ్ డుప్లాంటిస్ వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్ టూర్ మీటింగ్ పోల్‌వాల్ట్‌లో మరో సెంటీమీటర్ ప్రదర్శనను మెరుగుపరచుకొని ఈసారి 6.27 మీటర్లను నమోదు చేశాడు. ఈ క్రమంలో అతను ఏకంగా 11వ సారి ప్రపంచ రికార్డును కొల్లగొట్టి చరిత్రకెక్కాడు.

టైటిల్ దిశగా విదర్భ

కరుణ్ శతకం
కేరళతో రంజీ ఫైనల్



కరుణ్ నాయర్ (132 నాటౌట్)

నాగ్‌పూర్: విదర్భ జట్టు రంజీట్రోఫీని అందుకొనేందుకు అడుగు దూరంలో నిలిచింది. కరుణ్ నాయర్ (132 నాటౌట్) అజేయ శతకంతో కదం తొక్కడంతో కేరళతో ఫైనల్లో పట్టు బిగించింది. 37 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం అందుకున్న విదర్భ.. శనివారం, నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ ఆరంభించి ఆట ఆఖరికి 249/4 స్కోరు చేసింది. దాంతో మొత్తంగా 286 పరుగుల ఆధిక్యాన్ని విదర్భ దక్కించుకుంది. కరుణ్‌కిది ఈ ఏడాది రంజీల్లో నాలుగో శతకం కావడం విశేషం. ఇక సీజన్‌లో ఓవరాల్‌గా అతడికిది తొమ్మిదో సెంచరీ. విజయ్ హజారే ట్రోఫీలో నాయర్ ఐదు శతకాలు కొట్టాడు. కాగా.. మ్యాచ్‌కు ఆదివారం చివరి రోజు.

సంక్షిప్తస్కోర్లు: విదర్భ మొదటిఇన్నింగ్స్: 379, రెండో ఇన్నింగ్స్: 249/4; కేరళ తొలి ఇన్నింగ్స్: 342.

గంట వర్షానికే అస్తవ్యస్తం!

పీసీబీ తీరుపై విమర్శలు

లాహోర్: 29 ఏళ్ల తర్వాత ఓ ఐసీసీ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ).. చాంపియన్స్ ట్రోఫీని నిర్వహిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. టోర్నీలో భాగంగా వరుసగా మూడు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. వరుణుడు తెరిపినిచ్చినా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఆట వీలుపడడం లేదు. రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాలను కోట్ల ఖర్చుతో మరమ్మతులు చేయించారు. అయినా కొద్ది వర్షానికే అవుట్‌ఫీల్డ్ మొత్తం నీటితో నిండడం, మైదానాన్ని కప్పి ఉంచేందుకు కవర్లు కూడా లేకపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. శుక్రవారం ఆస్ట్రేలియా- అఫ్ఘానిస్థాన్ మ్యాచ్‌లో గంట పాటే వర్షం కురిసినా స్టేడియాన్ని సిద్ధం చేయలేకపోయారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించడం పీసీబీ మర్చిపోయినట్టుందని నెటిజన్లు విమర్శిస్తున్నారు. నీటిని తోడేందుకు కొందరు సిబ్బంది వంటగదుల్లో వాడే మాపింగ్ కర్రలను ఉపయోగించడం, స్పాంజిలను నీళ్లలో ముంచి తీయడంలాంటి దృశ్యాలు కనిపించాయి.

టిక్కెట్ల సొమ్ము వాపస్: రావల్పిండిలో గత నెల 25, 27న జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు వర్షంతో టాస్ పడకుండానే రద్దయ్యాయి. దీంతో ఆ మ్యాచ్‌లను తిలకించేందుకు తరలివచ్చిన ప్రేక్షకులకు పూర్తి టిక్కెట్ సొమ్మును వెనక్కి ఇవ్వనున్నట్టు పీసీబీ ప్రకటించింది.

బీసీసీఐ సంయుక్త కార్యదర్శిగా రోహన్ దేశాయ్

ముంబై: గోవా క్రికెట్ సంఘం కార్యదర్శి రోహన్ దేశాయ్ బీసీసీఐ కొత్త సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. శనివారం ఇక్కడ జరిగిన బోర్డు ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం)లో రోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రేవంత్‌ను పక్కనపెట్టుకొని బ్యాగులు మోయొద్దనడం విడ్డూరమే..

» మీనాక్షి వ్యాఖ్యలపై కేటీఆర్ ఎద్దేవా



హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకుని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్ మీనాక్షి మాట్లాడటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్ బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్‌లో చెప్పాలి, చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని కూడా చేయలేదు కాబట్టే ఎవరూ మైక్‌లో చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్‌ను తిట్టని వారే లేరన్నారు. కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారని, రేవంత్ లక్షల కోట్ల అప్పులు చేసి రాహుల్ గాంధీ ఖాతాలోకి పంపించడమే పనిగా పెట్టుకున్నాడని ఆరోపించారు. రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్, హరీశ్ రావు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. శుక్రవారం సతాపూర్‌లో, ఆ తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో తమ కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు వరుస దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు.



మాదిగ అమరవీరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న మందకృష్ణ మాదిగ

మాదిగ అమరుల కుటుంబాలను ఆదుకోవాలి

» వారి త్యాగాలను జాతి మరువదు: మందకృష్ణ మాదిగ

ఉస్మానియా యూనివర్సిటీ, బౌద్ధనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకున్నట్లే ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన వారి కుటుంబాలను తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. వారికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో మందకృష్ణ పాల్గొని మాట్లాడారు. మాదిగ అమరవీరుల స్థూపంతో పాటు మ్యూజియం కోసం 5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. కాగా, శనివారం పార్శీగుట్ట కార్యాలయంలో జరిగిన మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో మందకృష్ణ పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చునని తీర్పునిచ్చిన సందర్భంగా 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఈ విజయాన్ని అంకితమిస్తున్నామని, వారి త్యాగాలను జాతి మరువదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే వర్గీకరణ:వంగపల్లి

బర్కత్‌పుర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. మాదిగ అమరుల కుటుంబాలను పరామర్శించడానికి రాష్ట్రవ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అబిడ్స్‌లోని పొన్నాల సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగల విగ్రహాలకు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. దండోరా ఉద్యమంలో అమరులైనవారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మున్నూరుకాపులకు మంత్రివర్గంలో చోటివ్వాలి

» వీహెచ్ నివాసంలో జరిగిన భేటీలో మున్నూరుకాపు నేతలు


రాంనగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న తమ వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరుకాపు నేతలు డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు నివాసంలో వివిధ పార్టీలకు చెందిన మున్నూరుకాపు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ముఖ్యనేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో తమ సామాజిక వర్గం జనాభాను తక్కువగా చూపించారని ఆరోపించారు. మున్నూరుకాపు సత్తా చాటడానికి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వీహెచ్ నివాసంలో జరిగిన సమావేశానికి ఎంపీ కె.కేశవరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు నేతి విద్యాసాగర్, బొంతు రామ్మోహన్, బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రులు గంగుల కమలాకర్, జోగురామన్న, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌రావుకు ఎదురుదెబ్బ

» ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ప్రధాన ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉన్న ఐ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. శ్రవణ్‌కుమార్ రావుకు శనివారం హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కె.సుజన ధర్మాసనం తిరస్కరించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. ఈ కేసులో మిగతా నిందితులంతా ప్రభుత్వ ఉద్యోగులని, వారిపై పెట్టిన సెక్షన్లు జర్నలిస్టు అయిన శ్రవణ్‌రావుకు వర్తించవని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదిస్తూ.. శ్రవణ్‌రావు ఇతర నిందితులతో కలిసి కుట్రలో భాగస్వామిగా ఉన్నారని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. పిటిషనర్ చాలాకాలంగా చట్టానికి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారని తెలిపింది. దర్యాప్తు పూర్తికాలేదని, దీనికి నిర్బంధ విచారణ అవసరమని వ్యాఖ్యానించింది. ఆయన ప్రవర్తన, కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుంటే ముందస్తు బెయిల్ అర్హుడు కాదని స్పష్టం చేసింది.

రంగనాయకసాగర్‌కు నీరు వదిలి రైతులను ఆదుకోండి: హరీశ్



సిద్దిపేట కల్చరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట నియోజకవర్గంలో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని, మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్‌లోకి నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మంత్రికి ఫోన్ చేశారు. రంగనాయక సాగర్ కింద ప్రతి యేటా గణనీయంగా పంటల దిగుబడి పెరుగుతోందన్నారు. ఈసారి 50 వేల ఎకరాల పంట వేశారని, ప్రస్తుతం రంగనాయకసాగర్‌లో 1.5 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని చెప్పారు. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలంటే అంటే ఇంకా కనీసం ఒక టీఎంసీ నీరు అవసరం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీళ్లు పంపింగ్ చేసేలా అధికారులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

» కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఉత్తర్వులు

» కులగణన సర్వేపై విమర్శల ఫలితం

» ఎంతటివారైనా పార్టీ లైన్ దాటితే.. సహించేది లేదు: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలతో పార్టీ విధానాలను ఉల్లంఘించడం, ఇందుకు సంబంధించి పార్టీ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. తీన్మార్ మల్లన్న కులగణన సర్వే సహా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విమర్శించడంతోపాటు ఒక సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన తీరుపై పార్టీ నాయకత్వానికి పలు ఫిర్యాదులందాయి. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనికి వారం రోజుల్లో (ఫిబ్రవరి 12లోగా) రాతపూర్వకంగా సమాధానం చెప్పాలని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఆదేశించారు. అయితే ఫిబ్రవరి నెలాఖరు దాకా మల్లన్న నుంచి కమిటీకి ఎలాంటి సమాధానం అందలేదు. అంతేకాకుండా షోకాజ్ నోటీసును ఖాతరు చేయకుండా ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై విమర్శలను మల్లన్న కొనసాగించారు. దీనిని తీవ్రంగా పరిగణించి ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొంటూ చిన్నారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, పార్టీ లైన్ దాటితే ఎంతటి వారైనా సహించేది లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను క్రమశిక్షణ విషయంలో పార్టీ ఎన్నోసార్లు హెచ్చరించిందని, అయినా ఆయన తీరు మార్చుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదిక ప్రతులను చింపివేయడాన్ని పార్టీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించిందన్నారు. మల్లన్న చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ తప్పు అన్నారు. పార్టీ నిర్ణయాలకు ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని, సొంత అభిప్రాయాలను పార్టీపై రుద్దితే ఫలితం అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

తాటాకు చప్పుళ్లకు భయపడను

(మొదటిపేజీ తరువాయి)

బెదిరించినంత మాత్రాన ఆయనపై వచ్చిన వ్యతిరేకత తగ్గిపోదని స్పష్టం చేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్లే కొన్ని పథకాలు అమలు చేయలేకపోయామని కిషన్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో తెలంగాణలో కేంద్రం అమలు చేసిన సుమారు 10 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు సంబంధించి రెండుసార్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని గుర్తుచేశారు.

రాష్ట్ర ప్రాజెక్టులకు సహకరించా..

కేంద్ర మంత్రులను తాను బెదిరిస్తున్నట్లు రేవంత్ చేసిన ఆరోపణలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రేవంత్‌పై కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే అజ్ఞానులం కాదని అన్నారు. ఖాళీ పాత్రలే పెద్ద శబ్దం చేస్తాయని.. రేవంత్ తాటాకు చప్పుళ్లకు భయపడనని చెప్పారు. ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను అమలు చేయకుండా కేంద్రంపై, తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, పది పంటలకు బోనస్‌తో పాటు 2024 డిసెంబరు లోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీలపై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులకు రూ.1.66 లక్షల కోట్లు ఇవ్వాలని రేవంత్ తనను కోరారని.. మరి ఆ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ఆయనెంత కేటాయించారని ప్రశ్నించారు. డిసెంబరు 12న సీఎం రేవంత్‌రెడ్డి తనకు రూ.1.66 లక్షల కోట్ల ప్రాజెక్టుల ప్రతిపాదనల లేఖ ఇచ్చారని కిషన్‌రెడ్డి తెలిపారు. సీఎం ప్రస్తావించిన అంశాలపై సంబంధిత మంత్రులకు తాను ఉత్తరాలు రాశానని.. ఆ కాపీలను రేవంత్‌కు పంపించానని వెల్లడించారు. తాను నిబద్ధతతో పనిచేస్తున్నా.. ప్రాజెక్టులను అడ్డుకుంటున్నానని రేవంత్ వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నర నెలల్లోనే రూ.1.66లక్షల కోట్లకు సంబంధించిన ప్రాజెక్టులన్నీ మంజూరవుతాయా..? అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్‌రోడ్డు(ఆర్ఆర్ఆర్) భూసేకరణకు రూ. 2,585కోట్లు జమచేయాలని 2024 జనవరి 1న లేఖ రాసినా ఎందుకు స్పందించలేదని నిలదీశారు. త్వరలోనే ఆర్ఆర్ఆర్ మొదటి దశ క్యాబినెట్‌కు వెళుతుందని వెల్లడించారు. రెండోదశ పనులను తామే చేసుకుంటామని రేవంత్ ప్రకటించి, ఇప్పుడు మాట మారుస్తున్నారని అన్నారు.



"గతంలో ప్రతిపాదించిన మెట్రో రెండో దశ రూట్ మ్యాప్ సమగ్రంగా లేదని, తాము కొత్త ప్రతిపాదనలు ఇచ్చే వరకు దానిని ఆపాలని 2024 జనవరి 4న సీఎం ఢిల్లీ వచ్చి కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీకి లేఖ ఇచ్చారు. తొలి ప్రతిపాదనను రద్దుచేయించిన రేవంత్ ప్రభుత్వం, కొత్త ప్రతిపాదనను 2024 అక్టోబరు 26న ఆమోదించింది. సొంత ప్రాజెక్టు ప్లానింగ్, ఆమోదానికే మీకు 10 నెలలు పట్టింది. కానీ, మూడు నెలల్లోనే కేంద్రం దీనిని ఆమోదించలేదని, నేను అడ్డుకున్నానని ఎలా విమర్శిస్తారు..? మెట్రో పనులను కేంద్రం కొనసాగిస్తుంది. మీ ముఖం చూసో, నేను అడ్డుకుంటున్నాననో పనులు ఆగవు" అని కిషన్‌రెడ్డి చెప్పారు.

రేవంత్ గాలి మాటలు..

జనాభా లెక్కల తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పునర్విభజనకు కమిటీ ఏర్పాటవుతుందని, అది మేధావులతో పాటు సీఎం రేవంత్ సలహా కూడా తీసుకుంటుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు జరుగుతున్నప్పుడు రాజకీయ నాయకులు వెళ్లి ఆటంకం కలిగించవద్దని కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, కొంతమంది తమను ప్రశ్నించారు కాబట్టే బీజేపీ ఎమ్మెల్యేలను అక్కడికి పంపించామని కిషన్‌రెడ్డి వివరించారు.

కులమే అడ్డొస్తే రాజీనామా చేసి బీసీని గెలిపిస్తా..

రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో చోటివ్వాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు కల్పించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. 'వచ్చే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి. మంత్రి పదవికి ఒకవేళ నా కులమే అడ్డొస్తే రాజీనామా చేస్తా.. బీసీల్లో ఎవరిని నిలబెట్టినా గెలిపిస్తా..' అని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. గతంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆరుగురు మంత్రులుగా ఉండేవారని.. ఇప్పుడు ఒక్కరు కూడా లేరని చెప్పారు. రాష్ట్రంలో 48 శాతం ప్రజలు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోనే ఉన్నారని.. కార్యకర్తల మనోభావాలను కూడా గుర్తించి మంత్రివర్గంలో చోటు కల్పించాలన్నారు.పార్టీలో ఏళ్ల తరబడి కష్టపడ్డ వారిని గుర్తించాలని.. నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వారిని గౌరవించాలే గానీ మంత్రి పదవులు ఇవ్వొద్దని అభిప్రాయపడ్డారు. పార్టీ లైన్ దాటబోనని.. కార్యకర్తలు, ప్రజల అభిప్రాయం మేరకే తాను మాట్లాడుతున్నట్లు స్పష్టం చేశారు.

టెన్త్ విద్యార్థులకు ఏమిటీ 'పరీక్ష'..?

» భోజన విరామ సమయంలో పెట్టడమేంటి

» ఒక వర్గం కోసం పిల్లల కడుపు మాడ్చుతారా..?: బండి సంజయ్



హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసం నేపథ్యంలో 6 నుంచి నిర్వహించే పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం చేసే వేళలో పరీక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని.. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా పరీక్షల వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. "రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తర్వాత విధుల నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఏంటి..? ఒక వర్గం వారిని మెప్పించేందుకు విద్యార్థుల కడుపు మాడ్చటం న్యాయమా? శివరాత్రి సందర్భంగా హిందువులంతా ఉపవాసం, జాగరణ చేస్తారు. మరుసటి రోజు విశ్రాంతి తీసుకుంటారు. వారికి సర్కారు కనీసం ఆప్షనల్ హాలిడే కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు తీవ్ర అభ్యంతరకం" అని సంజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'హీరా' ఆస్తులను వేలానికి పెట్టిన ఈడీ

హీరా గోల్డ్ స్కామ్‌లో పెట్టుబడిదారులను మోసం చేసిన కేసులో అరెస్టు అయిన హీరా గ్రూపు అధినేత నౌహీరా షేక్‌కు సంబంధించిన రెండు ఆస్తులను ఈడీ అధికారులు వేలానికి పెట్టారు. ఈ నెల నాలుగో తేదీన వేలం జరుగుతుందని, ఇతర వివరాలకు ఈడీ వెబ్‌సైట్ లేదా ఎంఎస్‌టీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఈడీ హైదరాబాద్ జోన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీన బహిరంగ వేలం ఉంటుందని, సంబంధిత స్థిరాస్తిని ముందుగా చూడాలనుకున్నవారు తమని సంప్రదించాలన్నారు. 2021లో ఈ రెండు స్థిరాస్తులను ఈడీ స్వాధీనం చేసుకొంది. తాజాగా కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో వాటిని అమ్మి వచ్చిన డబ్బును పెట్టుబడిదారులకు పంచడానికి ఈడీ సన్నాహాలు చేస్తోంది.

నా చావుకు డ్యాన్స్ మాస్టర్ అభినే కారణం..

» సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌లో పెట్టి మహిళ ఆత్మహత్య..


శ్రీకల్యాణి (ఫైల్)

ఖమ్మం రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): 'నా చావుకు కారణం అభి (డ్యాన్స్ మాస్టర్).. ఐదేళ్లుగా ప్రేమిస్తున్నానని చెప్పి ఇంట్లో పెట్టుకున్నాడు. ఇప్పుడు ఇంకో అమ్మాయిని తీసుకువచ్చి ఆమెనే పెళ్లి చేసుకుంటాననంటున్నాడు. అందుకే ఉరేసుకుని చనిపోతున్నాను' అని ఓ మహిళ సెల్ఫీ వీడియో తీసుకొని వాట్సాప్‌లో స్టేటస్ పెట్టి ఆత్మహత్యకు పాల్పడింది. ఖమ్మం జిల్లా రూరల్ మండలం పొన్నెకల్లులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఖమ్మంలోని బ్యాంకు కాలనీకి చెందిన మంగళగిరి శ్రీనివాస్ రావు కుమార్తె శ్రీకల్యాణి కావ్య (32) ఖమ్మంలోని ఓ హోటల్‌లో ఉద్యోగం చేస్తోంది. అయితే స్థానికంగా ఉంటూ హైదరాబాద్‌లో ఓ టీవీ చానల్ డ్యాన్స్ షోలో డ్యాన్స్ మాస్టర్‌గా పనిచేసే అభిలాష్‌తో ఐదేళ్ల క్రితం ఆమెకు పరిచయం ఏర్పడింది. ఇది కాస్త ప్రేమగా మారింది. అయితే కొన్ని నెలలుగా అభిలాష్ శ్రీకల్యాణిని పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం ఆమెకు ఫోన్ చేసిన అభిలాష్.. తన అమ్మమ్మ ఊరైన పొన్నెకల్లు రావాలని పిలిచాడు. దాంతో ఆమె అక్కడికెళ్లగా వారి మధ్య పెళ్లి ప్రస్తావన రావడంతో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే అభిలాష్ తనను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని, తన చావుకు అభినే కారణమని శ్రీకల్యాణి సెల్ఫీ వీడియో తీసుకొని ఆ ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. వెంటనే అభి కుటుంబ సభ్యులు తలుపులు పగులగొట్టి శ్రీకల్యాణిని ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కల్యాణి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ రాజు వెల్లడించారు. అయితే అభిలాష్ ఇద్దరు అమ్మాయిలతో ప్రేమాయణం సాగించడమే శ్రీకల్యాణి ఆత్మహత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు.

ఉద్యోగం రాక నిరుద్యోగి ఆత్మహత్య

పంజాగుట్ట, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాన్వేషణ కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఓ యువకుడు.. ఇంటర్వ్యూల్లో విఫలమై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఏపీలోని కర్నూలు జిల్లా శ్రీశైలానికి చెందిన చల్లూరి నూకరాజు(29) తాను బస చేసిన లాడ్జి గదిలోనే ఉరి వేసుకుని మరణించాడు. శ్రీశైలానికి చెందిన నూకరాజు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం హైదరాబాద్ వచ్చాడు. మణికంఠ అనే స్నేహితుడితో కలిసి అమీర్‌పేట్‌లోని ఇంపీరియల్ లాడ్జిలో ఉంటూ ఇంటర్వ్యూలకు హాజరవుతున్నాడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూకు హాజరైన నూకరాజు.. తనకు తప్పకుండా ఉద్యోగం వస్తుందని మణికంఠకు పార్టీ కూడా ఇచ్చాడు. కానీ, ఆ ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపం చెందాడు. మణికంఠ శుక్రవారం ఉదయం ఉద్యోగం నిమిత్తం బయటికి వెళ్లేటప్పుడు.. తాను రాత్రికి ఇంటికి వెళ్లిపోతానని, గది తాళం రిసెప్షన్‌లో ఇచ్చి వెళ్తానని నూకరాజు చెప్పాడు. అయితే, మణికంఠ రాత్రి తిరిగి వచ్చేసరికి నూకరాజు గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు.

రాజ్యాంగమే మనల్ని ఏకతాటిపై నిలుపుతోంది

» 75 ఏళ్లల్లో మరింత బలంగా మారింది

» నేటి పరిస్థితులను నాడే ఊహించిన అంబేడ్కర్

» రాజ్యాంగ రచనకు 1895లోనే బీజం

» జస్టిస్ కొండా మాధవరెడ్డి స్మారకోపన్యాసంలో నరేంద్ర జాదవ్



హైదరాబాద్‌లో జరిగిన జస్టిస్ కొండా మాధవరెడ్డి స్మారక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కె. లక్ష్మణ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, నరేంద్ర జాదవ్, జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,

హైదరాబాద్ సిటీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి): భారతీయులను ఏకతాటిపై నిలుపుతున్నది రాజ్యాంగమేనని ఆర్థిక వేత్త డాక్టర్ నరేంద్ర జాదవ్ అన్నారు. 75 సంవత్సరాలుగా మన రాజ్యాంగం మరింత బలంగా మారిందని, అందరూ దానికి కట్టుబడి ఉంటున్నారని చెప్పారు. శనివారం ఆయన ఏవీ కళాశాలలో జస్టిస్ కొండా మాధవరెడ్డి స్మారకోపన్యాసంలో '55 సంవత్సరాల రాజ్యాంగ నిర్మాణం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాత్ర' అనే అంశంపై మాట్లాడారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా అంబేడ్కర్ చేసిన ప్రసంగ పాఠాన్ని ప్రతి భారతీయుడూ చదవాలని, ఆయన ఆ ప్రసంగంలో ఎన్నో హెచ్చరికలూ చేశారన్నారు. ముగ్గురు అమెరికన్ విద్యావేత్తలు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ఒక దేశ రాజ్యాంగం సరాసరి జీవితకాలం 17 సంవత్సరాలని తేల్చారన్నారు. కానీ మన దేశ రాజ్యాంగం బలంగా మారి 144 కోట్ల మంది ప్రజలను ఏకం చేస్తోందన్నారు. 'మన రాజ్యాంగానికి 75 ఏళ్లు అవుతుంటే 55 ఏళ్లు అంటున్నారేంటని అడగొచ్చు. 1946-1950 వరకూ రాజ్యాంగ నిర్మాణం కోసం విధానసభ పనిచేసిందనే అందరూ చెబుతారు. కానీ ఇది అర్ధసత్యమే. వాస్తవానికి భారత రాజ్యాంగం 55 సంవత్సరాల ప్రక్రియ ఫలితం. మన రాజ్యాంగ రచనకు 1895లోనే బీజం పడింది. అందుకే 55 ఏళ్ల భారత రాజ్యాంగ నిర్మాణమని చెబుతున్నా'నని వివరించారు. దీనికి బ్రిటీష్ పాలకులు, మన దేశ నాయకులు ఏకకాలంలో ఎవరికి వారు పనిచేశారన్నారు. 1946లో రాజ్యాంగ ప్రక్రియ కోసం విధానసభ ఏర్పడిన తరువాత వారు కలిసి పనిచేశారన్నారు. 1895 నుంచి మొత్తం జరిగిన 12 ప్రయత్నాల్లో ఎక్కువ వాటిలో కనిపించిన వ్యక్తి అంబేడ్కర్ మాత్రమేనని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి మొదటి ప్రయత్నం అనిబిసెంట్ నేతృత్వంలో 1895లో జరిగిందన్నారు. అంబేడ్కర్ తన 26 ఏళ్ల వయసులోనే సౌత్‌బరో కమిటీ ముందు వాదనలు వినిపించారన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగ రచన చేస్తూ స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం వంటి వాటిని స్పష్టంగా నిర్వచించారన్నారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందుతున్నవారిని పరాన్నజీవులుగా సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం మానవత్వాన్ని తగ్గించడమేనన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అపోలో ఆస్పత్రుల జేఎండీ డాక్టర్ సంగీతా రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, పలువురు మాజీ జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.



యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

యాదాద్రి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. లోకకల్యాణం కోసం ఏటా నిర్వహించే దేవదేవుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు స్వస్తివాచకంతో శ్రీకారం చుట్టారు. అర్చకులు, వేదపండితులు, రుత్వికుల వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వస్తివాచకంతో ప్రారంభించి, పుణ్యాహవాచనం కార్యక్రమాలు నిర్వహించారు. ఆగమ శాస్త్రానుసారం స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రధానాలయంలో నిర్వహిస్తున్నారు. స్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల మొదటిరోజున సర్వసైన్యాధ్యక్షుడు విష్వక్సేనుడికి తొలిపూజలు చేశారు. స్వయంభు లక్ష్మీనరసింహులు కొలువైన ప్రధాన గర్భాలయంలో లక్ష్మీనరసింహులకు పూజలు చేసి, స్వామివారికి కంకణధారణ నిర్వహించారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన ఆదివారం ఉదయం అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం; రాత్రి భేరీ పూజ, దేవతాహ్వానం, హవనం నిర్వహించనున్నారు. ఈ నెల 11వ తేదీ ఫాల్గుణశుద్ధ ద్వాదశి వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.

డాక్టర్.. గుండెనొప్పి అమ్మా..కడుపునొప్పి

» సార్.. కేన్సర్ ఉందేమో.. కడప రిమ్స్‌లో పోసాని 'ఆపసోపాలు'

» మూడుగంటలపాటు పరీక్షలు.. ఏమీ లేదని తేల్చిన వైద్యులు



రాజంపేట/కడప, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : కడప రిమ్స్‌లో నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళీ నానా 'ఆపసోపాలు' పడ్డారు. గుండెలో నొప్పిగా ఉన్నదని ఒకసారి.. కడుపునొప్పి అంటూ ఇంకోసారి.. కేన్సర్ కావచ్చునని అనుమానంగా ఉందని మరోసారి వైద్యులను ఆయన టెన్షన్ పెట్టారు. చివరకు.. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు తేల్చేశారు. దీంతో తిరిగి ఆయనను రాజంపేట సబ్‌జైలుకు తరలించారు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌ను, వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులో పోసాని జైలుకెళ్లిన సంగతి తెలిసిందే. తనకు గుండెలో నొప్పిగా ఉందని శనివారం మధ్యాహ్నం జైలు సూపరింటెండెంట్ మల్‌రెడ్డికి తెలియజేశారు. వెంటనే పోసానిని రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఈసీజీ, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీలో స్వల్ప తేడా ఉందని గమనించి.. మెరుగైన వైద్య చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడా పరీక్షలు చేశారు. అయితే అందులో అంతా నార్మల్‌గా ఉందని తేలింది. కడుపులో నొప్పిగా ఉన్నదని పోసాని అనడంతో స్కానింగ్ చేశారు. కిడ్నీలో చిన్న సైజు రాయి ఉన్నట్టు గుర్తించారు. దానికి సర్జరీ అవసరం లేదని, మాత్రలతో కరిగిపోతుందని వైద్యులు తెలిపారు. ఇటీవల కేన్సర్ ఉందనే అనుమానంతో టెస్ట్ చేయించుకున్నానని, మళ్లీ చెకప్ చేయాలనగా, వైద్యులు టెస్ట్‌లు చేశారు. అయితే ఎలాంటి ఆరోగ్య సమస్యలూ లేవని తేల్చారు. ఇలా మూడు గంటలకుపైగా పరీక్షలు నిర్వహించారు. చివరకు ఆస్పత్రిలో ఉంచి వైద్యసేవలు అందించాల్సిన అవసరం లేదని వైద్యులు తేల్చడంతో.. తిరిగి రాజంపేట సబ్‌జైలుకు తరలించారు.

మే 15న సూర్యోదయం నుంచి..
సరస్వతి పుష్కరాలు

» ముహూర్తం ఖరారు చేసిన విధుశేఖర భారతి స్వామీ

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో సరస్వతి పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. మే 15న సూర్యోదయం నుంచి పుష్కరాలను ప్రారంభించేందుకు శృంగేరీ పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామి ముహూర్తం నిర్ణయించారు. మే 26 వరకు.. 12 రోజులపాటు పుష్కరాలు కొనసాగుతాయి. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఇటీవల స్వామీజీని కలిసి, పుష్కరాలు ప్రారంభ సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. స్వామీజీ నిర్ణయించిన ముహూర్తం వివరాలతో దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి ఓ నివేదికను అందజేశారు. 2013లో చివరిసారి సరస్వతి పుష్కరాలు జరిగాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇదే మొదటిసారి. పుష్కరాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.25 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణతోపాటు.. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఘాట్లు, ఇతర ఏర్పాట్లు చేస్తోంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సైతం ఇటీవల ఉన్నతాధికారులతో పుష్కరాలపై సమీక్ష నిర్వహించారు. రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణం, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట: మహేశ్‌గౌడ్

» మహిళాసంఘాల ద్వారా 600బస్సులు కొంటాం: పొన్నం

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తమ సర్కారు ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పరిధిలో ఉచిత కుట్టు మెషిన్ శిక్షణ పొందిన 2వేల మంది మహిళలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉచిత కుట్టు మెషిన్లను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. వనపర్తిలో 40 వేల మందికి ప్రయోజనం చేకూర్చనున్నట్టు చెప్పారు. మహిళా సంఘాల ద్వారా 4,000మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. మహిళల పేరు మీద సుమారు 40లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రోత్సాహకాలు అందిస్తున్నామని పొన్నం తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నట్టు వివరించారు.

ఆ బాధ్యత బండి, ఈటల తీసుకోవాలి: చనగాని

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు కేంద్రమంత్రి బండి సంజయ్, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బాధ్యత తీసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారికి తెలంగాణలో తిరిగే అర్హత ఉండదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో తీర్మానాన్ని అమలు చేసేందుకు కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా బీజేపీ అడ్డుకుంటే ఆ పార్టీ బీసీ ద్రోహిగా మిగిలిపోతుందన్నారు.

నిబంధనలు పాటించని షోరూంలపై చర్యలు

» రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్

హైదరాబాద్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించకుండా వాహనాలు విక్రయించే వాహన షోరూం నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని రవాణా శాఖ విజిలెన్స్ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ హెచ్చరించారు. ఆర్టీఏ ఛార్జీలు, హ్యాండ్లింగ్ ఛార్జీల పేరుతో వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే షోరూం నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అలాంటి షోరూంలకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఆథరైజేషన్ సస్పెండ్ చేయడంతోపాటు చట్టప్రకారం చర్యలు చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

ఆ ఘనత మాదే.. కాదు మాదే!

» 'మామునూరు'పై బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

మామునూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ వద్ద శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మామునూరు ఎయిర్ పోర్టుకు అనుమతి తీసుకొచ్చింది 'మా పార్టీ అంటే.. కాదు మా పార్టే' అంటూ బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీ నినాదాలతో హోరెత్తించారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారి ఘర్షణకు దారితీసింది. మామునూరు విమానాశ్రయ పనులకు కేంద్రం అనుమతి ఇవ్వడంతో ప్రధాని మోదీ చిత్ర పటానికి పుష్పాభిషేకం చేసేందుకు ముందుగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ కార్యకర్తలతో కలిసి అక్కడకు వచ్చారు. అదే సమయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూడా వచ్చారు. ఈ క్రమంలో పనులకు అనుమతి సాధించిన ఘనత తమదే అంటే.. కాదు తమదే అంటూ ఇరుపక్షాల నాయకులు వాదోపవాదాలకు దిగడం, పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీస్ ఔట్ పోస్ట్

రంగారెడ్డి అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఎయిర్‌పోర్టులోనే నూతన పోలీస్ ఔట్‌పోస్టును ఏర్పాటు చేశారు. విమానాశ్రయంలోని ఏరో ప్లాజా వద్ద పోలీస్ ఔట్‌పోస్టును జీఎంఆర్ సీఈవో ప్రదీప్ ఫణికర్, జాయింట్ కమిషనర్ గజ్జరావు భూపాల్, డీసీపీ రాజేశ్‌లతో కలిసి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతే తమ బాధ్యత అన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి రోజూ లక్ష మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, వివిధ రకాల క్రిమినల్ కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఉండాలనే ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు.



మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదల అవుతున్న నీరు

బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

» సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 0.6 టీఎంసీల నీటి విడుదల

మెండోర, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను అధికారులు శనివారం ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం కేంద్ర జల సంఘం ఈఈ వెంకటేశ్వర్లు, ఎస్సారెస్పీ, బాబ్లీ ప్రాజెక్టు అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో.. బాబ్లీ గేట్లను ఎత్తి 0.6 టీఎంసీల నీటిని దిగువ గోదావరిలోకి విడుదల చేశారు. ఆ తర్వాత సాయంత్రం బాబ్లీ ప్రాజెక్టు గేట్లను మూసివేశారు.





ఆయిల్‌పామ్ గెలల ధర పైపైకి!

రెండేళ్లలోనే రూ.8వేల దాకా పెరుగుదల.. ప్రస్తుతం టన్ను ధర రూ.20,814కు చేరిక

ఓఈఆర్ తగ్గకుండా పటిష్ఠమైన చర్యలు.. మంత్రి తుమ్మల కృషితో సత్ఫలితాలు

సత్తుపల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ గెలల ధర ఆశించిన దాని కన్నా ఎక్కువ పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఆయిల్‌పామ్ ఓఈఆర్(ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేటు) తగ్గకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడం, మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ఆయిల్ పామ్ రైతులకు మేలు జరుగుతోంది. గత నెలలో ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ.20,487 ఉండగా.. ప్రస్తుతం రూ.20,814కు పెరిగింది.

20లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యం

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును 20 లక్షల ఎకరాలకు పెంచాలని గతంలోనే వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే చర్యల్లో భాగంగా మొదటి మూడేళ్లపాటు సబ్సిడీని అందిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి.. అన్ని స్థాయిల్లో స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆయిల్‌పామ్ గెలల ధర రైతులకు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. గతంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు భారీగా పైరవీలు చేసి.. ఆయిల్ రికవరీ శాతాన్ని తగ్గించడంతో రైతులకు సరైన ధర లభించేది కాదు. కానీ.. తుమ్మల వ్యవసాయశాఖ మంత్రి అయినప్పటి నుంచి ఓఈఆర్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయిల్‌ఫెడ్‌పై ప్రైవేటు కంపెనీల పెత్తనం పడకుండా చర్యలు తీసుకున్నారు. ఆయిల్‌పామ్‌కు కనీస మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చారు. దీంతో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు భరోసా ఏర్పడింది. తుమ్మల మంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి టన్ను ధర రూ.12,300 ఉండగా..గత ఏడాది నవంబరులో రూ.20,043కు, గత నెలలో రూ.20,487కు, తాజాగా రూ.20,871కు చేరింది. ప్రతి జిల్లాలో ఒక ఆయిల్‌పామ్ కర్మాగారాన్ని నిర్మిస్తామని తుమ్మల ఇప్పటికే ప్రకటించారు. సిద్దిపేటలో కర్మాగార నిర్మాణం పూర్తికాగా, బాచుపల్లిలో ఇంకా కొనసాగుతోంది. పెరిగిన ధరతో రాష్ట్రంలోని వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరినట్లయింది.

ప్రభుత్వ పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక

ప్రైవేటు నిర్మాణ సంస్థలకూ సరఫరా.. హైదరాబాద్ చుట్టూ స్టాక్ పాయింట్లు: సీఎం రేవంత్

» ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఆదేశం

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ/వనపర్తి అర్బన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఇసుక సహా ఇతర ఖనిజాల అక్రమ తవ్వకం, రవాణాపై ఉక్కు పాదం మోపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడంతోపాటు ఆదాయం పెరిగిందని.. అధికారులు తొలుత సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరా వంటి అంశాలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీజీఎండీసీ) నుంచే ఇసుక సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే ప్రైవేటు సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీనే సరఫరా చేయాలన్నారు. తక్కువ మొత్తంలో వినియోగించుకునే వారి కోసం హైదరాబాద్‌కు మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లను పెట్టాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చిన్న ఖనిజ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు. కాగా, ప్రతి నియోజకవర్గానికి ఒక అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ఉండాల్సిందేనని, రాష్ట్రంలోని ఐటీఐలన్నింటినీ ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్మిక శాఖపై తన నివాసంలో సమీక్షించిన ఆయన.. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యాక్ట్‌పై పూర్తి స్థాయి అధ్యయనం చేయాలని సూచించారు.



గనుల శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నేడు వనపర్తికి సీఎం రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం వనపర్తి జిల్లాలో పర్యటించనున్నారు. రూ.751కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, 500 పడకల ఆస్పత్రి, ఐటీ టవర్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. తాను విద్యాభ్యాసం చేసిన స్కూల్‌లో రూ.61 కోట్లతో నూతన భవనానికి భూమి పూజ చేస్తారు. తన బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, వారితో కలిసి భోజనం చేయనున్నారు. పన్నెండేళ్ల పాటు తాను అద్దెకు ఉన్న ఇంటికి వెళ్లి.. ఆ కుటుంబాన్ని పలకరించనున్నారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేయనున్నారు. ప్రజా పాలన -ప్రగతి బాట సభలో పాల్గొననున్నారు.

రోల్‌మోడల్‌గా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

పోలీస్ సిబ్బంది పిల్లల కోసం రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ దేశానికే రోల్‌మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దాలని, విద్యావిధానంలో కొత్త ఒరవడి సృష్టించాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. ఇందులో యూనిఫాం సర్వీస్‌లో ఉన్న సిబ్బంది పిల్లలకు 50శాతం, సాధారణ ప్రజల పిల్లలకు 50శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. 31న స్కూల్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు.

రేపు ఢిల్లీకి రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా మనోహర్‌లాల్ కట్టార్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలవనున్నారు. రాష్ట్రానికి పలు ప్రాజెక్టులతోపాటు నిధులు ఇవ్వాలని కోరనున్నారు.

నేటి నుంచి రంజాన్ ఉపవాసాలు

» ఈ నెల 31న పండుగ!

» ఉర్దూ మీడియం బడి వేళల్లో మార్పు

» ఉపవాసం ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు గంట వెసులుబాటు

» ముస్లింలకు సీఎం శుభాకాంక్షలు

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): నెలవంక కనిపించడంతో ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ముస్లింలు ఆదివారం నుంచి నెల రోజుల పాటు రోజా ఉండనున్నారు. ఈ నెల 30న సాయంత్రం నెలవంక కనిపిస్తే 31వ తేదీన రంజాన్ పండుగ చేసుకోనున్నారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపార సముదాయాలను 24 గంటల పాటు తెరవడానికి ప్రభుత్వం ఇది వరకే అనుమతినిచ్చింది. ఉపవాసం ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు గంట ముందే ఇంటికి వెళ్లడానికి ఉపశమనం కల్పించింది. అలాగే ప్రభుత్వ ఉర్దూ మీడియం బడి వేళల సమయాన్ని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు మారుస్తూ విద్యాశాఖ సంచాలకులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉర్దూ మీడియం ఉన్న ఇతర పాఠశాలల సెక్షన్లు, డైట్ కళాశాలలకూ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని ఉత్తర్వుల్లో తెలిపారు. కాగా, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని, లౌకిక వాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందని రేవంత్ అన్నారు. ముస్లింల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పారు. మరోవైపు ఆదివారం నుంచి రాష్ట్రంలో హలీం విక్రయాలు ప్రారంభంకానున్నాయి.

ఐటీ ఎగుమతుల్లో 17.98% వృద్ధి

ఏఐ యుగంలో కొత్తగా ఆలోచిస్తేనే విజయం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ అన్ని రంగాల్లోనూ తన ప్రత్యేకతను చాటుతూ.. అభివృద్ధిలో దూసుకుపోతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో జాతీయ సగటు వృద్ధి 8శాతంగా ఉందని.. తెలంగాణ వృద్ధి రేటు 17.98 శాతంగా నమోదైందని, ఐటీ రంగంలో రాష్ట్ర సత్తా తెలిపేందుకు ఈ గణాంకాలు చాలని ఆయన వ్యాఖ్యానించారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో శనివారం హెచ్ఐసీసీలో నిర్వహించిన సదస్సులో మంత్రి ప్రసంగించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని, ఇది తేలికైన విషయం కాకపోయినా.. సీఎం రేవంత్ నేతృత్వంలో ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఏఐ, క్వాంటమ్, మెషీన్ లెర్నింగ్ తదితర కొత్త సాంకేతికతల సాయంతో సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాలను చూపించే దిశగా ఆవిష్కర్తలు కొత్తగా ఆలోచించాలని కోరారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని, ఈ టెక్నాలజీ సాయంతో పౌర సేవలు ప్రజల ముంగిట తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

మామునూరు ఎయిర్‌పోర్టు.. కొచ్చి తరహాలో!

(మొదటిపేజీ తరువాయి)

నిత్యం కార్యకలాపాలు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. విమాన రాకపోకలతోపాటు ఇతర కార్యకలాపాలు ఉండేలా, వరంగల్ నగరానికి ఒక ఆస్తిగా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దాలని చెప్పారు. ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతి నెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్టు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంపీలు కావ్య, బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహిళల కోసం మరిన్ని పథకాలు

» 8న పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో సభ: మంత్రి సీతక్క

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మహిళల కోసం పలు కొత్త పథకాలను ప్రారంభించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మార్చి 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో ఆమె సచివాలయంలో శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం డ్వాక్రా గ్రూపుల్లో చేరేందుకు మహిళల అర్హత వయస్సు 18 నుంచి 60 సంవత్సరాల వరకు ఉండగా.. దానిని 15 నుంచి 65 ఏళ్లకు మారుస్తున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో మహిళా సంక్షేమానికి అవలంబిస్తున్న విధానాల్ని అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని తెలంగాణలో అమలు చేసేలా విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో తలపెట్టిన సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు హాజరుకానున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలు కొత్త పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, ముఖ్యంగా ప్రతి జిల్లాల్లో మహిళా సంఘాలచే ఏర్పాటు కాబోయే సౌర విద్యుత్ ప్లాంట్లకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. మొత్తం 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగావాట్ల చొప్పున మొత్తం 64 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయన్నారు. మొదటి విడతలో 50 అద్దె బస్సులకు సీఎం చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నారాయణపేట జిల్లాల్లో మహిళా సంఘాలు ప్రారంభించిన పెట్రోల్ బంక్ తరహాలోనే మిగతా 31 జిల్లాల్లోనూ పెట్రోల్ బంకులు ప్రారంభించేలా బీపీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్ వంటి ఆయిల్ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుందన్నారు. 14 వేలకుపైగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాల ప్రక్రియను ప్రారంభించనున్నామన్నారు. వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.40 కోట్ల ప్రమాద బీమా చెక్కులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళా ప్రాంగణాల్లో మహిళలకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో ఆయా మహిళలకు సబ్సిడీపై ఆటోలు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం పని చేస్తున్న సెర్ప్, మునిసిపాల్టీల పరిధిలో పేదరిక నిర్మూలనకు పనిచేస్తున్న మెప్మాను ఒకే గొడుగు కిందకు తేవాలని ప్రభుత్వం పరిశీస్తోందని వెల్లడించారు. దానికి సంబంధించి మహిళా దినోత్సవం రోజు విధివిధానాలను ప్రభుత్వం విడుదల చేసే అవకాశాలున్నాయన్నారు. మహిళా సంఘాల తరహాలోనే కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేసి.. వారికీ ఆర్థిక చేయూత అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. అలాగే మహిళల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక పటిష్ఠత కోసం మరికొన్ని పథకాలను ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి సీతక్క వివరించారు.



సీఎంవో వర్సెస్ పీసీసీఎఫ్!

(మొదటిపేజీ తరువాయి)

చేపడుతున్న చర్యలపై అధ్యయనం చేయాలని సూచించింది. ఈ క్రమంలోనే సీఎం కార్యాలయంలో అటవీశాఖ బాధ్యతలు చూసే జి.చంద్రశేఖర్‌రెడ్డితోపాటు శాంతారామ్ ప్రాజెక్టు టైగర్ ఫీల్డ్ డైరెక్టర్ సునీతా ఎం.భగవత్ (అడిషనల్ పీసీసీఎఫ్ అడ్మిన్), జూపార్కు డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్.హిరేమఠ్, నల్లగొండ, నాగర్‌కర్నూల్ డీఎఫ్‌వోలు పేట్ల రాజశేఖర్, గోపిడి రోహిత్, ఎకో టూరిజం ఈడీ ఎల్.రంజిత్ నాయక్‌లను బృందంగా ఎంపిక చేశారు. వీరంతా ఐఎఫ్ఎస్ అధికారులే కాగా, చంద్రశేఖర్‌రెడ్డి సీఎంవోలో అటవీ పర్యావరణ శాఖలతోపాటు కీలకమైన పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖలను కూడా పర్యవేక్షిస్తున్నారు. వీరంతా కెన్యా, టాంజానియా దేశాల్లో పర్యటించి, అక్కడ ఎకో టూరిజంలో అమలు చేస్తున్న పద్ధతులు సహా పలు అంశాలపై అధ్యయనం చేయాలని ప్రభుత్వం సూచించింది. ఇదే విషయాన్ని తెలుపుతూ ఫిబ్రవరి 18న జీవోఆర్టీ నంబరు 224ను సీఎస్ శాంతికుమారి జారీ చేశారు. ఈ పర్యటనకు అయ్యే ఖర్చును తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి తీసుకోవాలని జీవోలో పేర్కొన్నారు. ఈ మేరకు అధికారుల బృందం ఫిబ్రవరి 20 నుంచి 27 వరకు కెన్యా, టాంజానియా దేశాల్లో పర్యటించి వచ్చింది.

విదేశాల్లో ఉండగానే మెమోలు..

ప్రభుత్వ ఆదేశాల మేరకే అధికారులు విదేశాల పర్యటనకు వెళ్లగా.. తనకు చెప్పకుండా ఎలా వెళ్లారంటూ వారు విదేశాల్లో ఉండగానే ఫిబ్రవరి 22న పీసీసీఎఫ్ డోబ్రియాల్ మెమోలు జారీ చేశారు. చంద్రశేఖర్‌రెడ్డి మినహా మిగిలిన అధికారులంతా తన కిందే పనిచేస్తున్నారనే విషయాన్ని ఆ మెమోల్లో గుర్తు చేశారు. అంతేకాకుండా ఈ అధికారులంతా అఖిల భారత సర్వీసుకు చెందినవారని, వారు అత్యున్నత నైతిక ప్రమాణాలు, సమగ్రత, నిజాయితీ, క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగి ఉండాలని కూడా పేర్కొన్నారు. ఈ అధికారులంతా తమ విదేశీ పర్యటనకు సంబంధించిన వివరాలను డాక్యుమెంటరీ ఆధారాలతో సహా విడివిడిగా తనకు సమర్పించాలని ఆదేశించారు. మార్చి 10వ తేదీలోగా వీటిని సమర్పించాలని, లేదంటే విదేశీ పర్యటన వివరాలను దాచిపెట్టినట్టు భావించాల్సి ఉంటుందని తెలిపారు. ఇది ప్రవర్తనా నియమావళిని కూడా ఉల్లంఘించినట్టేనని పేర్కొన్నారు. అయితే సాధారణ పరిపాలన శాఖ నేరుగా సీఎం అధీనంలోనే ఉంటుంది. దానికి రాజకీయ పాలనాధిపతి ముఖ్యమంత్రి కాగా, పరిపాలన వ్యవహారాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షిస్తారు. ఆ శాఖ నుంచే ఈ అధికారుల పర్యటనకు జీవో వెలువడింది. అంటే ఆ విషయం ముఖ్యమంత్రికి, సీఎస్‌కు తెలియకుండా ఉండదు. అయినా అధికారులకు పీసీసీఎఫ్ డోబ్రియాల్ మెమోలు ఇవ్వడం, వివరణ అడగడం దేనికి సంకేతమనే చర్చ అధికార వర్గాల్లో జరుగుతోంది.

ఎస్ఎల్‌బీసీ ఘటనపై బీఆర్ఎస్ శవ రాజకీయాలు..

» కాంగ్రెస్ ఎమ్మెల్యేల మండిపాటు

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ నేతలు శవ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్, మేడిపల్లి సత్యం దుయ్యబట్టారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన కొన్ని నిమిషాల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు గుర్తు చేశారు. ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు, మంత్రులకు ఆదేశాలిచ్చారన్నారు. కొండగట్టులో బస్సు ప్రమాదం జరిగితే అప్పటి సీఎం కేసీఆర్ కనీసం స్పందించలేదని విమర్శించారు. ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినప్పటికీ బీఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని విమర్శించారు. ప్రమాద ఘటనపై మాజీ మంత్రులు ఎవరు మాట్లాడడం లేదని.. కేవలం కవిత, హరీశ్‌రావు, కేటీఆర్‌లే ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు ఎస్ఎల్‌బీసీ సంఘటనా స్థలానికి రాలేదని ప్రశ్నించారు.



శ్యాంపూర్‌లో హనుమాన్ మందిరంలో యజ్ఞం చేస్తున్న హిందువులు

సలీం కోసం హిందువుల హనుమాన్ యజ్ఞం

- ఆదిలాబాద్ జిల్లాలో మత సామరస్యానికి ఆదర్శంగా నిలిచే ఘటన

ఉట్నూర్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ఊరి కోసం ఎంతో చేయడమే కాక, కష్ట సమయంలో తమకు అండగా నిలిచిన వ్యక్తి ప్రాణాపాయంలో ఉన్నాడని తెలిసి ఆ ఊరంతా ఒక్కటైంది. ప్రాణాపాయంలో ఉన్నది ముస్లిం అయినా సరే.. ఊరిలోని హిందువులంతా కలిసి అతని ఆరోగ్యం కోసం హనుమంతుడిని ఆశ్రయించారు. మా సలీంను రక్షించు భగవంతుడా అని వేడుకుంటూ హనుమాన్ యజ్ఞం చేశారు. మత సామరస్యానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచే ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో జరిగింది. శ్యాంపూర్‌కు చెందిన షేక్ సలీం ఉపాధి కోసం 30 ఏళ్ల క్రితం హైదరాబాద్ వలస వచ్చారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ పని చేస్తున్నారు. కానీ, శ్యాంపూర్‌లో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. శ్యాంపూర్ వారు ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి అన్నీతానై చూసుకునేవారు. అలాంటి సలీం ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి బారిన పడి ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. దీంతో శ్యాంపూర్ గ్రామంలోని హిందువులంతా కలిసి స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం యజ్ఞం నిర్వహించారు.

జోగులాంబ ఆలయ ఈవోపై ఫిర్యాదు

- ఆదాయం పక్కదారి పట్టిస్తున్నారని ఎన్ఎస్‌యూఐ ఆరోపణ

హైదరాబాద్, మార్చి1(ఆంధ్రజ్యోతి): అలంపూర్ జోగులాంబ ఆలయ కార్యనిర్వాహక అధికారిపై ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈవో పురేందర్.. సుదీర్ఘకాలంగా ఒక దగ్గరే విధులు నిర్వహించడంతోపాటు, ఆలయ ఆదాయం పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపిస్తు హైదరాబాద్‌లోని విజిలెన్స్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సరైన ఆడిట్ నిర్వహించడం లేదని, లెక్కలు బహిర్గతం చేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉత్సవాల్లోనూ అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వచ్చిందని, మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు మృతి

ఎల్కతుర్తి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వికలాంగుడైన కుమారుడికి సపర్యలు చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆ తండ్రి అతణ్ని వెంటపెట్టుకుని సైకిల్‌పై వెళ్తుండగా క్రేన్ ఢీకొంది. దాంతో తండ్రీకొడుకు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన శనివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో జరిగింది. కోతులనడుమ గ్రామానికి చెందిన తంగెడ రాజేశ్వర్‌రావు (70), లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సాగర్‌రావు హైదరాబాద్‌లో చిరుద్యోగం చేస్తుండగా, చిన్న కుమారుడు వికాస్‌రావు (30) పుట్టుకతో వికలాంగుడు కావడంతో తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నాడు. ఏడాది క్రితం రాజేశ్వరరావు భార్య లక్ష్మి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై.. అప్పటి నుంచి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం రాజేశ్వర్‌రావు, వికాస్‌రావు మాత్రమే గ్రామంలో ఉంటున్నారు. శనివారం వికాస్‌రావును సైకిల్‌పై ఎక్కించుకుని రాజేశ్వర్‌రావు తన అత్తగారి ఊరయిన వల్బాపూర్‌కు బయలుదేరాడు. ఎన్‌హెచ్ 563పై రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండడంతో ఓ పక్కగా వెళుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన హైడ్రా క్రేన్ వారి సైకిల్‌ను ఢీ కొట్టి వారిపై నుంచి వెళ్లింది. ఈ ఘటనలో తండ్రీకొడుకు అక్కడికక్కడే మృతి చెందారు.

ఐఎస్‌బీలో 505 మంది పీజీలకు పట్టాలు

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన 505 మంది విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రీన్‌కో అధ్యక్షుడు మహేష్ కొల్లి పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు తమ ముందున్న పరివర్తన అవకాశాలను స్వీకరించాలని, ప్రపంచమార్పులను నిత్యం గమనిస్తూ అందుకనుగుణంగా వెళ్లేవారే విజయాలను సాధించగలరన్నారు. కొత్త ఆవిష్కరణలతో విజయవంతమైన పారిశ్రామికవేత్తగా ఎదుగుతారని పేర్కొన్నారు. పర్యావరణ లక్ష్యాలపై గ్రీన్‌కో రాజీపడకుండా ముందుకెళ్లినందునే విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విజయవంతమైన వ్యాపారాలతోపాటు సమాజ అవసరాలను గుర్తించి సహకరించాలని ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల పేర్కొన్నారు.

తొలి రోజు ఎప్‌సెట్‌కు 5,010 దరఖాస్తులు

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2025కు తొలిరోజు 5,010 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మూడేళ్లలో మొదటి రోజే ఈస్థాయిలో దరఖాస్తులురావడం ఇదే ప్రథమం. శనివారం ఉదయం 11.45 గంటలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణను ఎప్‌సెట్ అధికారులు ప్రారంభించారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు 3,116, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్‌కు 1,891, రెండింటికీ ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించినట్లు ఎప్‌సెట్ కన్వీనర్ తెలిపారు. టీజీఎప్‌సెట్‌కు ఈ ఏడాది నుంచి ఏపీ అభ్యర్థులకు అవకాశం లేకపోవడంతో గతేడాదికంటే సుమారు 50-70వేల వరకు దరఖాస్తులు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జేఎన్‌టీయూలో జాబ్‌ఫెయిర్‌కు పోటెత్తిన నిరుద్యోగులు

- 50వేల మందికిపైగా రాక.. తొక్కిసలాట
- ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం

హైదరాబాద్ సిటీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌ఫెయిర్‌కు నిరుద్యోగులు పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా నిరుద్యోగులురావడంతో వర్సిటీ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. వచ్చిన వారికి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జేఎన్‌టీయూ అధికారులు విఫలమయ్యారు. యూనివర్సిటీలో నిపుణ-సేవా ఇంటర్నేషనల్ సహకారంతో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి జాబ్ ఫెయిర్ ప్రారంభమవుతుందని ప్రకటించిన నిర్వాహకులు 11 గంటలు దాటినా లోనికి అనుమతించకపోవడంతో క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ (సీఆర్‌సీ) ముందు తొక్కిసలాట జరిగింది. జాబ్‌ఫెయిర్‌కు ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రావడం ఆలస్యమైంది. ఆయన వచ్చే వరకు సీఆర్‌సీ గేట్లను సిబ్బంది తెరవలేదు. అక్కడే రెండు గంటలపాటు నిల్చున్న నిరుద్యోగులు ఎండను తట్టుకోలేకపోయారు. మరోవైపు గుంపులో ఉన్నవారికి ఊపిరాడకపోవడంతో ఒకర్నొకరు తోసుకున్నారు. ఈలోగా గేటు తెరవడంతో నిరుద్యోగులు ఒక్కసారిగా లోనికి వెళ్లే ప్రయత్నం చేశారు. అక్కడున్న పోలీసులు వారిని లాఠీలతో వెనక్కి నెట్టడంతో నిరుద్యోగులు కొందరు కిందపడిపోయారు. ఈ పరిస్థితిని చూసి వందలాది మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాకుండానే వెనుదిరిగారు. నిరుద్యోగులు వేచి ఉండేందుకు (క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ ఎదుట) కనీసం టెంట్లు గానీ, తాగునీటి సదుపాయం గానీ ఏర్పాటు చేయని వర్సిటీ అధికారుల నిర్లక్ష్యం పట్ల పలువురు నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ ఫెయిర్‌కు 52 వేల మంది రాగా, 3,618 మందికి ప్లేస్‌మెంట్లు ఖరారయినట్టు నిర్వాహకులు తెలిపారు. కాగా మెగా జాబ్ ఫెయిర్‌ను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కిషన్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలను పెంపొందించడంపై దృష్టిసారిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ ఈటల రాజేందర్ జాబ్ ఫెయిర్‌లోని స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, రెక్టార్ విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో నిర్వహించిన జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులు

చిక్కుకున్న వారి ఆచూకీ లభ్యం

(మొదటిపేజీ తరువాయి)

తేవడం సమస్యగా మారింది. ఎనిమిది మంది ప్రాణాలతో ఉండటంపై ఆశలు తక్కువగా ఉన్నాయని, తాము వారంతా బతికి ఉన్నారనే భావిస్తూ, బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. చిక్కుకుపోయిన వారిలో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషిన్ (టీఎంబీ) బయట భాగంలో.. మరో నలుగురు టీఎంబీ కింది భాగంలో ఉన్నట్లు గుర్తించారు. శనివారం దోమలపెంటలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి సమీక్షలో పాల్గొన్న అనంతరం జూపల్లి మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యల్లో చాలా పురోగతి సాధించామని.. ఆదివారం రాత్రి వరకు నలుగురిని, తర్వాత రోజుల్లో టెన్నెల్ కింద చిక్కుకుపోయిన నలుగురిని బయటకు తీసుకొస్తామని పేర్కొన్నారు. టీబీఎం కటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యాక, అక్కడ పేరుకుపోయిన మట్టిని తొలగించాకే మిగతా నలుగురిని బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. టీబీఎం వద్ద 24 ఫీట్ల మేర బురదమట్టి ఉందని, అది 450 అడుగుల మేర ముందుకు వచ్చిందని జూపల్లి వెల్లడించారు. మిషిన్ కటింగ్ కూడా వేగంగా జరుగుతోందని తెలిపారు. సహాయక చర్యల్లో 11 ఏజెన్సీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు గతంలో జరిగితే సందర్శనకు వెళ్లాలనుకున్న విపక్ష నేతలను గత ప్రభుత్వాలు హౌజ్ అరెస్టు చేయించాయని.. తాము ప్రతి ఒక్కరికి సహాయక చర్యలను పరిశీలించడానికి అవకాశమిచ్చామని చెప్పారు. 200 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వామని చెప్పుకుంటున్న వారు ఎస్ఎల్‌బీసీలో ఆ మిగతా 9కి.మీ ఎందుకు పూర్తి చేయలేదు? బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోనే ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. కాగా ఇక్కడ.. జీఎస్ఐ సర్వే తర్వాత మాత్రమే పనులు పునఃప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా సహాయక చర్యల్లో ఇప్పటికే 14మంది ర్యాట్ హిల్లింగ్ మైనర్స్ పాల్గొంటుండగా.. మరో 16మందిని ఢిల్లీ నుంచి రప్పించాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. టీబీఎం మిషిన్ భాగాలను టన్నెల్ నుంచి బయటకు పంపించే ప్రక్రియను ముమ్మరం చేశామని, ఇందుకు మధ్యప్రదేశ్ నుంచి మరో 14 మంది ప్లాస్మాకట్టర్లను రప్పించినట్లు ఉత్తమ్‌కు అధికారులు వివరించారు.



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ బయట పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

సహాయక చర్యల్లో 200 మంది సింగరేణి కార్మికులు

టన్నెల్ నుంచి నీళ్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అందులో పేరుకుపోయిన మట్టిని తీయడానికి చాలా సమయం పడుతోంది. మట్టి తీస్తున్నాకొద్దీ ఊటనీరు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. షిఫ్టుకు 60 కార్మికుల చొప్పున సింగరేణి నుంచి వచ్చిన 200 మంది కార్మికులు మట్టి తవ్వకం, బురద తొలగింపు పనులు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు ఐదు మీటర్ల మేర బురద పేరుకుపోయింది. కొన్నిచోట్ల అది గట్టిగా మారింది. ఇప్పటిదాకా దాదాపు రెండు మీటర్ల మేర మాత్రమే తవ్వగలిగారు. బురదను బయటకు తీసుకువచ్చేందుకు కంటెయినర్లు చాలా తక్కువగా ఉన్నాయి. మాన్యువల్ పద్ధతిలో కార్మికులు బురదను నింపుతుండటంతో చాలా సమయం పడుతోంది. ఇప్పటికే అందులో ఒక ఎక్స్‌కవేటర్, రెండు బాబ్ క్యాట్ యంత్రాలు ఉండగా శనివారం ఒక భారీ ఎక్స్‌కవేటర్‌ను టన్నెల్‌లోపలికి తీసుకెళ్లారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదానికి భయపడి కార్మికులంతా తమ సొంత ఊర్లకు వెళ్లిపోతున్నారు. వారికి మూడు నెలల వేతనాలను కంపెనీ చెల్లించాల్సి ఉన్నట్లు తెలిసింది.

ఎస్ఎల్‌బీసీ ఘటనకు సర్కారుదే బాధ్యత: ఏలేటి

దోమలపెంట: శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని.. కార్మికులకు ఏదైనా జరిగితే ప్రభుత్వ హత్యలుగానే భావిస్తామని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. దోమలపెంట వద్ద ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను బీజేపీ ఎమ్మెల్యేల బృందం శనివారం పరిశీలించింది. అధికారులతో మాట్లాడి సహాయక చర్యల గురించి తెలుసుకుంది.

రాత్రి 11 తర్వాత సినిమాలు.. 16 ఏళ్లలోపు పిల్లలపై నిషేధం ఎత్తివేత

- మల్టీప్లెక్స్‌లు, థియేటర్లకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాత్రి 11 తర్వాత సినిమాలు వీక్షించేందుకు 16 ఏళ్లలోపు పిల్లలపై నిషేధం విధించిన హైకోర్టు.. శనివారం దాన్ని ఎత్తివేసింది. పుష్ప-2 బెనిఫిట్‌షో సందర్భంగా చిక్కడపల్లిలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో అప్పట్లో ఈ నిషేధాన్ని విధించగా.. ఈ నిర్ణయం వల్ల తమ వ్యాపారంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొంటూ.. మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, పీవీఆర్-ఐనాక్స్ సంస్థ హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేశాయి. శనివారం దీనిపై విచారణ జరగ్గా.. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలను వినిపించారు. "అసలు వివాదం మొదలైంది బెనిఫిట్‌షోలు, టికెట్ల ధరల పెంపుపై. దానికి పిల్లల ప్రవేశంతో సంబంధం లేదు. ప్రభుత్వం బెనిఫిట్, స్పెషల్ షోలకు అనుమతించడం లేదు. టికెట్ల ధరల పెంపునకూ ఆమోదం తెలపడం లేదు" అని వివరించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ.. పిల్లల ప్రవేశంపై అన్ని వర్గాల నుంచి సూచనలు అందాయని, అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. వాదనలను విన్న ధర్మాసనం.. దీనిపై ప్రభుత్వం వేగంగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. 16 ఏళ్లలోపు పిల్లల ప్రవేశంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

ఇద్దరి నుంచి 26 లక్షలు వసూలు ..దేవరకొండలో ఘటన

దేవరకొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదల శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని 26 లక్షలు వసూలు చేసిన యువకుడి ఉదంతం నల్లగొండ జిల్లా దేవరకొండలో వెలుగుచూసింది. ఏపీలోని పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన మదన్న కృష్ణ అలియాస్ వేణుగోపాల్‌రెడ్డి దేవరకొండలోని బీఎన్ఆర్ కాలనీలో ఓ అద్దె గదిలో నివాసం ఉంటున్నాడు. తాను నీటిపారుదల శాఖలో డీఈగా ఉద్యోగం చేస్తున్నానని, తమ శాఖలో ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఇరుగు పొరుగు వారిని నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన స్వాతి 14 లక్షలు, తబ్రీజ్ అనే యువకుడు రూ.12 లక్షలు ఇచ్చారు. అయితే వారం రోజులుగా వేణుగోపాల్‌రెడ్డి కనిపించకపోవడం, ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసి ఉండటంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్: ఇద్దరు మావోలు మృతి

దుమ్ముగూడెం మార్చి1(ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లా కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తెట్టమడుగు-రాసపల్లి మధ్య గుండ్రాజగూడెం అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. డీఆర్జీ, కోబ్రా దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టగా శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో గుండ్రాజగూడెం అటవీప్రాంతంలో ఇరువర్గాల నడుమ పలుమార్లు కాల్పులు జరిగాయి. ఘటనాస్థలంలో ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు గుర్తించారు.

కోపంతో విసురుగా తోసేస్తే..

- రెండు ఘటనల్లో భర్తల క్షణికావేశం
- తలకు తీవ్రగాయాలతో భార్యల మృతి
- మరో ఘటనలో భార్యను చంపిన భర్త

పెద్దేముల్, కామారెడ్డి టౌన్, దేవరకొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కోపంతో ఆ భర్త భార్యను నెట్టేస్తే రోడ్డు మీద పడింది.. మరో ఘటనలోనూ భర్త ఇలానే నెట్టేస్తే భార్య తల గోడకు తగిలింది. ఈ రెండు ఘటనల్లోనూ ఇద్దరూ ప్రాణాలొదిలారు. ఇంకో ఘటనలో ఆ భర్త మాత్రం భార్యను కత్తితో పొడిచి చంపాడు. రంగారెడ్డి జిల్లా పెద్దేముల్ మండలం హన్మాపూర్‌కు చెందిన ప్రవీణ్, కల్పన (26) భార్యాభర్తలు. వీరికి ముగ్గురు కూతుళ్లున్నారు. కొన్నాళ్లుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం బయట నుంచి ప్రవీణ్ ఇంట్లోకి వస్తూ బయట కూర్చున్న కల్పనతో గొడవపడ్డాడు. బయట ఎందుకు కూర్చున్నావ్? అని గద్దించాడు. అయినా ఆమె ఇంట్లోకి రాకపోవడంతో బలంగా తోసేశాడు. ఆమె వీధిలోని సిమెంటు రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఆమెను హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచింది. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండకు చెందిన కొట్టెం లక్ష్మయ్య, వెంకటమ్మ(63) భార్యాభర్తలు. లక్ష్మయ్య, వెంకటమ్మ తరచూ కలిసి మద్యం తాగి.. ఆ మత్తులో గొడవపడుతున్నారు. శుక్రవారం రాత్రి కమలాపూర్‌లో వీరభద్రస్వామి జాతరకు వెళ్లి మద్యం తాగి మాటామాటా అనుకున్నారు. లక్ష్మయ్య ఆవేశంలో వెంకటమ్మను గోడకేసి విసురుగా నెట్టేశాడు. ఆమె తలకు గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందింది. కామారెడ్డిలో నరసింహులు, భార్య మహేశ్వరి (45) ఓ సులభ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. శనివారం సులభ్ కాంప్లెక్స్ వద్దే ఘర్షణ జరిగింది. కోపంతో నరసింహులు, పక్కనే ఉన్న కత్తి తీసుకొని.. మహేశ్వరి మెడపై, కడుపులో పొడిచాడు. తీవ్రగాయాలతో మహేశ్వరి అక్కడికక్కడే మృతిచెందింది. తర్వాత నరసింహులు కూడా కత్తితో కడుపులో పొడుచుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

భార్య పన్నాగానికి బలైన వైద్యుడు

- హత్యాయత్నానికి గురైన సుమంత్‌మృతి
- వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని దారుణానికి ఒడిగట్టిన భార్య
- ప్రియుడితో కలిసి ఘాతుకం



సుమంత్ రెడ్డి (ఫైల్)

కరీమాబాద్, సంగారెడ్డి క్రైం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో ప్రియుడు, అతని స్నేహితుడితో కలిసి భార్య చేయించిన హత్యాయత్నంతో ఆస్పత్రిపాలైన వరంగల్‌కు చెందిన వైద్యుడు గాదె సుమంత్ రెడ్డి(37) మరణించారు. వారం రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి కన్నుమూశారు. వరంగల్‌కు చెందిన సుమంత్‌రెడ్డి, ఫ్లోరా మరియా 2016లో ప్రేమవివాహం చేసుకున్నారు. సంగారెడ్డిలో బంధువులకు చెందిన విద్యాసంస్థల వ్యవహారాలను చూసుకునేందుకు వీరు 2018లో సంగారెడ్డికి వెళ్లి నివాసమున్నారు. ఆ సమయంలో సుమంత్ సంగారెడ్డి పీహెచ్‌సీలో మెడికల్ అధికారిగా పని చేయగా.. ఫ్లోరా బంధువుల పాఠశాలలో టీచర్‌గా పని చేసింది. సంగారెడ్డిలో ఓ జిమ్‌లో చేరిన ఫ్లోరా.. అక్కడ జిమ్ ట్రైనర్, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఆదర్శకాలనీకి చెందిన ఎర్రొల్ల శామ్యూల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తెలుసుకున్న సుమంత్ రెడ్డి.. తమ నివాసాన్ని తిరిగి హనుమకొండ హంటర్‌రోడ్‌కు మార్చారు. ఖాజీపేటలో సొంతంగా ఆస్పత్రి నిర్వహిస్తూ రోజూ అక్కడికి వెళ్లివచ్చేవారు. మరోపక్క, 2019లో ప్రభుత్వ అధ్యాపకురాలిగా ఉద్యోగం పొందిన ఫ్లోరా.. వరంగల్ రంగశాయిపేట కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసింది. అయితే, పద్ధతి మార్చుకోని ఫ్లోరా.. శామ్యూల్‌తో తన సంబంధాన్ని కొనసాగించింది. ఈ విషయం తెలిసి సుమంత్ రెడ్డి నిలదీయగా దంపతుల మధ్య గొడవలు జరిగాయి. దీంతో భర్త అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న ఫ్లోరా.. శామ్యూల్‌తో కలిసి పథకం వేసింది. హత్యకు సహకరించాలని శామ్యూల్ తన స్నేహితుడు, సైబరాబాద్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సంగారెడ్డికి చెందిన మంచుకూరి రాజ్‌కుమార్‌ను కోరాడు. అతనికి ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇవ్వడంతో అంగీకరించాడు. దీంతో ఫిబ్రవరి 20న శామ్యూల్, రాజ్‌కుమార్ కలిసి సుమంత్ రెడ్డి ప్రయాణించే మార్గంలో రెక్కీ నిర్వహించి హత్యకు అనువైన చోటు ఎంపిక చేసుకున్నారు. అనంతరం ఖాజీపేట చేరుకుని.. విధులు ముగించుకుని కారులో ఇంటికి బయలుదేరిన సుమంత్ రెడ్డిని ద్విచక్రవాహనంతో వెంబడించారు. పథకం ప్రకారం రాత్రి 9.30గంటలప్పుడు భట్టుపల్లి వద్ద సుమంత్ రెడ్డి కారును అడ్డుకుని అతనిపై సుత్తితో దాడి చేశారు. అతడు చనిపోయాడని భావించి పరారయ్యారు. అయితే, రక్తపుమడుగులో పడి ఉన్న సుమంత్‌రెడ్డిని తొలుత ఎంజీఎంకు, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారం రోజులుగా అక్కడ చికిత్స పొందుతున్న సుమంత్ ప్రాణాలు కోల్పోయారు. నిందితులైన ఫ్లోరా మరియా, శామ్యూల్, రాజ్‌కుమార్‌ను పోలీసులు ఫిబ్రవరి 27నే అరెస్టు చేశారు.

కిడ్నీ తీసుకుని.. ఇస్తామన్న సొమ్ము ఎగ్గొట్టారు

- ఏడాది క్రితం కిడ్నీ మార్పిడి..
- పోలీసులను ఆశ్రయించిన కిడ్నీ దాత కుమార్తె

కురవి (మహబూబాబాద్ జిల్లా), మార్చి 1 (ఆంధ్రజ్యోతి): నీ కిడ్నీ ఇచ్చి నా ప్రాణం నిలబడితే.. నీకు డబ్బు, పొలం, ఇల్లు ఇస్తానని ఓ నిరుపేదను నమ్మించి కిడ్నీ తీసుకున్న వ్యక్తి ఆ తర్వాత మొహం చాటేశాడు. దీంతో తమకు న్యాయం చెయ్యాలంటూ ఆ కిడ్నీ దాత కుమార్తె పోలీసులను ఆశ్రయించింది. బాధితుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నల్లెల్ల శివారు గాజాతండాకు చెందిన దారావత్ చంద్రు రెండు కిడ్నీలు ఏడాది క్రితం పాడయ్యాయి. చంద్రు బతకాలంటే కిడ్నీ మార్పిడి తప్పనిసరి అని వైద్యులు స్పష్టం చేశారు. దీంతో దాత కోసం అన్వేషించిన చంద్రు బంధువులు.. పోలంపల్లితండాకు చెందిన దారావత్ చిట్టిబాబు(45)ను సంప్రదించారు. చిట్టిబాబు కిడ్నీ చంద్రుకు సరిపోతుందని తేల్చి అతనికి పెద్ద మొత్తంలో డబ్బు ఆశ చూపి కిడ్నీ దానానికి ఒప్పించారు. ఈ విషయంలో పోలంపల్లి తండాకు చెందిన దారావత్ రవి, గాజాతండాకు చెందిన దారావత్ సురేష్, బానోత్ నవీన్ మధ్యవర్తులుగా వ్యవహరించారు. కిడ్నీ దానం చేస్తే రెండు ఎకరాల పొలం, 200 గజాల ఇంటి స్థలం, ఆ స్థలంలో ఇల్లు కట్టించి ఇస్తామని, తొలుత రూ.3లక్షల నగదు ఇస్తామని చంద్రు రూ.100 బాండ్ పేపర్‌పై ఒప్పందం చేసి ఇచ్చాడు. చిట్టిబాబు కూడా ఈ ఒప్పందానికి అంగీకరించాడు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చిట్టిబాబు కిడ్నీని వైద్యులు చంద్రుకు అమర్చారు. శస్త్రచికిత్స సమయంలో ఒప్పందం ప్రకారం మధ్యవర్తులు రూ.3లక్షలు ఇచ్చారు. ఇదంతా జరిగి ఏడాది పూర్తవ్వగా.. చంద్రు ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉండగా కిడ్నీ దానం చేసేన చిట్టిబాబు అనారోగ్యంతో ఉన్నాడు. పైగా, ఇల్లు, ఇంటి స్థలం, పొలం విషయంలో చంద్రు, మధ్యవర్తులు స్పందించడం లేదు. దీంతో చిట్టిబాబు కుమార్తె రమాదేవి తన తండ్రిని మోసం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.





Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Medchal-Malkajgiri District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: N. Rahul Kumar. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.